The
Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Fifty-third day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 26th March, 1964

The House met at Half past Eight of the Clock.

[Mr Speaker in the Chair]

ORAL ANSWERS TO QUESTIONS

ABOLITION OF WATANDARI SYSTEM.

1273 —

* 2518 Q.— *Sri Ramachandra Rao Deshpande* [*Put by Sri S. Vemayya, (Buchireddipalem)*]:-Will the hon Minister for Revenue be pleased to state:

whether the Government propose to bring out any Legislation for the abolition of Watandari System in Telangana; if so when?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy):- The recommendations of the Unnithan Committee for an alternative set up of village administration eschewing the hereditary system of appointment thereto which has been struck down by the Supreme Court in a judgment in 1960 are under active consideration of the Government, and the question of bringing suitable legislation for abolition of Watandari system in Telangana will be considered at the appropriate time.

PATWARI OF MALKAPALLI VILLAGE.

1274—

* 2853 Q.— *Sarvasri N. Prasada Rao (Khammam) and K. Buchaiah (Burgamphad)* :— Will the hon. Minister for Revenue be pleased to refer to question No. 1263 answered on 5-3-1963 and state :

the action taken by the Government against the Patwari of Malkapalli village of Kothagudem taluk, Khammam District ?

Sri N Ramachandra Reddy :— The patwari of Malkapalli village, Kothagudem taluk, Khammam district has been removed from service.

JUDICIAL FUNCTIONS TO THE REVENUE OFFICERS.

1275—

* 3258 Q.— *Sri P. Mahendranath (Nagarkurnool)* :— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the Government propose to entrust the judicial duties of the Revenue Officers to the Courts in view of the fact that the Revenue Officers are unable to perform the judicial duties properly as their duties have become abnormally extensive at present ; and

(b) if not, the reasons therefor ?

Sri N. Ramachandra Reddy :— No, Sir. The Government do not agree that Revenue Officers are unable to perform properly certain Judicial functions entrusted to them under various enactments.

(శ్రీ వి మహేంద్రనాథ్ :—అధ్యక్షా, ఈ విధంగా న్యాయస్థానాల అధికారాలు అప్పగించటంలో గవర్నమెంట్‌కు వస్తున్న ఇబ్బంది ఏమిటి?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: — ఇబ్బంది ఏమీలేదు. అవసరం అనుకొంటే మనం లెజిస్లేషన్‌లో మార్పు తీసుకురావచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— రెవిన్యూ అధికారులకు యీనాడు పని ఎక్కువ అవటం, వారు ఎప్పుడూ రెవెన్యూ కలెక్షన్స్‌కు టూర్ ప్రోగ్రామ్స్ వేసుకొని పిడుగు ఉండటంవల్ల సంవత్సరాలకొలది ఈ సమస్యలు పరిష్కారం చేయటానికి ఆలస్యం అవుతున్నది. కాబట్టి ఆ పవర్ జ్యుడిషియల్‌కు ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందనే విషయం ఆలోచిస్తారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి:— సెనస్సీ బిల్లు ఇప్పుడు జాయింట్ కమిటీ పరిశీలనలో వుంది త్వరలో నిర్ణయం జరుగుతుంది. మెరిట్‌పైన చూస్తారు ఏది బాగు అనుకొంటే అది చేయటానికి అవకాశం వుంది

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవేడు):— ఎస్టేట్ ఎబాలిషన్ యాక్టు సెక్షన్ 56 క్రింద సెనస్సీయాక్టు 11—ఎ—క్రింద యీ డిస్‌ప్యూట్స్ తీర్పుచేసే అధికారం తహశీల్‌దార్లకు ఉన్నది. అందువల్ల విపరీతంగా ఆలస్యం జరుగుతున్నది. తొందరగా పరిష్కారం కావటంలేదు కాబట్టి ఆ అధికారం జ్యుడిషియల్ డిపార్ట్‌మెంట్‌కు ఇవ్వటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి:— వారు చెప్పినవి-చాలవరకు డిస్‌ప్యూట్స్ అన్నీ తీర్పులు అయినవి. మగతావి అవసరం అనుకొంటే మార్పు తీసుకు రావచ్చును. ఒరిజినల్ జ్యూరిస్ డిక్షన్ రెవిన్యూవారిదగ్గర ఇప్పుడు ఉన్నది. కాని అపిలేట్ జ్యూరిస్‌డిక్షన్ మాత్రం జిల్లాలోవున్న ఉన్నతోద్యోగులకు లేకుంటే, జిల్లాకోర్టుకు, లేకుంటే హైకోర్టుకు ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — ఒరిజినల్ జ్యూరిస్‌డిక్షన్‌లోనే ఆలస్యం ఎక్కువ అవుతున్నది. మేము ఇదివరకు కూడ అడిగాము. ఇప్పటికైనా మార్పు చేస్తే ఎక్కువ ఉపయోగంగా ఉంటుంది. ఇప్పుడు లోకల్ ఇన్‌ప్లుయన్సెస్ కూడ ఎక్కువ పనిచేస్తున్నవి. కాబట్టి అవి కాస్త దూరంగా ఉంటే బాగుంటుంది. ఈ రెండు కారణాల దృష్ట్యా ప్రభుత్వం ఆ పవర్ జ్యుడిషియల్‌కు ఇచ్చే విషయం ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— క్వాజీ జ్యుడిషియల్ ఫంక్షన్స్‌యే ఇవ్వటం జరిగింది. సెనస్సీ అనుకోండి, రెంట్ రిడక్షన్ అనుకోండి, ఎస్టేట్స్ ఎబాలిషన్ అనుకోండి—ఇందులో ఒకటి రెండు అయితే పూర్తిగా ఫేగ్ ఎండ్‌లో ఉన్నవి సెనస్సీ మాత్రం మనం ఇప్పుడు కొత్తగా లెజిస్లేషన్ చేసుకొంటున్నాము. అప్పుడు మనం మెరిట్స్‌పైనే ఆలోచన చేసుకోవచ్చును.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట):— 107, 145 సి ఆర్.పి.సి క్రింద ఉన్న ప్రొవిజన్స్ అన్ని రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్స్‌కు ఇచ్చారు. కాని అవి డిస్‌పోజ్ ఆఫ్ కావటంలేదు. పళ్ళతరబడి ఆఫీసులచుట్టూ తిరగటం, అందువల్ల చాలా జాప్యం జరగటం జరుగుతున్నది. ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులో ప్రభుత్వం ఇచ్చిన లెక్కలప్రకారం చూసినట్లయితే—డిస్‌పోజల్ పర్సంటేజి 15 కంటె ఎక్కువ లేదు కాబట్టి పబ్లిక్ ఇంటరెస్ట్ దృష్ట్యా వాటిని సివిల్ కోర్టులకు అప్పగిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— ఈ డిపోజల్స్ గురించి పదిపేనురోజుల కొకసారి రిపోర్ట్స్ తెప్పిస్తున్నాము. ఇప్పుడు గౌ॥ సభ్యులు చెప్పిన 145, 107 సెక్షన్స్ విషయంలో కూడ ఏ విధంగా జరుగుతున్నదో పరిశీలన చేస్తాము. అవసరం అనుకొంటే మార్పుచేసుకోవచ్చును, దానికి ఏమీ అభ్యంతరంలేదు.

శ్రీ వి సుబ్బయ్య (యర్రగొండపాలెం):— అసలు జ్యూడిషియల్‌కు ఇవ్వటానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఎమిటి? రెంట్ కంట్రోల్ పటిషన్ డిస్‌పోజ్-ఆఫ్ అయిన తరువాత అపిలేట్‌కు అక్కడ ఉన్నటువంటి జిల్లా మున్సిఫ్ దగ్గరకుపోవాలి మొట్టమొదటనే జిల్లా మున్సిఫ్‌కు ఇచ్చినట్లయితే జ్యూడిషియల్ డెసిషన్ వస్తుంది కదండీ? ఇప్పుడు డిప్యూటీ కలెక్టర్ దగ్గర వకీల్‌ను పెట్టుకోవాలి జిల్లా మున్సిఫ్ దగ్గర వకీల్‌ను పెట్టుకోవాలి అలా కాకుండా చేసినట్లయితే ప్రభుత్వానికి కూడా ఏమీ ఇబ్బంది ఉండదు ప్రభుత్వానికి ఖర్చుకూడా తగ్గుతుంది, వినీతమైన ఆలస్యం కూడా తగ్గుతుంది. జస్టిస్ న్యాయంగా జరుగుతుంది; కాబట్టి అలాంటి ఆలస్యం లేకుండా అక్కడ ఉన్నటువంటి జిల్లా మున్సిఫ్‌కు ఇవ్వవచ్చును కదండీ?

Sri N. Ramachandra Reddy:— It is only a matter of policy; in either way arguments can be advanced. So taking into consideration the opinions of the members, again it will be considered whether it is necessary or not

శ్రీ ఎం. వీర్ఛయ్య (పేకాటపేట):—అధ్యక్ష మహాశయా, రెవిన్యూ అధికారులు వారియొక్క బాధ్యతలను శీఘ్రంగా సక్రమంగా నిర్వహిస్తున్నారని వేగంగా చెప్పటం కాకుండా, ఒకసంవత్సరం వరకు జరిగినపని తీసుకొని చూస్తే ఇటు రెవిన్యూలో వర్క్, అటు న్యాయస్థానాలకు సంబంధించినవర్క్ ఎంత ఆలస్యం అవుతుందో తెలుస్తుంది దానినిబట్టి అయినా ప్రభుత్వం ఈ విషయంతిరిగి పరిశీలించటానికి పూనుకొంటుందా? ప్రభుత్వం ఆడేటా తెప్పించి పరిశీలించినట్లయితే మనకు సరైన అంకెలు వస్తాయి. అప్పుడైనాసరె దీనిని తిరిగి పరిశీలించటానికి పూనుకొంటుందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— అదే మనవి చేశాను. ఆ డేటా తెప్పించి నప్పుడు అది పరిశీలన చేసుకోవచ్చును. ఎప్పటికీ పది రెజిడ్ గా ఉండదు కదా. అవ సరం అనుకొంటే మార్చుచేసుకోటానికి వీలుఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్ వేమయ్య:— జాప్యం జరుగుతున్నదనేది యథార్థం. దానిని అవరోధించటానికి డిప్యూటీ తహశీల్దార్స్ ప్రయత్నం చేస్తున్నారా? ఎక్కడకేసెస్ ఎక్కువ ఉన్నవో రెవ్యూచేసి, ఒక్క యీ టెనెన్సీ కేసెస్ యే ఎక్కడెక్కడ ఎక్కువ ఉన్నవో రెవ్యూచేసి—అక్కడ రెవిన్యూవారికి మిగతా వర్క్ లేకుండా తొందరగా పని అవుతుందా. అటువంటి ప్రయత్నం చేయిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— మేము పదిహేను రోజులకొకసారి రిపోర్టు చేస్తున్నాము. దానిద్వారా ఎక్కడెక్కడ పని చురుకుగా జరగటంలేదో తెలుసు కొని, వర్క్ సరిగా జరగని జిల్లాలలో, తాలూకాలలో ఇంకాచురుకుగా శీఘ్రంగా వర్క్ చేయవలసిందని బోర్డువారు వెంబడే ఉత్తరువులు ఇవ్వటం జరుగుతున్నది.

శ్రీ వి. మహేంద్రనాథ్:— ఈ మున్సిఫ్ కోర్టులకు పని తక్కువ ఉన్నదని కొన్ని తాలూకాలలో ఉన్న మున్సిఫ్ కోర్టులు ఎత్తివేయాలని ఒక వంక రికమెండ్ చేస్తున్నారు. తహశీల్దారుకు వారు చేయవలసిన విధులు ఎక్కువై సకాలంలో పని చేయలేకపోతున్నారు కనుక యీ మున్సిఫ్ కోర్టులకు ఆపని అప్పగించటానికి గవర్నమెంట్ తిరిగి ఆలోచిస్తుందా?

Sri N. Ramachandra Reddy :— I have already answered; all these things put together will be considered.

GRAM CHAVADIES

1276—

* 3260 Q.—*Sri P. Mahendranath:*— Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether there is any proposal to hand over the Gram Chavadies in villages to the concerned Village Panchayats; and

(b) if so, when?

Sri N. Ramachandra Reddy:— (a) The desirability of handing over the village chavidies to the Panchayats was examined recently at the suggestion of the Joint Select Committee on the Andhra Pradesh Village Panchayats Bill,

1962 and it was decided not to transfer them to the control of the village panchayats. As such, the matter has been dropped.

(b) Does not arise.

CONSOLIDATION OF HOLDING IN THIRD PLAN.

1277—

* 3744 Q.— *Sri A. Sarveswara Rao (Eluru)*:— Will the hon. Minister for Revenue be pleased to state:

(a) what is the provision made in the Third Plan for consolidation of holdings and the area brought under consolidation for the first three years of Third Plan separately with expenditure, and

(b) what is the target for the next two years?

Sri N. Ramachandra Reddy:— (a) A provision of Rs. 17.43 Lakhs was made in the 3rd Five Year Plan. During 1961–62 an area of 1.41 Lakhs of acres was brought under consolidation and the expenditure was Rs. 4.81 Lakhs During 1962–63, the area consolidated and expenditure incurred are 1.33 Lakhs acres and Rs. 4.62 Lakhs, respectively. During the current year 1963–64, an area of 1 37 Lakhs acres was consolidated upto the end of January, 1964 and the expenditure incurred was Rs. 2.83 Lakhs.

(b) The target for each of the next two years is 0.50 Lakhs acres

శ్రీ ఎ సర్వేశ్వరరావు:— మూడవ ప్రణాళిక మూడవ సంవత్సరంలో కన్సాలిడేషన్ హోల్డింగ్స్ క్రింద వచ్చిన ఏరియా తక్కువ కనిపిస్తున్నది. దానికి కారణం ఏమిటో చెప్పగలరా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— గత రెండు సంవత్సరాలతో పోల్చిచూస్తే తక్కువమీ కనిపించటంలేదు.

GANGADHAR-NELLORE PANCHAYAL SAMITHI.

1278—

* 904 Q.—*Sarvasri Tenneti Viswanatham (Modugula) and G. C. Kondaiah (Nellore)*:— Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to

refer to his statement made on the floor of the House on 9-3-1963 in respect of the non-removal of the President of the Gangadhar-Nellore Panchayat Samithi, and clarify the position with reference to the recent order of the High Court dated 4th July, 1963 directing removal of the President of the Panchayat Samithi under section 33, clause (12) of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act ?

The Minister for Planning and Panchayat Raj (Dr. M Chenna Reddy):— In view of the decision of the High Court, a notification removing Sri G. N. Pattabhireddy from the office of the President, Panchayat Samithi, Gangadhara-Nellore under section 33 (12) of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 was issued in G. O. Ms. No. 798, Planning and Panchayati Raj (Samithi. II.) Department dated 9-8-1963.

Mr. Speaker:— I think the matter must have been closed long ago. This was issued 1½ years back, it is the Chittoor district matter where some parties were going to the Munsiff Court.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— మేము క్వశ్చన్ లేట్‌గా ఇవ్వలేదు. వారి ఆన్సర్ ఇంత లేటుగా వస్తున్నది.

డా॥ ఎం చెన్నారెడ్డి:—మాకు ఇప్పుడు క్వశ్చన్ వచ్చింది ఇప్పుడు ఆన్సర్ ఇచ్చినాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— నా క్వశ్చన్ నెం. 904 మిగతా క్వశ్చన్స్ నెంబర్లు 1900, 2500 ఆ మోస్తరుగా ఉన్నవి హైకోర్టునుండి జడ్జిమెంట్ వచ్చాకనే క్వశ్చన్ వేశాము. కాని వారివద్దనుండి మాత్రం జవాబురాలేదు. మొట్టమొదట మున్సిపాలిటీలు ఏమి అవ్వాలనుకొన్నా మేము ఇదంతా లాండ్‌పార్ట్‌మెంట్ కన్ఫర్మ్

చేసి, లీగల్ ఒపీనియన్ తీసుకొన్న తర్వాతనే ఈ పని చేశాము" అని గట్టిగా చెప్పారు. కాదండీ-అని మేమంతా చెప్పినప్పటికీకూడ,అందుచేత పొజిషన్ క్లారిఫై చేయమని నేను అన్నాను.

డా॥ ఎం చెన్నారెడ్డి:— ఈ questionకు ఆలస్యంగా జవాబు ఇవ్వడానికి బాధ్యత నాదికాదని గౌరవ సభ్యులు గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. Order లో ఈ question రాగానే మేము answer యిస్తున్నాము. ఈAssembly 1 లో పెట్టగానే మేము answer యిస్తున్నాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—Legislature departmentనుంచి ఈquestion lనుంత్రిగారికి ఎప్పుడు వచ్చినది?

డా॥ ఎం చెన్నారెడ్డి:— నాకు నిన్న సాయంత్రం ఈ order పుట్టినట్లుగా ముట్టింది. దాని జవాబు మొదలే సిద్ధంచేసి పంపించాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— నిన్న సాయంత్రమా?

Mr. Speaker:— When was the question sent by the Legislature secretariat to your Department?

Dr. M. Chenna Reddy:— I don't know when the question was sent. But the answer was sent long ago. The Assembly in listing up the questions had its own method of doing it. I am not responsible for it.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—Responibility అక్కరలేదుగాని, వారికి ఈ question ఎప్పుడు వచ్చిందో, వారు ఎప్పుడు సంతకం పెట్టారో ఆ dates చెప్పమనండి

డా॥ ఎం. చెన్నారెడ్డి:— జ్ఞాపకంలేదు. కాని చాలకాలం అయింది. (interruption) it will not be possible to remember the dates. మొదలు నేను మనవి చేసినట్లు దీనిపైన lengthy discussion జరిగింది. అప్పుడు కూడ నేను చెప్పినాను. తిరిగి మనవిచేస్తున్నాను. గంగాధర-నెల్లూరులో పంచాయితీ సభ్యులు అయిదుగురు disqualify అయినారని ప్రభుత్వం యిచ్చిన నిర్ణయాన్ని పంచాయితీ నమితిచారు అమలుపెట్టేటప్పుడు R.D.O. notices serve కాలేదు కాబట్టి వారిని మేము ఓటింగులో పాల్గొనడానికి అవకాశం ఇస్తాము అనిచెప్పారు. దానిపైన పంచాయితీ సమితి అభ్యర్థులు గవర్నమెంటు దగ్గర appeal చేయడం, Law department examine చేసి, serving of the notice is not important

అని చెప్పడం జరిగిందనే సంగతి నేను గుర్తుకు తెస్తున్నాను. దానిని ఆధారంగా under section 33 (2) ఏ notification అయితే యివ్వాలో...

శ్రీ బి. హెచ్. నాగభూషణం (వరంగల్):— R.D.O. notices అంద లేదు కాబట్టి allow చేసినారని చెప్తున్నారు.

Mr. Speaker:— Let him complete the answer. Why do you interrupt him in the middle?

డా॥ ఎం. చెన్నారెడ్డి:—Disqualification notices అయిదుగురు పంచాయితీ సభ్యులపైన serve కాలేదు కాబట్టి వారిని నేను పాల్గొననిస్తాను. ఒకరిపైన serve అయింది కాబట్టి అతనిని పాల్గొననివ్వను. ఆనే basis పైన vote of no confidance pass అయినట్లుగా గవర్నమెంటుకు report పంపించాడు అక్కడ ఉండే టటువంటి పంచాయితీ సమితి ప్రెసిడెంటు appeal చేస్తూ ఇది irregularగా జరిగిందని చెప్పారు. దానిని Law departmentలో గవర్నమెంటుతో పరిశీలనచేయించినప్పుడు నిజమే serving of the notice is not important అని చెప్పారు అందుకని మీరు ఈ notification యివ్వడం ఆపాలని చెప్పారు. District Munisiff Courtలో తేలినప్పుడు అది ఏదైనా ఆ నిర్ణయం ప్రకారం అమలు పెట్టడం బాగాఉంటుంది. ఈ disqualificationమీద District Munisiff Courtకు ఉండేఅధికారం వారు appeal చేసుకున్నప్పుడు చూద్దాము అనుకున్నాము. April మాసంలో వారు appeal చేశారు. 9-11-1962న dismissed with costs అని District Munisiff Court వారు మీకు disqualification అయింది. మీరు పెట్టిన దానిని ప్రోసిపుచ్చుతున్నాము అని చెప్పారు ఆ members disqualified అని చెప్పారు. అంతటితో ఆ వ్యవహారం ఆగిపోలేదు. తరువాత వారు High Courtకు కూడ వెళ్ళినారు High Courtకు రెండు కేసులు పోయినాయి. ఒకటి membership disqualification పైన District Munisiff తీర్పుపైన courtవారు ఇచ్చిన appeal ఒకటి గవర్నమెంటు పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌పైన vote of no confidence వచ్చినతరువాత కూడ యింకా notification ఇవ్వలేదనేది రెండవది ఈ రెంటిని ఒకేసారి చేస్తూ డిస్ట్రిక్ట్ మునిసిఫ్‌గారు, కోర్టువారు ఇచ్చిన దానిలో dismissed with c s'sఅనే దానిని High Courtవారుకూడ ధృవపరిచారు కాబట్టి వారు పంచాయితీ సమితి మెంబర్లుగా ఉండే అవకాశం లేదు వాటిని పరిగణించడానికి వీలులేదనేది స్పష్టంగా అవుతున్నది. రెండవ writ petitionలో పంచాయితీ సమితి అధ్యక్షుణ్ణి తీసివేసే టటువంటి notification యిస్తే కూడా స్టేటుంది అన్నారు ఆ Judgment కూడానే మెంబర్ల సభ్యత్వం తీసివేసే నిర్ణయం చేసినది. High Court

Judgment సరైనదా కాదా, మంచిదా కాదా అనేదానిలోకి నేనుగాని గవర్న మెంటుగాని పోదలచుకోలేదు. ఇది individual case. అంతటితో notification issue చేయడం జరిగింది

శ్రీ బి. హెచ్. నాగభూషణం.— R. D. O. notice serve కాలేదు కాబట్టి వచ్చారు అనిచెపుతున్నారు. ఏదైతే letter పంచాయతీ సమితికి వ్రాశారో disqualification ఉన్నవాళ్ళకు allow చేయవద్దని, ఆ copy R. D. O.కు పంపించలేదా? లేకపోతే ప్రభుత్వం order R. D. O.కు వాటించలేదా? పాటించకపోయినట్లయితే ఏమైనా action తీసుకున్నారా?

డా ఎమ్. చెన్నారెడ్డి: R. D, O.కు పంపించడం కాదు. పంచాయితీసమితి అధ్యక్షులు disqualification notice serve చేసారు ఆయన పంపించాడు. కొందరు సభ్యులకు noticeఅందకుండా ఉండడం జరిగింది. R. D. O. malafide చేశాడు అనుకోడానికి అవకాశం కల్పించలేదు ఆయన sincere గా believe చేశాడు Notice serve కాలేదు కాబట్టి allow చేయవచ్చుననే మాట R, D. O అనుకున్నాడు. అది చేసినాడు. కాని Law Department ఈ అభిప్రాయం చెప్పినపుడు మేము ఈ విధంగా చేశాము

IMPLEMENTATION OF PLAN SCHEMES.

1279—

* 1639 Q.— *Sri P. Rajagopal Naidu (Tavanampalle):*— Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that the Government propose to take the services of university teachers and Professors to help in the implementation of Plan schemes in the State; and

(b) if so, the way in which the Government propose to utilise their services?

Dr. M. Chenna Reddy:— (a) & (b) The Government propose to associate some qualified Professors and Readers of the three Universities in this State with appropriate Working Groups so that the benefit of their knowledge may be available to the Working Groups in the formulation of their reports for the preparation of the Fourth Five Year Plan. The Government also wanted to take on deputation a qualified Professor

or a Reader from one of the Universities for appointment as Director in charge of Economics and Resources Wing of the Planning Department As no suitable candidate was available, the Government filled the vacancy otherwise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Otherwise యింకొకరిని appoint చేశాము అంటున్నారు ఎవరిని వేశారు?

Dr. M. Chenna Reddy :—Our departmental officer Sri Natarajanwho has the qualifications of economics was appointed.

శ్రీ తెన్నేటి విశ్వనాథం —University professor ను వేస్తాము అని చెప్పారు Qualified man ఎవరూ దొరకలేదని జవాబు చెప్పారు. correctగా విన్నావా?

డా. ఎం చెన్నారెడ్డి :— మేము Director of Economics wing కు appoint చేయడానికి advertisement యిచ్చినాము కొంతమంది interview వచ్చినవారు ఈడిపార్టుమెంటులో ఉండే Economics and Research wing వనికి బాధ్యత తీసుకోడానికి బాగులేదు అనే కమిటి అభిప్రాయాన్ని బట్టి మా administrative serviceలో Economics qualifications ఉండే శ్రీ నటరాజన్ను ఆ Deputy Secretary Post లో appoint చేయడంజరిగింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.—University proffesorsను వేస్తాము అని ఒక నిర్ణయం తీసుకున్నారు. తీరా వారు వచ్చిన తరువాత departmentలో ఉన్న ఒక పెద్దమనిషితో comparison చేస్తారా?

డా. ఎం చెన్నారెడ్డి:—ఇది comparison కాదు Planning Department reinforceఅయి కొత్తగా developచేద్దాము అనుకొన్నాము అదివరకు planning and Panchayat Raj Department ఒకే ఉండేది Planning Board కావాలని కేంద్రప్రభుత్వం వారు Planning Commission వారు సలహా చెప్పుతున్నప్పుడు మేమంతా ఆలోచన చేసి Planning sectionను, Fourth Five Year Plan చేస్తున్నాము కాబట్టి develop చేసుకుందామని కొన్ని additional posts పెట్టాము. దానిలో ఒక Post Director of Economic wing and research. దానికి ఎవరైనా తగుతారేమోనని ఆనంతరామన్ First member, Board of Revenue, Chief Secretary Planning Secretary ముగ్గురితోటి కమిటీ ఏర్పాటుచేసి, తగినవారుంటే పెట్టండి, మొత్తము చూద్దాము అని చెప్పారు. వారు కొంతమందిని interviews చేసినారు. అక్కడ చూడానికి బాగుంటారు

లేదు కాబట్టి department లో గవర్నమెంట్ service లో suitable గా, appropriate గా ఉండేమనిషిని ఏర్పాటు చేయడం జరిగింది. కాని ఒది compare చేసుకోతే మరొక చిన్నతనం, పెద్దతనం కాదు. అవిధంగా అనుకోనడానికి అవకాశం లేదు,

Sri T. Bala Krishna:— Mr. Speaker, Sir, may I know what are the qualifications prescribed for this Director? Does he need any practical training?

Dr M. Chenna Reddy:— The question of qualifications in the subject of economics and some experience in field and also aptitude for administrative control were taken into consideration because there is the question of going round and checking up the things, scrutinising the schemes and evaluation of schemes on the field etc. and in the interview this Committee thought such of those who appeared for the interview did not exhibit all the necessary qualifications; they thought like that

శ్రీ టి.కె అర్. శర్మ (కర్నూలు):— ఎంతమంది యింటర్వ్యూకు appear అయ్యారు, వారి merits గాని qualifications గాని యేమిటి?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— ఈ కొశ్చన్‌లో అది ఎరైజ్ కాదు. working groups లో వారిని పెట్టాలన్నారు. గౌరవనీయులైన వాజిలాల గోపాలకృష్ణయ్యగారు ఒక supplementary అడిగారు. Working groups లో ఎవరెవరిని తీసుకున్నాం అనేది, యూనివర్శిటీనుండి తీసుకున్నాం అనేది చెప్పగలము. నాకు గుర్తున్నంతవరకు యిద్దరు, ముగ్గురు మాత్రమే యింటర్వ్యూకి appear అయ్యారు యింటర్వ్యూ తర్వాత ఆ రిపోర్టు గవర్నమెంటుకు పంపించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అవే కమిటీలలో కొంతమంది యూనివర్సిటీ ప్రొఫెసర్స్‌ను వేస్తాం అన్నారు అలాంటిది విడమించుకుంటారా; ఇక్కడవున్న experience ను బట్టి వారు ఆక్కడమాత్రం ఎలా పనికివస్తారు?

డాక్టర్ యం చెన్నారెడ్డి:— కమిటీలలో యూనివర్శిటీను. డి యివ్వడం కొంతమంది మెంబర్సు వున్నారు ఒక responsible administrative job కు entrust చేయడమనేది వున్నది Committee లో consult చేయడానికి, discuss చేయడానికి పనికిరావడంలేదు. దానికి లేకపోతే దీనికి రాదు అనిచెప్పే పద్ధతి న్యాయమైనది కాదని నేను అనుకుంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— Responsible administrative job కు వారు పనికిరారు అన్నారుగదా! యూనివర్సిటీ ప్రొఫెసర్స్‌పై ఆవిధంగా చెప్పడం న్యాయంగా వున్నదా? అని అడుగుతున్నాను.

డాక్టర్ యం. చెన్నారెడ్డి :— యూనివర్సిటీ ప్రొఫెసర్స్‌పై గౌరవ సభ్యులకువున్న అభిమానంకంటే తక్కువ ఏమీ గవర్నమెంటుకు లేదు

Appropriateness for any particular job is also a main consideration In a particular committee there will be several members including M.L.As. and non-officials. It cannot be otherwise. There is therefore no question of letting down anybody or running down anybody.

శ్రీ యం. విచ్చయ్య :— Learned professor ను, Readers ను బాధ్యత గల ఉద్యోగాలకు స్థానాలున్నవని పిలిపించి, మీ డిపార్టుమెంటులో కొంతమందిచేత interview చేయించి వారిని పరీక్ష చేయడం మర్యాదగా వుంటుందా?

డాక్టర్ యం చెన్నారెడ్డి :—ఇది డిపార్టుమెంటునుంచి జరిగే ఇంటర్వ్యూ Post వున్నది అంటే ఎవరయినా రావచ్చు. వచ్చినవారి హోదానిబట్టి వారికి సామర్థ్యం వున్నదా, లేదా అనేది నిర్ణయించి అగౌరవ పరచడంకాదు నేను ఏ సూపర్‌వైజరో, అసిస్టెంటు ఇంజినీరుపోస్టుకో వెళ్ళి చెన్నారెడ్డి వచ్చాడు, పెలెక్టు చెయ్యలేదు అంటే ఎలావుంటుందో ఇదీ అలాగే ఉంటుంది ఈ విధంగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మీరు వెడితే 'నువ్వు ఓవర్‌సీర్ పరీక్ష పాస్ కాలేదు' వెళ్ళిపొమ్మంటారు. అది సమస్యకాదు. డిపార్టుమెంటులో ఎవరినో మనస్సులో వుంచుకొని బయటికిమాత్రం పరీక్ష పెట్టి యిచ్చినట్లుగా కనబడుతున్నది అసలు అటువంటి దురభిప్రాయాన్ని ఎందుకు create చేశారు?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—ఇప్పుడు యిచ్చిన ఆఫీసర్‌కి యిదేమీ ప్రత్యేక మైనది, ఫ్రెష్ మైనదికాదు రొటీన్ డిపార్టుమెంటులో వున్నదే ఈ stage లో యూనివర్సిటీవారు ఉపయోగపడతారేమోనన్నట్లున్నాం. అయితే వారిని working groups లో తీసుకున్నాం, వారు పనిచేస్తున్నారు,

శ్రీ బి. సత్యనారాయణరావు :— ఇప్పుడు select చేసిన officer సమర్థవంతంగా పనిచేస్తారనే మీరు యివ్వగలరా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :— అట్లా పనిచేస్తారనే విశ్వాసంతోనే వేస్తున్నాం. ఇప్పుడు చేస్తున్న పనినిబట్టి సంతృప్తికరంగా చేస్తారని చెప్పగలము.

ROAD FROM VENGANNAPALEM TO GUNDEPUDI.

1280—

* 1431 Q.— *Sri K. Butchaiah:*— Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that a Public works Department road was sanctioned from Vengannapalem to Gundepudi, Kothagudem Taluq, Khammam district, during 1953-54;

(b) if so, whether the road was constructed and maintained by the Government; and

(c) if not, the reasons therefor?

Dr. M. Chenna Reddy:— (a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

శ్రీ కె. బుచ్చయ్య :— ఈరోడ్డు రికార్డులో పి. డబ్ల్యు. డి. వారు వేశారు— లింగన్నపాలెంనుండి గుండెపూడికి. అప్పుడు పి.డబ్ల్యు.డి. వారు చెబితే డిస్ట్రిక్టు బోర్డును అడగమన్నారు. జిల్లాపరిషత్తులు వచ్చిన తర్వాతవీరు పి.డబ్లు డి. వారిని అడగమంటున్నారు. మంత్రిగారు 'no' అని జవాబు యిస్తున్నారు ఈ విషయమై తిరిగి యోచిస్తారా ?

డాక్టర్ యం చెన్నారెడ్డి :— ఇద్దరు చెప్పేది కొంతవరకు నిజంగానే కనబడుతున్నది. రికార్డువల్ల ఎక్స్‌డిస్ట్రిక్టు బోర్డువని ధృవపడడంలేదు. ఇది చాలా పాత. ఒకసారి వాషాఫ్ అయిపోయింది. ఫ్లాగ్‌గుపోస్టు వున్నాయి. ఇక్కడ వున్న సమాచారాన్నిబట్టి చూస్తే —పంచాయితీ సమితివారు యీ రోడ్డువేయించడి 1/3rd contribution యిస్తాము అంటున్నారు. సర్వేచేయబడి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌కూడా యివ్వడం జరిగింది అసిస్టెంటు యింజినీరు చెక్కిల్ శాంక్షన్ కూడా యిచ్చాడు. ఇకముందు యిది తీసుకోబడుతుందని చెబుతున్నాను.

శ్రీ కె. బుచ్చయ్య— 1956లో 22వేల రూపాయలు డ్రా చేశారు డిస్ట్రిక్టు బోర్డునుండి ఆ డబ్బు ఏమిచేశారు?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:- అటువంటి సమాచారమేమీ లేదు. గౌరవ సభ్యులు నాకు పంపితే నేను విచారణ చేయిస్తాను.

ELECTRIFICATION ON THE ROAD LEADING TO SIMHACHALAM

1281—

* 1954 Q.— *Sri A. Dasavataram* (*Put by Sri T. K. R. Sarma*):- Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state :

(a) whether the Government is considering to electrify the Road leading (Vizag-Bowdara Road) To Simhachalam Temple ; and

(b) whether the Government propose to take up the repairs to the road leading to the temple by the end of this year atleast ?

Dr. M. Chenna Reddy:- Yes, Sir.

(b) Yes, Sir.

FORMATION AND REPAIRS OF ROADS IN KRISHNA DISTRICT

1282—

* 2507 Q.— *Sri G. Rama Rao* (*Gudivada*):- Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state :

whether there is any proposal with the Government to provide additional financial allotments to the Samithis in Krishna District for formation and repair of roads washed away by the recent floods ?

Dr. M. Chenna Reddy:- (a) A sum of Rs. 17,700/- has been allotted to the Zilla Parishad, Krishna in 1963-64 for repairs to roads and bridges damaged by floods in the Zilla Parishad, as also the Samithi areas concerned.

(శ్రీ జి. రామారావు :- పోయినసారి వరదలవల్ల కృష్ణాజిల్లాలో చాలారోడ్లు పాడై పోయినవి. ఎందువల్ల దీనికి అడిషనల్ అలాట్ మెంట్ శాంక్షన్ చేయలేదు.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— ఆ యా జిల్లాల అవసరాన్నిబట్టి, డిమాండ్సు వున్నప్పుడు యిస్తూవుంటారు ఈ సంవత్సరంకూడా లక్షాయాభై వేల రూపాయలు రిలీజ్ చేసేదివున్నది. డిపార్టుమెంటువారు చీఫ్ యింజనీరుద్వారా యీ ఎలాట్ మెంటు యివ్వడం జరుగుతున్నది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (పైలవరం) :— ఈ రోడ్లు చాలా కొట్టుకుపోయినవి ఇప్పటికే ఆరు మాసాలై పోయింది. ఇంతవరకు రోడ్లు రిపేరుపని కాలేదు. ప్రయాణానికి సౌకర్యంగాలేవు ఎందుకింత జాప్యం జరుగుతున్నది.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— ఇందులో—

It was seen that in a few districts the amounts required are small while in others the demand is in lakhs. The Government considered that it would be better to sanction the total amount in the case of the former because the Zilla Parishads will spend those amounts.

కొద్దికొద్ది amounts కోరినదానిని బట్టి యివ్వడం జరిగింది. మిగతావారికి వచ్చే సంవత్సరం యివ్వవచ్చు ఈ సంవత్సరంనుండి (1964–65) ప్రతి సంవత్సరం 15 లక్షల రూపాయలు యిచ్చే ప్రొవిజన్ ఏర్పాటు చేసుకున్నాం అప్పుడు ఆదనంగా యివ్వడానికి తప్పకుండా ఆలోచిస్తాం.

శ్రీ ఎన్. వెంకటస్వామి —వరదవలన పాడైన రోడ్లవిషయంలో గుంటూరు జిల్లాకు ఎంత మంజూరుచేశారు? మార్చి ఆఖరు కాబోతున్నది కాబట్టి ఎంత ఖర్చు అవుతుందో చెప్పగలరా ?

Mr. Speaker :- That is a separate question.

Dr. M Chennareddy : If you permit me Sir, I can give the information. 53 వేల 200 రూపాయలు యిచ్చాము. ఇంకా లెక్కలు కాలేదు.

PRIMARY HEALTH CENTRE IN SANKHAVARAM VILLAGE

1283—

*2265 Q.—*Sri M. Veeraraghava Rao (Prathipadu)*:- Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state :

(a) the names of the persons who have given donations to the Primary Health Centre being constructed in Sankhavaram village, East Godavari District together with the amount contributed by each of the said persons ;

(b) whether it is a fact that the land donated by a gift deed for the construction of the said buildings C.S. No. 124/1-10-6 forms part of the Gramakantam; and

(c) the person after whose name the said centre is intended to be named ?

Dr. M. Chenna Reddy:- (a) Smt. P. Subbayamma of Sankhavaram has contributed an amount of Rs. 10,000/- only.

(b) The S. No. 124 was classified previously as burial ground poramboke, but as it was not used for that purpose, the Collector has alienated the above land for the location of Primary Health Centre.

(c) The Collector has reported that the Panchayat Samithi has resolved to name the Primary Health Centre in the name of Smt. P. Subbayamma but as no proposal has been received by Government no orders have been issued in this regard.

శ్రీ యు. వీరరాఘవరావు.- ఇదే సందర్భంలో కంకవరం గ్రామంలోని రైతులు వీరికి ఒక మహజరు పంపించి వున్నారు. ఆపదిలేల రూపాయలలో 7వేల్ రూపాయలు రైతుల సొమ్ముఅని, 3వేల రూపాయలు మాత్రమే సుబ్బాయమ్మగారి సొమ్ము అని అందులేక జాతీయనాయకుల పేరు పెడితే బాగుంటుందని విజ్ఞాపన పంపించారు దీనిపై action తీసుకున్నారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:- ఆ పటికినే వచ్చింది. పేపాలటకూడా ఉరి గింది 7వేల రూపాయలు కామన్ గుడ్ ఫండ్ నుండి ఆవి. 3వేల రూపాయలు సుబ్బాయమ్మగారిదని అందులో తెలియజేశారు. అయిన్ ఆర్.డి.ఓ. గారి విచారణలో యీ కామన్ గుడ్ ఫండ్ వున్నట్లుగా బుజువుకాలేదు. అవిధంగా ప్రభుత్వానికి రిపోర్టు వచ్చింది.

శ్రీ యం. వీరరాఘవరావు:- R.D.O. గారు ఎంక్వయిరీ చేసారో లేదో పిటీషన్ దారుల పేపరిస్తే ఆయన్ని ఎంక్వయిరీ చేయమని

రూపాయలు ఆమెగారివి, తక్కిన 7వేలు Common good fund వి అయినప్పుడు ఏ గాంధీ, నెహ్రూవంటి జాతీయ నాయకుల పేరు పెట్టడానికి అభ్యంతరం యేమిటి?

డాక్టర్ యం చెన్నారెడ్డి:— ప్రభుత్వం యిందులో ఎమీ నిర్ణయం తీసుకోలేదని మొదట మనవిజేశాను. RDO ఎంక్వయిరీ చేశారు ఎవరిని పిలిచారనే వివరాలు ప్రస్తుతం నావద్ద లేవు ఈ విషయంలో యింకా నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ యం వీరరాఘవరావు:—10వేల రూపాలు, 2 ఎకరాల భూమి hospitalకు విరాళంగా యిచ్చినప్పుడు యిచ్చిన దాతపేరు పెట్టడానికి పంచాయతిరాజ్ రూల్సులోవుంది ఉటువంటప్పుడు యిది గవర్నమెంటు సైటు. 8 వేల రూపాలు పెట్టిన పిటీషనుమీద enquiry చేయలేదు. దానిని తిరిగి విచారణ చేయిస్తారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— ప్రభుత్వం పార్టీ కాదు. ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు. వారు తిరిగి ఒక application యిస్తే వారికి సంతృప్తి కలిగేటట్లు విచారణ చేయిస్తాము. గౌ సభ్యులు చెప్పితే విచారణ తిరిగి చేయడానికి అభ్యంతరంలేదు

Mr Speaker – Enquiry to be made by whom? Not by the R.D.O again.

Dr. M. Chenna Reddy: I can make it even the Collector to enquire into the matter.

Shri Tenneti Viswanatham:- But why should he put in a petition again. Now a question has been raised here. Can't the Minister take action upon what has been said here.

Mr. Speaker:- A petition was sent. Enquiry has been made by the R D.O and a report sent He is not satisfied with the enquiry made by the R.D.O. If he wants a further enquiry to be made into the matter, then the Minister has got to order the Collector to make the enquiry to see whether the enquiry by the R D O. was correct or not.

Shri Tenneti Viswanatham:- So far that is all right. Whenever we make a suggestion, can't the Minister take action upon the suggestion made and in the meanwhile the old petition can be lodged altogether.

Dr. M. Chenna Reddy:- No, Sir. I would submit that even if the old petition has to be lodged, I have suggested in all fairness to the hon. Member to give me an opportunity once again to give a fresh application. I have not stated deliberately this fact because the petition is not signed by any particular individual for making any enquiry. This is to avoid all these difficulties. I have suggested to the hon. Member to give a fresh application. The hon. Member from the concerned constituency is in agreement with the suggestion. Shri T. Viswanatham may not agree, but I presume Shri Veerabhadra Rao is agreeable.

Shri Tenneti Viswanatham:- I am very sorry for what the hon. Minister has stated. Any Member can make a suggestion and pursue any question. At any rate when a Member is not satisfied with the answer, he can pursue the question and it is quite parliamentary and it is also good for the Ministers to follow up the suggestion What I have said is not only with regard to this particular question A Member has raised a point here and when the Minister is willing to pursue the matter, why insist upon a separate petition. That is what is happening here and that is why I am raising this point. There is nothing personal against the Planning Minister. What I say is this: When we raise a point here, it is good that it is pursued. There was a habit previously in the Secretariat also that when a matter is raised here, the matter would be marked and sent to the concerned Minister for further action. I do not know whether the practice is going on. I would request the hon. Minister to follow up the suggestions made here and at least when he is satisfied that they are correct.

Dr. M. Chenna Reddy:- Sir, I have nothing to comment upon the suggestion by the hon. Member. Broadly it may be correct. But in this case, the original petition was found to be defective and inadequate. In fairness to the hon. Member I have asked him to give a fresh application so that I could get the enquiry made by the Collector; not that the Government is not going to take further action.

మిట్టపల్లి స్పీకర్:— రాఘవరావుగారూ, ఆ పిటీషను మీరే మీరు పంపారా? was it signed by anybody?

శ్రీ ఎం. వీరరాఘవరావు:— సంతకాలు చేసిన పిటీషనే వారు ఒక కాపీ పంపించి, ముఖ్యమంత్రిగారికి వేరొక కాపీ పంపించారు. జిల్లా కలెక్టర్ గారికి, ప్లానింగు మంత్రిగారికి కూడ పంపించారు.

Mr. Speaker:— Was it signd by anybody. It was not even signed by anyone.

శ్రీ ఎం. వీరరాఘవరావు:— అట్లాగే ఇస్తాండి

Mr. Speaker:— According to what he is saying, the petition is not even signed. What is the harm in the Member sending a Memo to the Minister giving all the details so that he may get the enquiry made by the Collector.

PRIMARY HEALTH CENTRE IN KOTHUR PANCHAYAT SAMITHI

1284—

*2459 (F) Shri P. Gunnayya:-(*Kothur*) Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state·

(a) whether there are any proposals to open a Primary Health Centre in Kothur Panchayat Samithi in Srikakulam District to provide medical aid to the public since the Panchayat has a population of one lakh; and

(b) if so, when?

(a) *Dr. M. Channa Reddy:*— No, Sir.

(b) Does not arise.

శ్రీ వి. గున్నయ్య:— ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కొత్తూరులో నెలకొల్పవలసిందిగా మూడు నెలలక్రితం ప్రభుత్వమువారు ఆదేశించియున్నారు. ఆ ఆదేశాలు అమలు జరిపినట్లయితే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ విషయమై జిల్లా కలెక్టరు మొదలైనవారు పరిశీలన జరిపి నివేదికలు పంపియున్నారు. ఆ పరిశీలన జరిపిన విషయం జిల్లా కలెక్టరుగారు తెలియచేయుటకై వేచియున్నారు. ఆ నివేదికలు వచ్చిన వెంటనే ఈ విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా?

డా. ఎం. చెన్నారెడ్డి:— గౌరవ సభ్యులు చెప్పినది యథార్థం. వారి ఆ proposal ప్రభుత్వందగ్గరకు యింకా రాలేదు 29 3-63న అంటే ఒక సంవత్సరం పూర్వం ఇద్దరువ్యక్తులు 10 వేల రూపాయలు, భూమి ఇస్తామని promiseచేశారు కాని అది ఇప్పటికీ రాలేదు 26-10-63న ఈరపాడు పంచాయితీవారు కలిసి 10 వేల రూ॥లు యిస్తామన్నారు. 29—10—63న డబ్బు కట్టేశారు. మొదటిగ్రామం వారు కూడ యిప్పుడు డబ్బుకట్టారు. అవి యిప్పుడు పంచాయతీ సమితుల లెవెలులో, జిల్లాకలెక్టరు లెవెలులో విచారణ జరుగుతోంది ప్రభుత్వానికి ఇంకా regular proposal రాలేదు.

శ్రీ వి. గున్నయ్య:— ఈరపాడు డబ్బుకట్టినది నిజమే కాని కొత్తూరు major panchayat చుట్టుప్రక్కల 2మైళ్ళ దూరంలో 60,70గ్రామాలున్నాయి. అది ఏజన్సి ప్రాంతం అది దృష్టిలో పెట్టుకొని జిల్లాకలెక్టరు కొత్తూరులోనే Health Centre ఏర్పాటు చేయాలని recommendation కూడ చేశారు తప్పకుండా ఆవిధంగా ఏర్పాటు చేయిస్తారా?

డా. ఎం చెన్నారెడ్డి:—ఇద్దరూ డబ్బుకట్టారు పంచాయితీసమితులవారు, District Medical Officer, District Health Officer examine చేసినతరువాత ప్రభుత్వానికి proposal వచ్చినప్పుడు ఆ మాట చెప్పగలుగుతారుగాని, ఇప్పుడు చెప్పలేను.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం):— పంచాయితీసమితికూడ కొత్తూరులోనే యీ సెంటరు వుండాలని 2సార్లు తీర్మానం చేసింది డబ్బుకూడ కట్టారు. అది central place. అందుచేత అక్కడే ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం యోచన చేస్తుందా?

డా. ఎం. చెన్నారెడ్డి:— central place అవునా కాదా అనికాదు. ప్రభుత్వానికి regular form లో proposal యింకా రాలేదు. అది రాకపూర్వమే తప్పకుండా అక్కడే పెట్టుతామని చెప్పడం భావ్యంకాదు.

Mr. Speaker:— The question of opening the primary Health Centres in places seems to be causing headache. Further, there are districts where people come forward with donations; and there is a dispute. they go to the Court also.

ADDITIONAL MINOR IRRIGATION SCHEMES

1285—

* 2917 Q.—*Sri N. Prasad Rao*:—Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state :

(a) the total amount alloted for the construction of additional minor irrigation sources in the Third Five Year Plan ;

(b) the amount spent out of the same during 1961–62 and 1962–63 ,

(c) the amount of allotment made for the year 1963–64 ;

(d) whether there is any possiblity of receiving any additional grants from the Central Government for the said purpose , and

(e) if so, the amount of additional grant expected to be received from the Central Government ?

Dr. M. Chenna Reddy:—(a) Rs. 28.26 crores (which is inclusive of an additional assistance of Rs. 7.00 crores from the Government of India)

(b) An amount of Rs. 2.23 crores in 1961–62 and Rs. 4.51 crores in 1962–63 was spent on the minor irrigation programme.

(c) The amount allotted during 1963–64 for the minor irrigation programme is Rs. 7.00 crores.

(d) & (e)

The Plan provision of Rs. 28.26 crores is inclusive of an additional assistance of Rs. 7.00 crores given by the Centre.

శ్రీ ఎన్. ప్రసాదరావు:— 28కోట్ల రూపాయలు శీవ ప్రణాళికలో ఖర్చు చేయగలిగిన పరిస్థితి వుందా?

డా॥ ఎం. చెన్నారెడ్డి:— వున్నాయి.

శ్రీ ఎన్. ప్రసాదరావు:— [illegible] minor irrigation complete చేయడానికి—

A plan for comprehensive survey, a plan for completion within certain limits, is there any proposal ?

డా ఎం. చెన్నారెడ్డి:— Actual position, full optimum and total requirements విచారించాలనేది గౌ॥ సభ్యుల ప్రశ్న ఉద్దేశమైతే సమగ్రమైన చిత్రం లేదని మనవిచేస్తున్నాను ఇప్పుడు డబ్బు కేటాయించడంలో 18కోట్లకు బదులు 28కోట్లు చేస్తున్నాము. దానిని ఖర్చుచేయడానికి సర్వే estimates రెడీగా వుండి పనిజరుగుతోంది 4వ ప్లానులో ఎంతఅవసరం అనేది ఒకటి ఇదిcompleteగా వుండచాలదు. Breaches వస్తాయి. repairs చేయవలసి వుంటుంది. ఇది continuous process కాబట్టి అవికూడ దృష్టిలో పెట్టుకోడం అవసరం.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు — Districtwise గా దానికి అలాట్ మెంటు ఎంత చేసారో, ఖర్చుఎంతచేశారో టేబిలుమీద పెట్టిస్తారా?

డా. ఎం. చెన్నారెడ్డి:— వాకు అభ్యంతరం-ప్రతిజిల్లాలో ఎంత అలాట్ చేసినది, ఎంతఖర్చు చేస్తారో టేబిల్ పై పెడతాము

శ్రీ ఎన్. వెంకటస్వామి (పర్చూరు):— పి డబ్ల్యు మంత్రిగారు గతసమావేశంలో మైనర్ ఇరిగేషన్ పనులకు సంబంధించి జిల్లాలకు ఒక లిస్టు ఇచ్చారు. అందులో నమోదు అయినవాటిని కలిపి ఖర్చు చెబుతున్నారా? లేక, దానికీ దీనికి సంబంధం లేదా?

డా. ఎం. చెన్నారెడ్డి — పి డబ్ల్యు మంత్రిగారు ఇచ్చిన లిస్టులలోనిస్కీము అనుకూడా 28 కోట్లనుంచి డబ్బు కేటాయించబడుతుంది అంతేకాకుండా జిల్లా పరిషత్తులు, అగ్రికల్చరు డిపార్టుమెంటులు ఇచ్చే new wells subsidy scheme, new pump sets అన్నీ ఇందులో ఉన్నాయి వారు ఇచ్చిన లిస్టు తప్పకుండా include అయే ఉంటుంది.

శ్రీ ఎస్. ప్రసాదరావు:— మూడవప్రణాళికలో పూర్తి అయేటటువంటి స్కీములు పోను మిగిలిన స్కీములు రాష్ట్రంలో ఎన్ని ఉంటాయి? వాటిని వాలుగో ప్రణాళికలో కంప్లీట్ చేయటానికి ప్రభుత్వం ఏదైనా ప్లాన్ తయారు చేస్తారా? రెండవది, కేంద్రప్రభుత్వం అదవంగా ఇస్తున్న 7కోట్ల రూపాయలు ఇవ్వడానికి కొన్ని ఇబ్బందులున్నాయని వాటిని చివరి సంవత్సరాలలో ఇస్తారనే ప్రపోజల్ ఉంది. అంటున్నారు. అది ఎంతవరకు వాస్తవం?

డా. ఎం. చెన్నారెడ్డి.— మూడవప్రణాళిక పూర్తి అయేలోపల మిగిలిన స్కీములపై ఇరిగేషన్ డిపార్టుమెంటు వర్కింగు గ్రూపు ఆలోచనచేసి రిపోర్టు

ఇచ్చిన తరువాత దానిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి వీలుం టుంది చివరి సంవత్సరంలో ప్రతి సంవత్సరంకంటే 8 కోట్లు ప్రత్యేకంగా last year of the planలో కేటాయించడానికి ప్రభుత్వం నిర్ణయం చేసినది అందువల్ల ఎన్ని వీలుంటే అన్నీ అధికంగా తీసుకోడానికి వీలుంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— మాకు ఒక చిన్న ఉపకారం చేస్తారేమో అడు గుతాను నియోజకవర్గాలున్నాయి కదా! దానికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు కాని అసిస్టెంటు ఇంజనీరుకు కాని నియోజకవర్గం మెంబరును కన్‌సల్ట్ చేసి ఆపరియా ప్రోగ్రామ్ వేసుకోవడానికి instructions ఇస్తారా? లేకపోతే neglect అయిపోతున్నాయి. ఇబ్బందిగా ఉన్నది.

డా ఎమ్. చెన్నారెడ్డి:— constituency wiseగా గౌరవ సభ్యులను ఏవి ధంగా associate చేయాలనేది ఆలోచన చేయవలసి ఉంది. కష్టమైనమాటేకాని పంచాయితీ సమితులలోను జిల్లాపరిషత్తులలోను concerned standing committees ఆలోచన చేస్తున్నారు. పంచాయితీ సమితిలో గౌరవసభ్యులు మెంబర్లుగా ఉంటున్నారు. పి. డబ్ల్యూ. పనివారుకూడా చేసేపని కొంతఉంది, Above 25 acres స్కీములను పి.డబ్ల్యూ మైనర్ ఇరిగేషన్ వారు చేస్తున్నారు. అందులోకూడా పి.డబ్ల్యూ మంత్రిగారు, ఆఫీసర్లు, మేము అందరము కూర్చుని జాయింటుగా ఒక నిర్ణయం చేసుకున్నాము. ప్రోగ్రామ్స్‌లోని ప్రయారిటీలను పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల స్టాన్‌డింగు కమిటీలు ఇచ్చినప్రకారం చేయడానికి నిర్ణయం తీసుకు న్నాము. ఈ విధంగా గౌరవసభ్యులు చెప్పిన సూచన ఆచరణలో పెట్టడానికి సౌధ్యం అవుతుంది.

శ్రీ కె. మూరారెడ్డి (రాజంపేట) :— బ్లాక్ లెవెలులో మైనర్ ఇరిగేషన్ పనులు చాలా చేశారు. ఆ కాంట్రాక్టర్లకు payment చేయక బాధ పెడుతు న్నారు. గ్రాంట్సు రిలీజ్ కాలేదని అంటున్నారు. గ్రాంట్సు రిలీజ్ చేసి కంట్రాక్టర్లకు payment చేస్తారా?

some work has been executed but paymets are not made. Will you see that the payments are made.

Dr. M. Chenna Reddy:— May be in some cases where works are taken up. Even this year we were able to manage extra releases this month and perhaps that will meet the situation.

శ్రీ తెన్నేటి విశ్వనాధం.— స్టాన్‌డింగ్ కమిటీలలో చెప్పిన ప్రకారం చేస్తామని మంత్రిగారు అన్నారు. కొంతమంది సభ్యులు ఆ కమిటీలలో మెంబర్లు కాకపోవచ్చును. ఉదాహరణకు నేను అందులో లేను. పి. డబ్ల్యూ. మైనర్ ఇరిగేషన్ చాలా అవసరమైనది. అందువల్ల అక్కడ ఎ ఇలకు ఇ. ఇలకు instructions ఇస్తే constituency memberను consult చేసి phased programme వేసుకోవడానికి వీలుంటుంది. ఆ విషయం ఆలోచిస్తారా?

డా. ఎమ్. చెన్నారెడ్డి:— మైనర్ ఇరిగేషన్ చాలాముఖ్యమైనదే గౌరవ సభ్యులకు సంబంధం ఉండాలనే ఇంకా అనేక విషయాలున్నాయి. గౌరవసభ్యులకు పంచాయితీ సమితులలో right of voting ఇస్తూ సభ్యత్వం ఇవ్వడానికి ఇదేశాసన సభలో నిర్ణయం జరిగిన సంగతి గుర్తుచేస్తున్నాను. అదనంగా ఇంకా cooperation తీసుకోవడానికి ఎట్లా వీలుంటుందో ఆలోచన చేయాలి. practical difficulties ఏమిటో చూడాలి

శ్రీ విరల్ రెడ్డి (నర్సంపూర్) :— మైనర్ ఇరిగేషన్‌కింద రిలీజ్ అయిన డబ్బు రిలీజ్ అయిన date నుంచి ఒక సంవత్సరం వరకు ఉపయోగించవచ్చునా?

డా. ఎం. చెన్నారెడ్డి:— ఇందులో రెండు రకాల మొత్తాలున్నాయి. plan items కింద అయితే ఆవిధంగా ఫైనాన్స్ డిపార్టుమెంటువారు అంగీకరించారు. Non-plan items కింద యిచ్చిన డబ్బును అట్లా ఖర్చుచేసుకోవడానికి వీలులేదు. ఆ సంవత్సరం లోపల ఖర్చు చేయకపోతే surrender చేయాలి అన్నారు. ఈ సంవత్సరం చివర అధికంగా డబ్బు release చేయడం జరిగింది. ఈ సంవత్సరమైనా అటువంటి అవకాశం ఇవ్వాలని ఫైనాన్సు డిపార్టుమెంటును కోరుతున్నాము. ఆలోచన చేస్తున్నాము.

MINOR IRRIGATION AND MEDIUM PROJECTS IN VISAKHAPATNAM DISTRICT

1286

* 60 (2507-B) Q. —*Sri K. Govind Rao:*— (*Anakapalli*) Will the hon. Minister for Public Works be pleased to state :

(a) the amount allotted to (*i*) Minor Irrigation (*ii*) for Medium Projects in Visakhapatnam District for the year 1962-63 ;

(b) whether the Government of India proposed to sanction any special grant for Minor Irrigation for 62-63 ; and

(c) if so, how much?

The Minister for Public Works (*Sri A.C. Subba Reddy*):-

(a) (i) Rs, 18.66 lakhs.

(ii) Rs. 0.24 lakhs.

(b) Yes, Sir.

(c) Rs 67.50 lakhs.

శ్రీ కె. గోవిందరాజు — వాటిలో ఎంత ఖర్చుఅయినది?

శ్రీ ఎ.సి.సుబ్బారెడ్డి.— అంతా ఖర్చుఅయిపోయింది.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం):— మీడియం ప్రాజెక్టుల క్రింద 24లక్షలు కేటాయించారు, అంతా ఖర్చుఅయినది అన్నారు. ఏ ప్రాజెక్టుల క్రింద ఖర్చుఅయినదో చెబుతారా?

శ్రీ ఎ.సి.సుబ్బారెడ్డి —ఏ ప్రాజెక్టులక్రింద ఎంత అనేది definiteగా ప్రశ్న వేస్తే ఇస్తాను, జనరల్‌గా ఖర్చుఅయినదని చెప్పగలను.

శ్రీ ఎమ్. పిచ్చయ్య.— మనం ఇరిగేషన్ పద్దుక్రింద మైనర్, మేజర్ ప్రాజెక్టులకు స్పష్టంగా కొంత సొమ్ము కేటాయించుకుంటున్నాము. మీడియం ప్రాజెక్టులకుకూడా స్పష్టంగా ఇంతమొత్తం అని కేటాయించడానికి మన ప్రభుత్వం ఆలోచించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి మీడియంప్రాజు ప్రాజెక్టులకు రుణాలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —మేజర్, మీడియం ఇరిగేషన్‌కు కొంత అలాట్ చేస్తున్నారు. definiteగానే ఉంది.

COMPENSATION TO THE LAND ACQUIRED IN REMLAGUDA VILLAGE

1287—

* 311 (4042) Q.—*Sri P. Narasa Reddy* (*Nirmal*):—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether the Government paid compensation to the land acquired in S. No. 154 of Remlaguda, Laxetipet Taluk, Adilabad District about five years back to lay Kistapuram Road, and and ;

(b) if not, the reasons for the delay?

Sri A.C. Subba Reddy—(a & b) 6 Acres 10 Guntas in Survey No. 154 of Rainlaguda (and not Ramlaguda) were acquired by Govt. for construction of distributary No. 13 and for the construction of road. Compensation has been paid for 2 acres and 32 guntas of the land utilised for distributory No. 13. Necessary action is being taken for the payment of compensation for 3 acres 18 guntas of land utilised for the construction of the road.

Sri P. Narasa Reddy:– Sir, would the Hon. Minister tell us the reasons for this abnormal delay in payment of compensation?

Sri A. C. Subba Reddy:— It is unfortunate. Now acquisition proceedings have been started and he will be paid soon.

శ్రీ వి. సుబ్బయ్య:—ఇటువంటివి రాష్ట్రంలో చాలాచోట్ల ఉన్నాయి రోడ్లకోసం lands acquire చేస్తారు. 8, 9 సంవత్సరాలైనా compensation ఇవ్వని సందర్భాలున్నాయి. ఆలస్యం జరగడానికి ఒక కారణం ఏమిటంటే-ఫలానా సర్వే నంబరు ఇంత తీసుకున్నారని ఎ. ఐ గారు రిపోర్టు పంపాలి, పంపకపోతే ఆర్.డి.వో compensation award passచేయడానికి వీలుండదు. ఎ.ఐలు పంపరు, ఇటువంటి delays లేకుండాచూస్తారా? interimగా land acquire చేసినతరువాత నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఆలోచిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—నష్టపరిహారం చెల్లించాలనే ఈ ప్రభుత్వ ఆలోచన, చెల్లించకుండా తీసుకోవాలని ఈ ప్రభుత్వానికి ఆలోచనలేదు, ఇటువంటి delays ఉంటే త్వరగా ఇప్పించడానికి ప్రయత్నం చేస్తాము.

YELERU PROJECT

1288—

* 432 (4699) Q.—*Sri Mohammed Ismail:*— (*Samolkot*) Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether technical clearance of Yeleru Project was obtained from the Water and Power Commission ; and

(b) if so, whether the work of constructing Yeleru Project would be taken up during the third Plan period ?

Sri A C. Subba Reddy :—(a) and (b). The Plans and Estimates were sent to the Central Water and Power Commission in July 1960. They have offered their comments thereon. The comments are under scrutiny of the Chief Engineer. As soon as the technical clearance is received, administrative sanction will be accorded to the Scheme and taken up for execution.

శ్రీ యం. వీరరాఘవరావు:— 1963 వ సంవత్సరం బడ్జెటు డిమాండ్లలో మంత్రిగారు సమాధానం చెబుతూ కేంద్రప్రభుత్వం ఆమోదం పొంది వచ్చిందని తొందరలో చేస్తామని House లో announce చేసారు. ఇప్పుడు లేదు అంటున్నారు ఈ స్కీముక్రింద రైతులు రుణం ఇస్తామని అంటున్నారు ఈ పరిస్థితులలో నిర్లక్ష్యం చేయడానికి కారణం ఏమిటో సెలవిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి — నిర్లక్ష్యంలేదు. This is a scheme costing about 196.6 lakhs. అందువల్ల మీడియం ఇరిగేషన్ స్కీము క్రింద వస్తుంది. మీడియం స్కీములను ఎన్ని పూర్తిచేయగలమో వాటికే ప్లాన్‌లో ఖర్చుపెట్టాలని ప్రభుత్వం ఉద్దేశం. 40, 50 స్కీములు తీసుకొని ప్రతి స్కీముక్రింద రెండు మూడు లక్షలు ఖర్చుచేయాలనే ఉద్దేశంకాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— C. W. P. C. నుండి final order రాలేదని మంత్రిగారు చెప్పారు. క్రిందటి సమావేశంలో వచ్చిందని చెప్పారు. ఈ discrepancy ఎందుకు వచ్చిందని అడిగిన ప్రశ్నకు జవాబు రాలేదు. దానికి clarification యిప్పిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి — ఇంతకుముందు ఏమి చెప్పారో నాకు తెలియదు. కనుక్కుంటాము.

BRIDGE OVER GUMMADAMVAGU

1289—

* 2399 Q—*Sri K. Ranga Das (Kollapur)*:—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) the reasons why any steps have not been taken so far for the construction of a bridge over Gummadamvagu on the road between Pebberu and Yaparla in Mahabubnagar district; and

(b) in case it is not intended to invest large amount of funds for the construction of the said bridge whether the Government will propose to construct atleast a causeway by laying cement pipes ?

Sri A.C. Subba Reddy: — (a) Due to paucity of funds in the 3rd Five Year Plan.

(b) It does not appear to be worthwhile even constructing causeway since the village is likely to be submerged under the Srisailam Reservoir.

శ్రీ కె. రంగదాను .— కొన్నికోట్ల విలువచేసే ప్రజల ఆస్తి శ్రీశైలం ప్రాజెక్టులోకి పోతుంది. 40—50 వేల రూపాయలు ఖర్చయే causeway Road dam కట్టడంలో నష్టమని ప్రభుత్వం ఎందుకు భావిస్తుంది. ప్రజలకు చాలాకష్టంగా ఉండికనుక ఆది నిర్మాణం చేయడానికి ప్రభుత్వం చర్యతీసుకుంటుందా ?

శ్రీ ఎ.సి సుబ్బారెడ్డి :— శ్రీశైలం ప్రాజెక్టులో మునిగిపోతుంది కాబట్టి ఈనాడు దానికి డబ్బు ఖర్చుపెట్టమంచే Government is not prepared to waste public money on such items.

SECOND CROP IN KRISHNA DISTRICT

1290.—

* 2459 (V). Q.—*Sri G. Rama Rao*:— Will the hon. Minister for Public Works be pleased to state :

the total extent of land proposed for II Crop in Krishna District under several Irrigation Canals

Sri A.C Subba Reddy:—79,735 acres, Sir.

BARRAGE ON RIVER GODAVARI AT RAJAHMUNDRY.

1291.—

* 184 (3050) Q. — *Sarvasri P. Shyama Sunder Rao (Achanta), and V. Satyanarayana (Penugonda)*:— Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether any proposal is under consideration of the Government to construct a Barrage together with a railway

bridge (in combination) across the river Godavary near Rajahmundry;

(b) whether any conference held at Dowlaishwaram during the year 1962 with the representatives of the public and other in connection with the construction of the said Barrage; and

(c) if so, the suggestions made there and the action taken thereon?

Sri A. C. Subba Reddy:— (a) No, Sir.

(b) Yes, Sir.

(c) In the conference held in November, 1962 it was suggested that the work of construction of a barrage will be taken up on contribution basis. The Estimate for the said barrage is under preparation.

ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వం దీనిని ఒక ఆదాయంగా చూస్తూ ఆ విధంగా పెనాల్టి విధిస్తున్నదా అనే అనుమానం చాలా మందిలో కలుగుతూ ఉన్నది. రెండవ పంటకు permission పెట్టుకోవాలని ప్రభుత్వం ఒక rule చేసినది. ఇది Board Standing Orders లో ఇదివరకు చాల సంవత్సరాలనుంచి ఉన్నది. బ్రిటిష్ గవర్నమెంటు ఎప్పుడూకూడ దీనిని ఉపయోగించలేదు. కాంగ్రెసువారు ప్రభుత్వంలోకి వచ్చిన తరువాతకూడ దీనిని ఉపయోగించలేదు, గత సంవత్సరం దీనిని పైకి తీసుకువచ్చి permission పెట్టుకుంటేనేగాని లేకుంటే పెనాల్టివేస్తాము Normal water rate కన్న 20 రెట్లు వేస్తాము అని ప్రకటనచేసి గత సంవత్సరం దానిని కొంతవరకు మినహాయింపు చేశారు. ఈ సంవత్సరం 10 రెట్లు అంటున్నారు 10 రెట్లుకూడ చాల అవుతుంది. భూస్వాములుగా ఉన్నటువంటివారికి చదువు ఉంటుంది వాళ్లు application పెట్టుకొని సులభంగా permission తెచ్చుకొనే దానికి అవకాశం ఉన్నది, కాని సామాన్య రైతులందరికీ చదువులేదు. అటువంటి వారుఅంతా application పెట్టుకోవాలంటే చాలా కష్టంఅవుతుంది. Revenue Inspector దగ్గరకు వెళ్ళి, కరణం దగ్గరకువెళ్ళి ఒక రెడ్డిదగ్గరకు వెళ్ళి application వ్రాసియివ్వమంటే 5 రూపాయలు, 10 రూపాయలు ముందుగానే.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ముగించండి ఉపన్యాసంగా అయితే ఎలా?

Sri D. Sitaramayya:—I must carry my opinion.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ — తమరు opinion చెప్పారుగదా! వివరాలు ఏమి ఉన్నాయి?

శ్రీ డి. సీతారామయ్య:— వివరాలు పూర్తి కాలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— వివాలు ఏమిఉన్నాయో చెప్పారు. వాళ్లు reply యిస్తారు వివరాలు చెప్పుకుంటూఉంటే ఎక్కువ సమయం అవుతుంది.

శ్రీ డి. సీతారామయ్య:— రెండవపంటకు అప్లికేషన్ పెట్టుకోవడం వీరి రైతులకు, ముఖ్యతరగతి రైతులకు చాల కష్టంగా ఉన్నది. వారికి చదువురాదు. వారికి ఈవిషయము కూడ తెలియదు. అందువల్ల ఈ సంవత్సరం పెనాల్టివిషయంలో రద్దుచేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

re : *Heavy penalties Imposed on cultivation of unobjectionable portions of poramboke lands in the Famine Taluqs like Madanapalli, Vayalapadu etc.*

The Minister For Revenue (Sri N. Ramachandra Reddy):- Sir, Ordinarily penalties will be imposed on any of the unobjectionable cultivable land but it is not known in which of the cases any such penalties were imposed or on what grounds. However, a report has been obtained from the Collector, Chittoor, who has stated that no penalties were levied on the cultivation of unobjectionable portions of poromboke lands and that only in objectionable cases of occupation of poromboke lands, penalties were levied for the Fasli 1372. In Voyalpad Taluk, the Collector has stated that on an extent of 2,637.13 acres of objectionable cultivation with an assessment of Rs. 5,944.50, an amount of Rs. 6,005.78 alone was levied as penalties. Similarly in Madanapalli Taluk on an extent of 3,005 acres of objectionable cultivation carrying an assessment of Rs. 6654.00, penalties levied were Rs. 32,244 out of which an amount of Rs. 1800 was remitted on appeals. This is probably due to the persistent cultivation of highly objectionable lands required for community purposes. The number of encroachers involved in Madanapalle Taluk alone is 9587.

Sri D. Seetharamiah:—For my second point, there is no reply at all.

Sri N. Ramachandra Reddy:— Penalty levied to the extent of 10 times. From 20 times, it has been reduced to 10 per cent.

Sri D. Seetharamiah:—Even that 10 per cent is too high.

Sri N. Ramachandra Reddy: No doubt, it is high. They should apply to Government and obtain permission before encroaching. Persistently, this encroachment is taking place and irregular irrigation is on the increase, with the result that the original ayacut is suffering. That is why these penalties are levied.

PRIVILEGE MOTION

re: Delay in laying the papers on the table of the House.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, నేను privilege motion యిచ్చినాను ఆ విషయంలో మాట్లాడుతున్నాను. Andhra Pradesh Mica Act 1957లో Section 32 power to make rules అనేదానిలో (4)లో ఈమాదిరిగా వ్రాసి ఉన్నది.

All rules made under this Section shall be published in the Andhra Pradesh Gazette and upon such publication shall have effect as if enacted under this Act. The rules so made shall be placed on the table of the Legislative Assembly as soon as possible after they are published and shall be subject to such modifications whether by way of repeal or amendment as the Assembly may make within 14 days during the session in which they are so laid.

ఇది మనకు ఉన్నటువంటి statutory అధికారం. దానిప్రకారం ఎప్పుడైతే చేస్తారో వెంటనే శాసనసభ సమావేశం అయినప్పుడు అక్కడకు రావలసిన అవసరం ఉన్నది. కాని దీనికి సంబంధించి G.O.M.S No. 1223 industries 22-8-61న ఒక G. O. వ్రాశారు. ఈ G. Oలో ఉన్న merit గురించి ప్రధాన సమస్యకాదు. ఈ G. O 7-9-61న గెజిట్‌లో publish అయింది. కాని మన శాసనసభ వేదిక మీదకు 7-12-61న అంటే రెండుసంవత్సరముల ఆరునెలల తరువాత తీసుకు రావడం జరిగింది. ఇది నిజంగా మనకు ఉన్నటువంటి హక్కును భగ్నపరచడం అవుతుంది. ఈ శాసనం అమలు జరిగిన తరువాత రెండు సంవత్సరముల వరకు శాసనసభ దీనిలో ఉన్న పొరపాటును గ్రహించడానికి గాని, మార్పులు చేయమని కోరేహక్కుగాని శేకపోయినట్లయితే అసలు ఈAct ఎందుకు? ఈActలో యిచ్చిన హక్కునుమనం ఏవిధంగా ఉపయోగపరచుకుంటున్నామో మాకేమీ తెలియకుండా ఉన్నది. ఆ రోజే, యిది చాల అన్యాయంగా ఉన్నదని స్పీకర్‌గారే note చేశారు. శాసనసభను గౌరవిస్తున్న పద్ధతిలో లేదుకనుక వెంటనే దీనిసంగతి ఆలోచించాలి అన్నారు. అప్పుడే నేను మనవిచేశాను. ఇది question of breach of privilege మనకు తావలిసిన కాగితం సమయానిక రాక రెండు సంవత్సరముల మూడు నెలలు ఆలస్యమైందర అంటే ఇంతకన్న delay ఏదీలేదు. దీనికి బాధ్యులు ఎవరో తెలియదు. మంత్రిగారు సాకేమీ తెలియదు అంటారు. ఆఫీసులో ఎవరు బాధ్యులో మనకేమీ బోధపడదు. ఎవరు బాధ్యులు అయినప్పటికి, కాకపోయినప్ప

టికి మంత్రివర్గంHouseలో జవాబుదారి ఉన్నది. కనుక ఆ జవాబుదారీ ప్రకారం చెట్టనందుకు వేను ప్రభుత్వ చర్య సక్రమంగా లేదని, ఇది మనకు ఉన్న హక్కును ప్రాస్వీకరించేది కనుక దీనినిగురించి నేను మనవి చేసివున్నాను. దీనిని privileges committeeకి పంపించి, ఎందువల్ల యింత delay చేశాడు. దీనికి కారణం ఏమిటి? దీనికి బాధ్యులు ఎవరు, వాళ్ళమీద ఏమిచర్య తీసుకున్నారు. ఇదేపద్ధతిలో జరుగుతూ పోయినట్లయితే మనకు మాత్రం ప్రయోజనంలేదు. ఒక శాసనం అవుతుంది అనుకోండి. ఆ శాసనమునకు వెంటనే rules అవుతాయి. దీనిలో ప్రధానంగా ఒక point ఉన్నది. తమదృష్టికి తీసుకువస్తున్నాను.

The rules so made shall be placed on the Table of the Legislative Assembly *as soon as possible* and shall be subject to such modification whether by way of repeal of amendment as the Assembly may make within 14 days during the session in which they are so laid.

అది ప్రధానమైనది. శాసనం చేస్తాము. శాసనం ప్రకారంగా చేసిన rules శాసనంతో సమానంగా such publication shall have effect as if enacted under this Act అని ఉన్నది అది మనం discuss చేసినదికాదు. discuss చేసినది కానప్పుడు ఎప్పుడైతే యిది శాసనసభ వేదికమీదకు వస్తుందో అప్పుడు discuss చేసి, Actకు ఉన్న ప్రాణాన్ని నిలుపుకుంటున్న వాళ్ళం అవుతాము. మార్పుచేసుకొనే అధికారం శాసనసభకు ఉన్నది. ఆ మార్పుచేసుకొనే అధికారం లేకుండా 2 1/2 సంవత్సరాలు అమలుజరిపిన తరువాత వచ్చినందువల్ల ఇంకొకటి వస్తుంది. ఈ లోగా ఏదైనా జరిగివుంటే యిదివరకు జరిగిందికనుక దానిని ముట్టుకోడానికి వీలులేదనే అభిప్రాయం వస్తుంది రద్దుచేయడానికి గాని, మార్పు చేయడానికి గాని లేకపోతే యింకొకవిధంగా చేయడానికి గాని శాసనసభకు ఉన్న హక్కును రుది అటకాయించేసినది రెండు సంవత్సరములు మూడునెలలు. కనుక ఈ శాసనసభకు ఉన్న హక్కునే భగ్నపరచింది. ఈ విధంగా చేయడం మంత్రిగారిది తప్పు అని, ఈ సమస్యనూ privileges committeeకి పంపించాలని వారియొక్కసూచన.

శ్రీ వెన్నేటి విశ్వనాధం.— ఇందులో ఏమి చెప్తారని మంత్రిగారు మొట్టమొదలే ఆశ్చర్యపోతున్నారు. ఎందుచేతనంటే వారేమీ దీనిమీద పట్టించుకోలేదు వారిలాగ గోపాలకృష్ణయ్యగారు చెప్పినది కేవలం ప్రతిపక్షంలోనుంచి వచ్చినదనే ఉద్దేశ్యంతో మాత్రం మంత్రిగారు ఆలోచించవద్దు. ఇది Houseతో

సంబంధించినవది అని నేను మనవిచేస్తున్నాను. ఇందులోనే కాదు. శాసనసభ అంటే గౌరవం మనమే చేసుకోక పోయినట్లయితే పైవారు యింకా చేయలేదు. ఆఫీసరులు చేయలేదు, వారుచేయలేదు, వీరుచేయలేదు అని చెప్పుకుంటే ఏమి బాగుంటుంది. మంత్రులు మనము pass చేసినటువంటి శాసనాలలో ఉన్నదాని ప్రకారం యిక్కడ statement పెట్టాలి అన్నట్లయితే వారు పెట్టరు. ఇప్పుడే కాదు, మొన్న నవంబరు డిశంబరు నెలలలో జరిగింది తమకు జ్ఞాపకం ఉండవచ్చు. ఒకరోజు ఒక foolscap size paperనిండా ఉన్నాయి గవర్న్‌మెంటు ఆర్డర్సు పాతవిఅన్నీ సంవత్సరం, సంవత్సరన్నర అయిపోయినవికూడ ఒకరోజున తీసుకు వచ్చి పెట్టారు ఇదేమి న్యాయంగా లేదు. శాసనసభ అంటే గౌరవం కొంచెం మంత్రులుకూడ యివ్వాలి. ఆఫీసరులు యిచ్చినప్పుడే ప్రివిలేజ్ మోషన్ యివ్వవచ్చునా, మానివేయవచ్చునా అని ఆడగడం కాకుండా మంత్రులు ఈ విధంగా శాసన విరుద్ధంగా జాప్యం చేసినప్పుడు కూడాను, ఒకపర్యాయమైనా privileges committee లోకి పంపించినట్లయితే దానియొక్క మంచిచెడ్డ తెలుస్తుంది. మంత్రులు కొంతవరకు జాగ్రత్తగా ఉంటారని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం వారు దీనిని అడ్డనేకూడదు. వారు చెప్పవలసినదంతా privileges committee ముందు చెప్పవచ్చును. మేము చెప్పినదంతా తప్పు అనవచ్చు. Privileges committee ఆ అభిప్రాయానికి వచ్చినట్లయితే తరువాత ఏన్నడూకూడ ఈ ప్రశ్న లేవదీయము. వారుతోచినప్పుడు, పిలిచినప్పుడు House ముందు అలాంటి notifications వగైరా పెట్టవచ్చు. అందుచేత నేను మంత్రిగారిని . ముఖ్యంగా దీనికి అభ్యంతరమే చెప్పవద్దని కోరుతున్నాను. అభ్యంతరం చెప్పడంకూడ breach of privilegeని aggravate చేయడమవుతుందని మనవి చేస్తున్నాను.

డా. యం. యస్. లక్ష్మీనరసయ్య:— అధ్యక్షా, ఈ విషయమై గత డిసెంబర్‌లోనే నేను చెప్పాను. చాలా delay అయిందని నేను ఒప్పుకున్నాను. ఈ విధంగా delay అయినందుకు నేను చాలా చింతిస్తున్నాను. ఇకముందు యిలా జరుగకుండా చూస్తానని చెప్పాను. ఎందుకు delay జరిగిందో ఎంక్వయిరీ చేయడం కూడా జరిగింది. ఆసెక్షన్ సూపరింటెండెంటుగారు కొత్తగా రావడం వల్ల యీ delay జరిగినట్లుగా నాకురి పోర్టు వచ్చింది. అయినప్పటికీ నేను ఆర్డర్సు ఇచ్చాము, దీనికి సంబంధించినవారిపై action తీసుకోవలసిందిగా నేను యిప్పుడు సూచిస్తున్నాను. ఈ Houseను గాని, వావిలాల గోపాలకృష్ణయ్య వంటి వారినిగాని కించపరచాలనే వుద్దేశం లేదు. అందువలన దీనిని ప్రివిలేజస్ కమిటీకి పంపవద్దని కోరుమనవి చేస్తున్నాము.

Mr. Deputy Speaker:— I would ask hon. Sri Vavilala Gopalakrishnayya, in view of the explanation, whether he wants to withdraw.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మీరు regret అన్నారు కాబట్టి నేను withdraw చేసుకుంటున్నాను.

Mr. Deputy Speaker: So, the question is:

"That leave be granted to withdraw the Privilege Motion"

The motion was adopted.

Papers laid on the Table

G.O. Ms. No. 36 Panchayati Raj (Establishment V) dated 18-1-1964 made under Sub-Section (1) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act 1959.

Sri P.V. Narasimha Rao: (On Behalf of the Minister for Planning)

I beg to lay on the Table under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 a copy of G.O Ms. No. 36 Panchayati Raj (Establishment V) dated 18-1-1964 made under sub-section (1) of section 69 of the said Act and published in rules supplement to Part-VII of the Andhra Pradesh Gazette dated 13-2-1964.

Mr. Deputy Speaker: Papers laid on the Table.

Presentation of the Third Report of the Committee on Estimates on the Tirumala Tirupathi Devasthanams.

Sri T.V. Raghavulu: I beg to present the Report of the Committee on Estimates 1963-64 (Third Report) on the Tirumala Tirupati Devasthanams.

Mr. Deputr Speaker: Report presented.

Now we shall take up discussion on Demand No. VIII and IX.

Annual Financial Statement (Budget) for the Year 1964-65.

Voting of Demands for Grants

Demand No. VIII — State Legislature — Rs. 31,53,200/-

Demand No. IX — Heads of State, Ministers and Headquarters Staff - Rs. 2,77,11,000/-

శ్రీ వి. సుందరయ్య (గన్నవరం) — అధ్యక్షా, స్టేట్ లెజిస్లేచర్ ఇతర ప్రభుత్వశాఖల డిమాండ్లపై ఈ రోజున చర్చ జరుగుతున్నది. ఈ సమయంలో విషయాలగూర్చి broadగా నేను మరొక పర్యాయం ఈ శాసనసభ వేదికనుండి ముఖ్యమంత్రి, మంత్రివర్గం దృష్టికి తీసుకువస్తాను.

మొదటి విషయం శాసనసభయొక్క పని నిర్వహణలో ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి tableపై పెట్టవలసిన కాగితాలు రెండు మూడు యేళ్లు ఆలస్యంగా వస్తున్నాయి. ఇది శాసనసభను సీరియస్‌గా తీసుకోవడం లేదని యింతకుముందు రెండు నిముషాలక్రితమే ప్రస్తావించడం జరిగింది. ఆటువంటి విషయాలు మరికొన్ని ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఇప్పుడు ప్రశ్నలు యివ్వడం జరుగుతున్నది. మనరూల్సులో క్లియర్‌గా వుంది. లెజిస్లేచర్ ఆఫీసు నుండి నోటీసు యిచ్చినతర్వాత వారం రోజుల్లో ఆఫీసునుండి డిపార్టుమెంటుకు పోవాలని, వారు 21రోజులలోపల సమాచారం సేకరించాలని శాసనసభ కార్యాలయానికి పంపించాలని వున్నది కాని మనమీరోజున ఏమి చేస్తున్నాం? ఒకనెల కాదు, రెండుమూడు నెలలుకూడా జరుగుతున్నది ఇది శాసనసభ పని నిర్వహణ విషయంలో గౌరవించినట్లు లేదు. అలాగేకాల్ అటెన్షన్‌కు సంబంధించి నోటీసు యిచ్చినప్పుడు దానికి యిక్కడ మంత్రులుచెప్పే విషయాలు పూర్తిగా వాస్తవానికి విరుద్ధంగా ఉంటున్నాయి మాకు అనుభవంలో వున్న విషయాలపై నోటీసు యిచ్చినప్పుడు, దానికి పూర్తిగా విరుద్ధమైన రిపోర్టు వారికివస్తే అది సభయొక్క ప్రివిలేజ్ కొశ్చన్‌కూడా అవుతుంది. అటువంటప్పుడు ప్రభుత్వం మాడిపార్టుమెంట్ చెప్పిందే ఆఖరిమాట అనుకోకుండా దీనిని కొంత సీరియస్‌గా చూడవలసి వున్నది. అదేవిధంగా, యిదివరకు ప్రభుత్వం ఎకనామిక్ స్టాటిస్టిక్స్, క్రాప్ అండ్ సీజన్ రిపోర్టు, మొదలైనవన్ని సప్లయ్ చేసేవారు శాసనసభ అధ్యక్షుడు గాని, బిజినెస్ అడ్వయిజరీ కమిటీనిగాని, శాసనసభలోని వివిధపార్టీ నాయకులతోగాని సంప్రదించకుండా ఆ పుస్తకం సప్లయ్‌ని ఆపివేయడం జరిగింది ఆవిధంగా cut, చేసింది. M.L. As M Psకి మాత్రమే. మంత్రుల డిపార్టుమెంటులకు లేదు, ఎవరినీ సంప్రదించకుండా యీ విధంగా చేయడం ప్రభుత్వం శాసనసభనుగాని, శాసనసభ్యులను గాని ఆశ్చే గౌరవిస్తుందని అనుకోవడానికి వీల్లేదు ఇదికూడా చాలా సీరియస్ విషయం. ఇవి చాలా ముఖ్యమైన రిపోర్టులు. ఇవిలేకుండా కొన్ని చర్చలు జరగడానికి అవకాశం లేదు. అందువల్ల వెనువెంటనే వీటిని supply చేసేచర్యలుప్రభుత్వం తీసుకోవాలి. గత సంవత్సరం దాదాపు ఐదునెలలు ఆలస్యంగా అడ్మినిస్ట్రేషన్

రిపోర్టు యిచ్చారు. మా ప్రింటింగ్ ప్రెస్ అంతా గందరగోళం అయిపోయింది స్టేషనరీ డిపార్టుమెంటు హెడ్స్ ఇస్వాలు మామూలు ఖాతరు చెయ్యరు, అనిచెబితే అర్థమవుతుంది కాని ఈ సంవత్సరం అదికూడాలేదు. 62-63 అడ్మినిస్ట్రేషన్ రిపోర్టు మార్చిదాకా యివ్వకపోతే మేము వివిధ విషయాలపై చెప్పడానికి ఏమి ఆధారం ఉంటుంది. అంతేగాక శాసనసభ సక్రమంగా పని చెయ్యాలంటే ఒక రకంగా వివిధ డిపార్టుమెంటుల రైనందిన కార్యకలాపాలలోని లోపాలగురించి చర్చించాలంటే ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించిన శాసనసభ్యులతో కన్‌సీలియేషన్ కమిటీలను వెయ్యాలని గత 7,8 యేళ్లుగా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాం. పార్లమెంటులో ఆ ధంగా వున్నాయి తప్పకుండా చేస్తామని ప్రతి సంవత్సరం ప్రభుత్వం చెబుతుంది కాని యిప్పటివరకూ యీ విషయంలో చేసినదేమీ లేదు. ఈ కన్‌సీలియేషన్ కమిటీ ఫైనల్ నిర్ణయం చేసేది కాకపోవచ్చు. కాని ఆడిపార్టుమెంటు కార్యకలాపాలలోని లోటుపాట్లు పొరబాట్లగూర్చి సూచనలివ్వడానికి ఉపయోగపడుతుంది. అలాగే పైబిల్ వెల్‌ఫేర్ సంగతిచూడండి ఆక్కడ ప్లానింగుకమిటీ తరపున నలుగురు మెంబర్సు ఆవిషయం చర్చించినప్పుడు వైట్ వెల్‌ఫేర్ సెంటర్స్, మెటర్నటి సెంటర్స్, రెండవ ప్రణాళికతో యిచ్చాము. ఇప్పుడు వీటన్నిటికీ డబ్బు యివ్వటం మానివేశాము అన్నారు "ఎందుకు యివ్వడం మానివేశారు?" అంటే పొరబాటు అయింది అని వెంటనే దిద్దుకున్నారు. ఈ విధంగా కమిటీలవలన లాభంకలుగుతుంది 1961లో Industrial Financial corporation, Tribal corporation సక్రమంగాపనిచేయడంలేదని రెవిన్యూబోర్డు మెంబర్ ఆనంతరామన్ కమిటి రిపోర్టు వచ్చినది. నేటికీ ఆసూచనలు అమలు జరపలేదు నేటికీ ఆవశ్యకతవకలు జరుగుతునే ఉన్నాయి. ఆయనచేసిన విమర్శలుకూడా మాకు తెలియవు. పదే పదే ప్రభుత్వం అంతా సక్రమముగానే జరుగుతున్నది అని సమాధానం చెప్పడం తప్పమరేమీలేదు, మొన్న ఆరిపోర్టును శాసనసభలో పెట్టడం జరిగింది కన్‌సీలియేషన్ కమిటీలు ఏర్పాటుచేసి, అవి రెండుమూడు నెలలకు ఒకసారి కలుసుకుంటూవుంటే ప్రతి డిపార్టుమెంటుపై కొంత చెక్ వుంటుంది. పొరబాట్లు తగ్గడానికి వీలవుతుంది.

ఈ శాసనసభ సెక్రటేరియేట్‌ను officeలో భాగంగా కాకుండా, ప్రత్యేకంగా ఒక డిపార్టుమెంటుగా. స్పీకర్‌గారిక్రింద వుంచాలని చెప్పడం జరుగుతున్నది, ఇది పార్లమెంటులోని సాంప్రదాయం కూడా పదే పదే చెప్పినప్పటికీ అలాచేస్తామని నిరాకరిస్తున్నారు. సెక్రటేరియేట్ నుండి ఏజాబితా వెళ్ళినా ఆ GAD లో UDCయో, సూపరింటెండెంటో, అసిస్టెంటు సెక్రటరీదినిపై చోట్సు పెట్టే పరిస్థితి జరుగుతూనే వున్నది.

ఈ లెజిస్లేచర్ సెక్రటేరియట్‌ను G.A.D క్రింద ఒక భాగంగా వుంచడం దీనిని గౌరవించే పద్ధతికాదు. స్పీకర్‌గారు, ప్రభుత్వంకూడ ఆలోచించి దీనిని independent secretariatగా చేసి, తగిన వాక్కులు యిచ్చినప్పుడే బాగుంటుంది. ఢిల్లీలో ఈ విధంగా చేసారు. ఇది డెమొక్రసీలో ఒక important parliamentry principle ప్రభుత్వం లెజిస్లేచర్ సెక్రటేరియట్‌నూ administration క్రింద ఒక భాగం తప్ప అంతకంటె ఎక్కువకాదు అనే ధోరణి తీసుకుంటే ఆది శాసనసభను గౌరవించడంగాని, శాసనసభ privileges కాపాడడానికి లోడ్పడడము గాని అవుతుందని నేను అనుకోవడం లేదు. ఇక N.G.Os వేతనాల గురించి వుంది. ఏటేటా ఇది ఒక సమస్యక్రింద వస్తోంది 58లో pay committee వేశారు. దాని నిర్ణయాలు అంత సంతృప్తికరంగా లేవుకాబట్టి యింకొక sub-committee 59లో వేశారు. అదికూడ సంతృప్తిగా లేకపోతే 61లో D.A. అంటు వేతనంలో merge చేసి కొత్త pay scales క్రింద చేయడం జరిగింది. ఇప్పుడు anomalies ఉన్నాయని Two man committee వేస్తే, కొంత లం విచారించి కొన్ని anomalies తీసేశారు కొత్త anomalies కూడ కొన్ని వచ్చేటట్లు చేశారు. అయితే వారు anomalies అన్నీ తొలగించారా లేదా అనే వివరాలలోనికి నేనప్పుడు పోదలచుకోలేదు దీనికి debate 2రోజులు వుంటుందనుకుంటే 3గంటలకంటే ఎక్కువ లేనిపరిస్థితిలో నేను ఆ వివరాలలోనికి పోను. ఈనాడు N,G.Os .పరితంగా ధరలు పెరుగుతున్న ప్పుడు మేము మా పాత జీవితస్థాయిని కూడ నిలబెట్టుకోలేని పరిస్థితివుంది, అందు చేత మా pay scale revise చేయండి. ఏ పేరుతోచేసినా అభ్యంతరంలేదు పెరుగు తున్న ధరలకు అనుగుణంగా emolun ents పెంచాలి అనేది వారి main demand Anomalies ఎక్కడెక్కడున్నాయో-ఆ చిన్న వివరాలలోనికి నేనుపోను. అవి N.G.Os association ప్రభుత్వం చర్చిస్తూనే ఉంటారు ప్రభుత్వం దృష్టికి వేరే రావడానికి అవకాశం వుంది. ధరలు ఏ మోతాదులో పెరుగుతున్నాయో ఆ మోతాదులో కరువుభత్యం పెంచుతూ వుండాలి కరువుభత్యాన్ని cost of livingతో ముడిపెట్టి ఇన్ని పాయింట్స్ పెరిగితే యిన్ని రూపాయలు D.Aలో కలిపి యివ్వాలి అనేది వారి main demandగా నేనుతీసుకుంటున్నాను. మిగిలిన scales విషయం అట్లా వుంచి యీ principle ప్రభుత్వం అంగీకరించి అమలు జరుపుతుందా అని నేను గట్టిగా అడుగుతున్నాను. ధరలు విపరీతంగా పెరిగి పోతుంటే ప్రభుత్వం ఏమి చర్యతీసుకోకుండా అప్పటికప్పుడు కళ్లు తుడవడానికి 45 రూపాయలు చెండుయేండ్లకొకసారి పెంచినా ఈ సమస్య పరిష్కారంకాదు ధరలు control చేస్తామని చెప్పడం తప్ప ఆచరణలో జరగనప్పుడు cost of

living ప్రకారం చేయవలసి వుంటుంది. Generalగా ఒక్కొక్క డిపార్టుమెంటులో ప్రభుత్వం తీసుకొన్న అనేక విషయాల గురించి చర్చించడం జరిగింది నేను కొన్ని ప్రధానాంశాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ఆనాడు రెవిన్యూమంత్రి నూకల రామచంద్రారెడ్డిగారు ప్రభుత్వ భూమిని ఆఫీసర్లు యిళ్లు కట్టుకోడానికి చౌక ధరలకు ఇచ్చారని ప్రజల్లో విమర్శవస్తే, "అది సరైనదికాదు పక్షపాతంతో చేయలేదు"అని ఒక statement యిచ్చారు. ఆస్టేటుమెంటులో చాల దారుణమైన వాస్తవంఅంతా మంత్రిగారు చెప్పారు. అంతవరకు వారినభినందిస్తున్నాను ఇది రోజురోజుకూ develop అవుతున్ననగరం ఈనెబత్‌వహాడ్ tank-bund–హుసేన్ సాగర్, చుట్టుప్రక్కలవున్న భూములు సొంతభూములేనని మేడలుకట్టుకొంటున్న వారున్నారు చిన్నచిన్న గుడిసెలు వేసుకున్నవారి సంగతికాదు రికార్డు వున్నా, లేకపోయినా ధనవంతులు, పెద్దపెద్ద ఉద్యోగస్థులు భవనాలు వేసుకొన్నారు. వారి పాకు ఎక్కడ ఉంటుందో సర్వే చేస్తున్నాము, పాతరికార్డులేదు అంటున్నారు ఈ లోపల ఆక్రమించుకునేవారు ఆక్రమించుకొంటున్నారు దీనినాపడానికి ప్రభుత్వం ఏమిచేస్తోందంటే సర్వేతప్ప ఇంకేమీలేదు ప్రభుత్వ. భూమి అని రికార్డులో వున్నటువంటిది–ఈ అసెంబ్లీ కేంద్రంగా తీసుకుంటే 5మైళ్లు వుందా, ఆరుమైళ్లు వుందా అనే సమస్యకాదు ఇండ్ల సౌకర్యం ప్రజానీకానికి తక్కువగా వుందికాబట్టి, 5–6మైళ్ళ దూరం ప్రజలు పోకుండా city developmentకు అవకాశం లేదుకాబట్టి, ముందుకు వచ్చేవారికి మంత్రులు, మాజీ మంత్రులు, హైకోర్టు జడ్జీలు, మాజీ హైకోర్టు జడ్జీలు, ఉద్యోగస్థులు–వీరంతా co-operatives పెట్టుకుంటే encourage చేయడానికి ఎకరం 200రూపాయల చొప్పున ఇచ్చాము ప్రతిపక్ష పార్టీ నాయకులను పిలిచాము, శాసన సభ్యుల దరికీ భాగం తీసుకోమని ఆహ్వానాలు పంపించాము అంటే ఇది చాల దారుణమైనపని అవిమాత్రం చెప్పక తప్పదు. ఇది ప్రభుత్వం వ్యవహరించవలసిన విధానంకాదు అవి నేమ చెప్పవలసి ఉంటుంది ఈనాడా vacant site అయినా, పదిమైళ్ళ దూరంలో వున్నా ఎకరం యీనాడు 200రూపాయలు కావచ్చు. 10 ఏండ్లు పోతే అదే 2లక్షలయే పరిస్థితి కూడ వుంది ఈనాడు ధర 200రూపాయలు వుందికాబట్టి, కాళీగావున్నది కాబట్టి–ఉద్యోగస్థులకు మంత్రులకు మాజీమంత్రులకు, హైకోర్టు జడ్జీలకు ఇస్తాం అంటే బీదప్రజల పంగతి అట్లా వుంచి, ప్రభుత్వ assetsను కొంతమంది వ్యక్తులకు నామమాత్రపు ధరకు ఇచ్చేయడం తప్ప మరొకటికాదు Capital వున్న యీ developing city లో పేదప్రజల నభివృద్ధి చేయడానికి చేయాలిగాని, డబ్బున్నవారికే ఈనాడు మార్కెటుధరకు యిచ్చారు అంటే అవి వారిని favour చేయడంతప్ప మరొకటికాదు. ప్రభుత్వం కాళీస్థలాలు aequire చేసి future

development కోసం public purpose కు, housing, development కోసం చేయవలసి వుంటుంది కాని individuals కు నామమాత్రం ధరకు యిస్తాము, 4, 5 ఏండ్లు వుంచుకొని ఎకరం యిచ్చాడు 200/—రు.లు వున్న దానిని 20 వేలకు అమ్ముకోండి అనే పద్ధతిలో యివ్వడం ఉంతవ్యంకాదు. ఇది corrupt పద్ధతి అని చెప్పవలసి వుంటుంది. ఫేవరిటిజానికి దారితీసే పద్ధతి అని చెప్పవలసి వుంటుంది. నిష్పక్షపాతంగా డబ్బున్న వారందరికీ యిచ్చామంటే డబ్బులేని వారి సంగతిఏమిటి? Housing Board వున్నా సంవత్సరానికి 400—500 కంటే ఎక్కువ యిళ్ళు కట్టలేని స్థితిలోవుంది. ఒక్కగదికూడ లేకుండా తల దాచుకోడానికి వీలులేక ఎక్కడపడితే అక్కడ నివసిస్తున్న వారికోసం కాకుండా ప్రభుత్వభూములు యిలా విధంగా యివ్వడం న్యాయంకాదు. పెద్ద పెద్ద ఆఫీసరులకు, డబ్బున్నవారికీ చౌక ధరకు యిచ్చినది కాస్సులుచేసి ప్రభుత్వమే colonies క్రిందకట్టి వేదవారికీ, చిన్న వారికీ యివ్వాలి. లఖాధికారులు, కోటీశ్వరులు దబ్బు పెట్టి ప్రయివేటు భూములు కొనుక్కోగలరు. Reorganisaion of Districts వాటిగురించి కాదు. తెలుగు పరిపాలనా భాషగా తేవడానికి యీ ప్రభుత్వానికి ఎన్ని ఏండ్లు పడుతుంది? Typewriters తెలుగులో లేవంటారు పదకోశాలు లేవంటారు మా దగ్గర యింకా తెలుగురాని ఉద్యోగస్తులున్నారు కాబట్టి అమలుచేయలేం అంటారు. ఈ రీతిగా సంవత్సరాలకొలదీ గడచిపోతే ఆంధ్రప్రదేశ్‌లో కొంతమంది ఉద్యోగస్థులు, మంత్రులు తెలిసీతెలుగు గలవారు పెత్తనం చేస్తూ తెలుగు భాష అవసరం లేదు అనుకుంటే.... Hindi అయినా చేసుకోవచ్చు, ఇంగ్లీషు అయినా చేసుకోవచ్చు, గ్రీకు భాష అయినా చేసుకోవచ్చు. కాని ప్రజానీకం యిది మన పరిపాలన, మన ప్రభుత్వం, మన పార్లమెంటు అనుకునేవిధంగా చేయాలంటే మాతృ భాషలో పరిపాలన జరిగినప్పుడే సాధ్యం అవుతుంది. కాని ప్రభుత్వం దానిని పెడ త్రోవలో పెట్టుతోంది తెలుగు official language గా అమలుచేయడానికి ఎన్ని సంవత్సరాలు పట్టినా అసలు మనం చట్టాలుకూడ చేయలేదు చుట్టుప్రక్కల రాష్ట్రాలతో చాలా చేసినా మనం మాత్రం చేట్టంకూడా చేయలేదు అమలుచేయలేక పోయినప్పుడు, చట్టాలుచేస్తే ప్రయోజనం ఏమిటి అని మంత్రిగారడవచ్చు. అమలు ఆ వైపుకే మొదలుపెట్టు. పరిపాలనలో తెలుగుభాష ప్రవేశపెట్టడంలో జాగుచేస్తే... 10 సంవత్సరాలు పట్టుతుందో 20 ఏండ్లు పట్టుతుందో 10వేల typewriters కావాలంటే 1000 మాత్రమే ఉన్నాయి, ప్రయత్నం చేస్తున్నాము, తరువాత చూచుకోవచ్చు అంటేమాత్రం తెలుగును పరిపాలనా భాషక్రింద రాకుండా పోవడం ఖాయం. ఈ తోపేల ప్రభుత్వం తెలుగును పరిపాలనా భాషగా చేయడంలో ఉద్యోగాలకై చదువుకునేవారు ప్రభుత్వ వ్యవహారాలతో సంబంధం ఉన్నవాళ్ళు తెలుగులో

చదువుకుంటే ఉద్యోగాలు వచ్చే అవకాశం లేదుకాబట్టి ఇంగ్లీషులోనే చదువు సాగిస్తున్నారు. యూనివర్శిటీలు తెలుగును బోధనాభాషగా పెట్టడానికి విరాకరిస్తున్నాయి కేంద్రమాత్రం రాష్ట్రభాషకు ఏమిగతి పట్టినా, ఇంగ్లీషుస్థానే హిందీని యూనివర్శిటీలో బోధనాభాషగా వివిధ రాష్ట్రాలమధ్య link భాష అనేపేరుతో రాష్ట్రాలను హిందీమయం చేయాలని గత రెండువందల ఏండ్లుగా ఇంగ్లీషు చదువుకున్న కొద్దిమంది ఉద్యోగులను elite ను తయారుచేసి ప్రజల సంగతి పట్టించుకోకుండా ఇంగ్లీషు నేర్చుకున్న కేడర్ ను ఏవిధంగా తయారుచేసారో అట్లాగే భారతదేశానికి link భాష అనేపేరుతో భారతదేశం ఐక్యత అనేపేరుతో హిందీని ఇంగ్లీషు స్థానానికి తేవడానికి పూనుకుంటోంది. హిందీకోసమై కొన్ని కోట్లు ఖర్చుచేస్తున్నారుకాని ఇతర రాష్ట్రభాషకు డబ్బులేకుండా పోతున్నది. ఇది అసంభవం అని నేను అనను కేంద్ర ఉద్యోగులు, రాష్ట్రఉద్యోగులు హిందీ నేర్చుకోవాలని చెప్పవచ్చును. యూనివర్శిటీలలో హిందీ సాగించవచ్చును ఇంగ్లీషుతో ఇన్నాళ్ళు సాగించగాలేనిది హిందీతో అసంభవమని నేను అనను. కాని అట్లాచేస్తే సామాన్యప్రజాపీకాన్ని పరిపాలనా వ్యవహారాలలోను విద్యా వ్యవహారాలలోను భాగస్వాములుచేసి అభివృద్ధి సాధించడానికి ఇది తోడ్పడుతుందా అంటే తోడ్పడదు. ఇంగ్లీషును తొలగించేబదులు హిందీభాషను వెంటేసుకుని భారతదేశం ఐక్యతపేరుతో రుద్దడానికి చూస్తున్నారు. ఇది భారతదేశం ఐక్యతకు దారితీయదు. ఈ రోజునఉన్న ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికే దారితీస్తుందితప్ప మరొకటికాదు. మీ భాషను వదలుకుని ఇంగ్లీషులోనే సర్వ వ్యవహారాలు చేసుకుంటామనే ప్రయత్నంచేస్తే అది నెరవేరే సమస్యకాదు. హిందీని మన ప్రభుత్వం గ్రుడ్డితనంగా ఎందుకు అవలంబిస్తున్నదో తెలియదు. ఆంధ్రప్రదేశ్ లో బంట్రోతు నుంచి ప్రభుత్వోద్యోగులందరు హిందీపెట్టును మూడు సంవత్సరాలలో ప్యాసై తే తప్ప increments ఇవ్వము అనే ఆర్డరుఉంది గత సంవత్సరంకూడ అనేకమంది చెప్పారు. అసలు మనరాష్ట్రంలో ఆరకంగా హిందీ నేర్చుకోవాలని నిర్బంధంచేయవలసిన అవసరంలేదు చిన్నఉద్యోగులకు అసలే అవసరంలేదు. మన రాష్ట్రంనుంచి ఇతర రాష్ట్రాలకు ఉద్యోగాలకై పోయేవారు హిందీ సెకండు లాంగ్వేజిగా నేర్చుకుంటే నేర్చుకోవచ్చును. కేంద్ర ఆఫీసులైన పోస్టు ఆఫీసులు, income tax ఆఫీసులువంటి చోట్లకూడా గుమాస్తా ఉద్యోగాలు చేసేవారు ఎందుకు హిందీ నేర్చుకోవాలో తెలియదు. ఇక్కడ హిందీలో వ్యవహారాలు జరగడంలేదు. హిందీలో నూటికి 15 మార్కులు వస్తేనే S. S. L. C. లో ప్యాస్ చేస్తామని అంటున్నారు. నిజానికి 15 మార్కులువచ్చే హిందీ హిందీయేకాదు. ప్యాస్ కాలేదని qualified కాకుండా చెప్పడానికి ఉపయోగపడుతుంది తప్ప మరొకటికాదు. హిందీమీద వ్యామో

రేకత లేకుండా ఒక ప్రాంతం భాష మరొక ప్రాంతంవారు నేర్చుకోవాలి, link భాషగా ఉంటుందని అనుకునేవారు కూడా ఉద్యోగాలకు చదువుకు పరిపాలనకు అన్నింటికి అడ్డంకి అయిపోయిందనే అభిప్రాయం కలుగుతోంది. హిందీ వేదుకున్న వేదాంతులే వెత్తనంచేసే పరిస్థితి వచ్చినట్లయితే అది ఐక్యతకు దారితీయదు, లేనిపోని గొడవలకు మాత్రమే దారితీస్తుందని చెప్పవలసి ఉంటుంది. ఈ పరిస్థితి ఎంతదూరం పోయిందంటే U P. S. C, వారు ఇకముందు హిందీలో పరీక్షలు చేస్తాము అంటున్నారు. మోడరేషన్ చేస్తాము, అదిచేస్తాము, ఇదిచేస్తాం అంటున్నాము మోడరేషన్ అనేది అర్థంలేనిమాట హిందీ పెట్టాలంటే ప్రతి రాష్ట్రానికి central services లో కోటా ఇవ్వండి, ఆ యా భాషలలో పాస్ చేసుకుంటారు. హిందీలో పరీక్షలుచేస్తాం, చట్టాలు చేస్తాం, సుప్రీంకోర్టు, హైకోర్టులను హిందీలో నడుపుతామంటే మాత్రం భారతదేశాన్ని డెమాక్రటిక్ పద్ధతిలో నడిపే విధానం కాదు. ఇంగ్లీషువారు ఇంగ్లీషుభాష ద్వారా నడిపిన రీతిగానే హిందీతో నడుపుదామనుకుంటే ఆ ప్రయత్నం విఫలం అవుతుంది; దేశంలో నానాగొడవలకు దారితీస్తుంది రాష్ట్ర స్వపరిపాలన అనేది రాజ్యాంగంలో కూడా చాలా కొద్దిగా ఇచ్చారు ఇదివరకు I A. S, I. P. S. రెండే కేంద్రసర్వీసులుండేవి. వారిపై ఏ డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవాలన్నా కేంద్రప్రభుత్వానికి refer చేయాలి, U. P. S. C. రికమెండేషన్ కావాలి. ఈరోజు ఆరెండు సర్వీసులతోనే ఆగలేదు. ఇంజనీరింగ్ సర్వీసెస్ కేంద్రం చేసారు. అగ్రికల్చర్, ఎడ్యుకేషన్ సర్వీసెస్ కూడా చేయబోతున్నారు. ఇన్ని All India services చేస్తున్నారంటే efficiency కోసం, ఎక్కువ తెలివితేటలకోసం చేస్తున్నారని నేను అనుకోవడంలేదు. రాష్ట్ర స్వపరిపాలన నాశనం చేయడానికే కేంద్రం నేతులలో పెట్టుకుంటోంది తప్ప మరొకటి కాదు ఉద్యోగులు కేంద్ర సర్వీసెస్ ఉంటే మంచిదేకదా, ఎందుకు చేయకూడదు అంటారు. జీతాలలో తేడా ఉందికాబట్టి అట్లా అంటారు. ఆ వ్యత్యాసం తీసివేయండి. ఒక ఇంజనీరు కేంద్రంలో ఉన్నా ఇక్కడ ఉన్నా ఒకే జీతం ఉండాలి. I. A. S. అని చెప్పుకుని ఆ మూడు అక్షరాలు ఉన్నంతమాత్రంచేత నొప్పువారు అని నేను అనుకోవడంలేదు. కేంద్రానికి డబ్బు ఉందికాబట్టి ఎక్కువ జీతాలు ఇస్తున్నారు. ఆ డబ్బును సక్రమంగా పంచి ఉద్యోగికి ఒక skill వుంటే ఢిల్లీలో ఇచ్చేజీతమే ఇక్కడకూడా ఇస్తారు, అందుకు ఆభ్యంతరంలేదు. అంతేకాని జీతం వస్తుందికాబట్టి all India services అంటే సరియైన పద్ధతికాదు. ఇక్కడ మున్సిపల్ ఇంజనీర్ చేసిన ప్రాజెక్టులను అక్కడ వాటర్ వర్క్స్ ఇంజనీర్లో I.A.S. ఉద్యోగాలకోట్టాపోటీపెట్టుకుంటే ఢిల్లీలోనివారు ఆకాశంనుంచి ఊడిపడ్డారని కాని . IA. S, I. P. S. వారికి ప్రత్యేకమైన తెలివితేటలున్నాయనికాని నేను అంగీక

రించడంలేదు. మనరాష్ట్రి స్వపరిపాలన నాశనం చేయడానికి కేంద్రంలో అన్నీ కేంద్రీకరించుకోడానికి చేస్తున్నపని తప్ప మరొకటికాదు. ఏ సర్వీస్ వారైనా ఢిల్లీలో ఇచ్చే జీతాలే ఇవ్వండి. దానికంతకు డబ్బు కేంద్రప్రభుత్వం ఇవ్వాలి. ఎక్కువ డబ్బు ఇస్తున్నాము కాబట్టి ప్రత్యేకమైన నిబ్బందితో అన్ని రాష్ట్రాలమీద పెత్తనం చేస్తామంటే అది ప్రజాతంత్ర పరిపాలనకాదు. నిరంకుశ ప్రభుత్వానికే దారితీస్తుంది తప్ప మరొకటికాదు అధికారం ఢిల్లీలో కేంద్రీకరించుకుంటే రాష్ట్రాలు సక్రమంగా పరిపాలన చేసుకుంటాయి, అభివృద్ధిచెందుతాయి అనుకోవడం కల్ల. స్వరాజ్యంవచ్చి 15 సంవత్సరాలైనది. అదేపద్ధతి సాగుతూంటే ఎక్కడకు వెడుతున్నామో తెలియని ప్రమాదకరమైన ధోరణి అని చెబుతున్నాను. మిగతా పరిశ్రమల విషయం తీసుకుందాము. బేగంపేటలో ఏరోప్లేన్స్ రిపేర్సుకోసం దక్కన్ ఏర్ వేస్ పెట్టిన పరిశ్రమ ఉంది దానిని బెంగుళూరుకు తీసుకుపోవాలని అనుకున్నారు అంగులో అయిదారు వందలమంది పనిచేస్తున్నారు. మార్చడానికి వీలులేదని రాష్ట్రిప్రభుత్వం వ్యతిరేకించింది రెండు మూడు సంవత్సరాలు పని చేసిన తరువాత ఇక్కడనుంచి వెళ్ళిన మంత్రిగారు మొహిద్దీన్ గారు ఇక్కడే ఉండాలని అన్నారు. నిన్న పత్రికలలో ఏమి వచ్చింది—ఇక్కడ ఉన్న 280 మంది ఉద్యోగులను బొంబాయికి transfer చేయడం, వారికి కావలసిన జీతాలు ఇచ్చామని ఉంది ఇక్కడ రిపేర్సు సక్రమంగా వినియోగించుకోడానికి కావలసిన ఏర్పాట్లు చేయకుండా ఇక్కడ ఉద్యోగులను బొంబాయికి కొట్టే పరిస్థితి సరియైన విధానంకాదు. మింట్ కుకూడా ఇదే పరిస్థితి ఉంది. వాళిక్, కలకత్తా మింటులు ఉన్నాయి నైజాం ప్రభుత్వంక్రింద హైదరాబాదులో ఒక మింటు ఉంటూ వచ్చింది. కోలార్ లో ఒక modern mint పెట్టబోతున్నాము కాబట్టి ఇక్కడిది పాత machinery కాబట్టి క్రమంగా దీనిని ఎత్తివేస్తామని అంటున్నారు. అక్కడ ఉద్యోగాలు కావాలంటే వేరేపెట్టండి కేంద్రప్రభుత్వం మూడవ మింటు పెట్టవలచుకున్నట్లయితే దానినే అభివృద్ధిచేసి modern machinery గా చేయవచ్చు దానిని తీసివేసి కోలారులో పెడతాము, ఇక్కడవుండే అయిదువందల ఉద్యోగులకు అక్కడే ఇస్తాము అనడం ప్రతి చిన్న విషయంలోను కేంద్రప్రభుత్వం రాష్ట్రి ప్రభుత్వాలను ఖాతరు చేయకుండా ఇష్టం వచ్చినట్లు చేసుకోడం తప్ప మరొకటికాదు. యూనివర్సిటీల గురించి ఎడ్యుకేషన్ డిమాండు సందర్భంలో చెప్పాను. మరొక పర్యాయం ప్రభుత్వంవృష్టికి తెస్తూవున్నాను వచ్చే సెషన్ లో ఒక amending bill తేవాలని కోరుతున్నాను. ఈ తొలుత సెషనులో మన్న వారు సక్రమంగా చేస్తున్నారా లేదా అనే విషయంలోకి నేను పోదలచుకోలేదు.

Mandatory గా సెనేటు సంవత్సరానికి మూడు పర్యాయాలు ఖచ్చితంగా కలుసుకోవాలి, మూడురోజులు తక్కువ కాకుండా వారంరోజులవరకు కూడా meet కావాలి అని ప్రొవైస్తేతప్ప లాభంలేదు. అక్కడ వైస్‌ఛాన్సలర్లు ఆకాశంలో ఉన్నారో, ఎక్కడ వున్నారోకాని ఈ ప్రపంచంలో మాత్రంలేరు అక్కడ నుంచి దిగివచ్చి ప్రపంచంలో నిలబడాలంటే సెనేటు డెమాక్రెటిక్‌గా function చేయడానికి సంవత్సరానికి మూడుసార్లయినా సమావేశమై వారంరోజులైనా కూర్చోవాలని mandate ఇవ్వాలి.

ఇక్కడనుంచి ఎన్నుకోబడిన శాసనసభ్యులంతా కేవలం సెనేటు మెంబర్సే కాకుండా automatic గా సిండికేటు మెంబర్సుగా అయేటట్లు చేయవలసి ఉంటుంది. వారికి సిండికేటుమీద ఏలాంటి కంట్రోలులేదు. ప్రభుత్వం తరపున Ex-officio గా ప్రభుత్వోద్యోగులు సిండికేటులో ఉన్నవారందరినీ తీసివేయాలి ఎందుకంటే వారికి అక్కడికి వెళ్ళే టైములేదు వెళతారు, కూర్చుంటారు. వైస్‌ఛాన్సలరు ఏమిచెప్తే దానికి తల ఊపడం జరుగుతోంది. సిండికేటు నిర్ణయం గురించి వాస్తవంగా ఆలోచించుకోకపోయినా భాగస్వాములు కాబట్టి సొంత అభిప్రాయాలు మాట్లాడకుండా ఊరుకుంటున్నారు. బయట ఉంటే సమస్య వచ్చినప్పుడు నిష్పక్షపాతంగా వాస్తవంగా ఆలోచించడానికి ఆఫీసర్లకు వీలవుతుంది. లోపల ఉండడంవల్ల ఆఫీసర్లు discredit అయి యూనివర్శిటీ బాగుపడకుండా పోయేదానికి కారణం అవుతుంది అందుచేత మార్పులు చేయాలి. తరువాత ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలరు తిరుపతి యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ల పోస్టులను త్వరలో భర్తీచేయవలసి వస్తుంది. సెలెక్షన్ కమిటీ, ఛాన్సలర్ వేసే కమిటీలో ఉన్నాయనుకోండి. కాని ఈరోజు యూనివర్శిటీ ఆక్టు ప్రకారం Vice chancellor is all in all. అయన చేసేదానికి ఏమీలేదు. జోక్యం చేసుకుంటే ఆటోనమీ పోతుందంటారు. వారికి కావలసివస్తే ఆటోనమీ లేదు, ఏమయినా చేసుకోవచ్చు, ఈ పద్ధతిలో మన యూనివర్శిటీ నిజంగా academic freedom ను విద్యార్థుల శ్రేయస్సును డెవలప్ చేయాలంటే వైస్‌ఛాన్సలర్‌ను జాగ్రత్తగా చూడాలి. ఆయన పనిని చెక్‌ప్ చేయడానికి ప్రొఫెసర్సు చూస్తారనే మాటలున్నాయి. లేకపోతే గవర్నమెంటు ఉద్యోగస్థులు చేస్తారంటే కష్టం. దానికోసం శాసనసభలోనే చేయవలసి ఉంటుంది. రోజురోజు మార్పుకోసం అలాకాకుండా చేయాలని నేను కోరుకుంటున్నాను. తరువాత పంచాయతి, పంచాయతి సమితులు, జిల్లాపరిషత్తులు వచ్చినప్పుడు వాటిని ప్రత్యేకంచి చర్చచేశాము. పంచాయతి ఆక్టుప్రకారం పంచాయతీని reconstitute చేయాలి, చేయకుండా 15 నెలలున్నాయి. Re-constitute

చేసేటప్పుడు 4 వేలు పెరిగిపోయాయి. దానిలో అవకతవకలు చాలా ఉన్నాయి. వాటిని మరమ్మత్తు చేయాలంటే అయిదారు నెలలు పట్టేట్లుగా ఉంది ఎన్నికలు mid-term లో పెట్టుకున్నాం కాబట్టి జరిపితీరవలసినదే అందుచేత పాత పంచాయతీలలో చేస్తాం అంటేమాత్రం న్యాయంకాదు. తెలంగాణాలో దూరదూరంగా ఉన్న వాటిని merge చేశారని చాలమంది శాసనసభ్యులు చెప్పారు అందుచేత జూన్ కాకపోతే నవంబరులో చేయండి కాని పంచాయతి ఆక్టుచేసి మూడు సంవత్సరాలనుంచి చర్చించి క్రొత్త ఆక్టుప్రకారం పంచాయతీలను regroup చేస్తామని ఈరోజున ఇబ్బందులున్నాయని పాతవాటికి ఎన్నికలు జరపడం సరియైనది కాదు. ఎన్నికలను వాయిదా వేయండి. పంచాయితీ సమితిని పునర్నిర్మాణం చేయాలనుకున్నాం. చిన్నవాటిని పెద్దవి చేయాలని ఎందుచేతనంటే ఖర్చు తగ్గించాలని దానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాం కాని, దాని స్వరూపం మాకు తెలియదు. ఏ బ్లాక్సు ఏరకంగా చేస్తారో, ఏ గ్రామం ఏ పంచాయతీ సమితిలో ఉంటుందో దానిగురించి తీవ్రమయిన భేదాభిప్రాయాలున్నాయి అది జూన్ జులైలలో చేసుకుందాం, పాత పంచాయతీలలో ఎన్నికలు జరిపి పాత పంచాయతీలను క్రొత్తగా ఎన్నుకున్న ఆధ్యక్షులతో పంచాయతి సమితి తగ్గించి వారందరితో ఎన్నుకుంటాం అనే పందక్కింద్లో లేవిపోవి గందరగోళం వచ్చి, మరొక అయిదు సంవత్సరాలపాటు పంచాయతీ ఎన్నికలు ఉండవు. ఆ పంచాయతీ సమితులలోకి ఎన్నుకుంటేకాని పరిస్థితి ఉంటుంది దానిని సీరియస్‌గా ఆలోచించి రేపు వచ్చే బూలైలో వరియైన పద్ధతిలో వచ్చేదానికోసం చేసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికలను ఏప్రిలు మే లలలో జరిపిస్తాం అన్నాంకదా అని బలవంతంగా మనుకుంటే అది చాలా గందరగోళానికి దారితీస్తుంది. ఎన్నికలను నవంబరుదాకా వాయిదా వేయాలి. పంచాయతీ సమితులను re-constitute చేయాలి అప్పుడు క్రమంగా ఎన్నికలు జరపాలి. నాలుగుమాసాలలో ఎన్నికలు వాయిదా వేసేవిధంగా ఆర్డినెన్సు ఫరవాలేదు. లేకపోతే అయిదు సంవత్సరాలవరకు పంచాయతీలు ఇట్లాగే ఉంటాయి పంచాయతీ సమితులను యిష్టంవచ్చినట్లు చేసుకోవలసి వస్తుంది. అది ప్రజాతంత్రాన్ని ముందుకు తీసుకొనిపోయేదానికి ఉపయోగపడదు. జైళ్ళసంగతి చెప్పాలి. తెలంగాణాలో జైళ్ళలోచేసిన జైళ్ళకు ఉన్న సౌకర్యం ఆంధ్రజిల్లాలోని జైళ్ళకు లేదు తండిలోగాని మిగతా విషయాలలోగాని Memoranda యిస్తున్నాము. మంత్రిగారు సానుభూతితో ఆలోచిస్తామన్నారు. ఇంతవరకు ఏమీ చేయలేదు రెండు మూడు లక్షలు అదనంగా ఖర్చుపెట్టి తెలంగాణా జైళ్ళలో ఉన్న సౌకర్యాలను ఆంధ్రజైళ్ళకు ఎక్కడకు విస్తరింపచేయవచ్చునో ఆలోచించి

నుంచి మమ్మలను హైదరాబాదు జైళ్ళకు మార్చండి అని రోజు పిటీషన్లు వస్తున్నాయి రెండు మూడు లక్షలు ఖర్చుపెట్టి ఆహారవిషయంలో సౌకర్యాలు కలిగించి జైళ్ళలో ఉన్నవారికి ఆ మాత్రంకూడా పరిస్థితులు బాగుచేయకపోవడం సరి అయినదికాదు ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో సత్యాగ్రహం జరుగుతున్నది. బంజరు భూముల పథకం గురించి అదనపు శిస్తు చట్టంద్వారా విధించినపన్ను భారంగా ఉందికాబట్టి రద్దుచేయండి లేకపోతే కనీసం న్యాయమైన స్థాయికి తగ్గించి రైతాంగానికి తేలిక చేయవలసినదని మంత్రిగారితో కార్యాచరణ సమితి తరఫున చర్చించాము బంజరు భూముల విషయంలో కొంతవరకు లిబరలుగా ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ పన్ను విషయంలో మొండిగా ఆలోచిస్తున్నట్లు అభిప్రాయం కలుగుతోంది. ఇది ఎట్లా అనేస్థితిలో ఉన్నాం కాని మార్చి 26 వ తారీఖున Deccan Chronicle పత్రికా విలేఖరితో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు సత్యాగ్రహం ఆపుచేయాలని చెప్పారు నా దగ్గర press cutting (Deccan Chronicle) ఉంది అనుకోండి గవర్నమెంటు దగ్గరనుంచి information, డాక్యుమెంటుగాని ప్రెస్సు రిలీజుగాని మాకు రాలేదు కాబట్టి ఎంతవరకు authoritative గా తీసుకోవాలో తెలియడంలేదు Deccan chronicle లో వచ్చినదానిని బట్టి ప్రభుత్వంతో చర్చించినదానికంటె బంజరుభూముల విషయంలో మరింత ఉదారంగా ఆలోచిస్తారని స్పష్టంగా కనబడుతోంది భూమి శిస్తుగురించి బొత్తిగా కదలక పోయినా ఈ రిపోర్టు కరెక్టయితే ఇంకా 4 కోట్ల 80 లక్షలని అంటున్నప్పటికీ కొంచెం సానుభూతితో చూచే ధోరణి కనబడుతోంది. అందుచేత నేను ముఖ్యమంత్రిగారిని ఈ స్టేటుమెంటు కరక్టా అని ఈ శాసనసభా వేదికనుండి అడుగుతున్నాను. మాకు సంతృప్తికరంగా ఏమీ లేవనుకోండి బంజరుభూముల విషయంలో సంతృప్తికరంగా ఉన్నా పన్నుల విషయంలో మునపటికంటె కొంచెం లిబరలుగా ఉందేమో, అదయినా correct ఏమో తెలుసుకోదలచుకున్నాను. అందుచేత Deccan Chronicle మార్చి 22 తేదీ కటింగు పంపమంటే పంపుతాను. దాని సారాంశం ఇది .

The Chief Minister, talking to the newsmen to-day pointed out that while the total withdrawal of the Additional Assessment Act as demanded by the Opposition was out of the question, the Government was anxious to remove the hardships caused to the ryots due to the mis-interpretation of the provisions of the Act.

ఇదే misinterpretation of the Act అనేది వేరేసంగతి.

The Government had already appointed a Committee with the First Member of the Board of Revenue and the Chief Engineer, Irrigation to review the categorisation of the various sources of irrigation for purposes of additional assessment.

Categorisationమార్చమని కావచ్చు. ఇక్కడ categorization లో పొరపాట్లు ఏమయినా జరిగాయా? మొత్తం Act అంతా change చేయకపోయినా క్రిందటి సారి 5 వేలనుంచి వచ్చేదానిని 30 వేలలో చేర్చడం సరియైనదికాదని ఉదాహరణలు చెప్పాము. అవన్నీ కూడా తిరిగి ఆలోచించండి Categorisation సరిగా ఉన్నాయో లేవో పరిశీలించండి అని ఆరకంగా చూసినప్పుడు తీవ్రంగా భారం ఉంచే మా దృష్టికి తీసుకురండి అని term of reference అయితే— భారం తగ్గడానికి categorisation పరిశీలించడం ఎంతవరకు తోడ్పడుతుందని విచారించవలసిందని అడిగినప్పుడు అది నిజంగా చాలా ఆహ్వానించవలసిన విషయం ఇది ఉందా లేదా అనే విషయం మంత్రిగారు చెప్పాలి.

The report of the Committee was expected shortly. In addition to the report of the Committee the Chief Minister was prepared to sit along with the Opposition leaders in order to consider cases of injustice done to the ryots with a view to eliminate it.

అది మొట్టమొదటినుంచి మంత్రిగారు చెబుతున్నారు. Categorisation విపరీతంగా పడిందని interpretation గురించి కమిటీ enquiry చేయాలనడం దానితోపాటు opposition partyతో కూర్చుని చర్చచేస్తాం అని categorical గా యిచ్చిన స్టేటుమెంటు. అది మంత్రిగారు actual గా చెప్పారా? దానిమీద clarify చేయాలంటున్నాం

The Chief Minister reiterated that the Government had no intention to retain a single rupee more than Rs. 480 lakhs, being the estimated yield of additional assessment. In case it was proved that the recovery was in excess of the sum, it would be refunded to the peasants.

మంత్రిగారు చెబుతున్న 4.80 కోట్లు additional assessment కు సంబంధించినవేగాని పన్నులకు సంబంధించినది కాదు. పన్నులు తీసివేసి include అయి

లేవు. Dry lands irrigated lands గా చూసి, వానిపైన ఆదాయముగా వచ్చిన 63 లక్షలు ఇందులో లేదు. అదిగాక 4.80 కోట్లు అని చెబుతున్నాము. మొత్తము 61/2 కోట్లు పెరిగినదని ప్రభుత్వము శాసనసభలో పెట్టిన లెక్కలవల్ల తెలుస్తున్నది. మొదటినుంచి 5 కోట్లకంటె ఎక్కువ లేదని అంటున్నారు. అంతకంటె అవసరము లేదని అంటున్నారు. కాబట్టి సెస్సుల రూపముగా పెరగనివ్వండి అదనపు శిస్తురూపముగా పెరగనివ్వండి. Dry lands ని irrigation lands గా చూసి వాటిపైన వేసిన నీటి తీరువాగాని అన్నింటిని కలిపి చూసినపుడు రైతాంగముపైన అదనముగా పడిన భారాన్ని తొలగించడానికి పూనుకొంటాము అనేరీతిగా ఆలోచించాలని చెబుతున్నాము అంతకంటె relief ఎక్కువ ఇస్తారా లేదా అనే సమస్య అట్లావుంచి కనీసము ఇంతవరకయినా relief ఇస్తారో లేదో అని ఆడిగాము, అందువల్ల తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను. Concession on banjar lands.

"Denying that the Government had ever made it an issue of prestige, the Chief Minister had claimed to have made a most reasonable gesture by substantially conceding Opposition demand regarding the banjar lands. The Government had offered to assign pattas to all those landless who were in actual possession of the banjar lands and with or without authorisation.

ఇది చాల ముఖ్యమైన పాయింటు సాగుచేసుకొంటున్న బంజరు భూముల నుంచి తొలగించవద్దని కోరుతున్నారు రోడ్డుకు, డొంకకు, వాగుకు అడ్డముగా ఎక్కడైన, ఎవరైనా సాగుచేసుకొంటూ వుంటే తొలగించవచ్చు. అటువంటి కేసులు చాల rare గా వుంటాయి. జనరల్ గా సాగుచేస్తున్నవారిని తొలగించవద్దని చెబుతున్నాము. Categorical గా ప్రభుత్వమంగీకరించింది.

"The Government had offered to assign pattas to all those landless who were in actual possession of the banjar lands, with or without authorisation."

"The matter however required further consideration since records showed wrong entries in many cases as regards the possession of the land. Obviously no suitable steps could be taken towards the solution of this complicated question in the present atmosphere. He was prepared to consider the

appointment of local committees with representation for the Opposition for guiding the authorities in the issue of pattas to the actual tillers and who were landless

(*Mr. Speaker in the Chair*)

సాగుచేసుకుంటున్నవారికి పట్టాలు ఇవ్వడానికి రికార్డులు సక్రమంగా లేవుకాబట్టి, వాటిని అమలుపరిచేదానికి local committee లో వేస్తాము. వాటిలో ప్రతిపక్షాలకు స్థానము ఇస్తామనే స్టేటుమెంటు వుందనుకోండి.

The Government was also willing to assign some of the forest lands to the landless poor, provided that these lands were not under regular afforestation.

పెద్ద ఫారెస్టులు కాకుండా చిన్న ఫారెస్టుభూములు ఇస్తున్నారని అర్థము చేసుకొనిరి అందుచేత The Chief Minister

The Chief minister hoped that the Opposition Leaders would head to this and the Satyagrahis withdraw the satyagraha ...

మేము ముఖ్యమంత్రిగారితో మాట్లాడినప్పటికంటె ఐదారు భూముల విషయములో వారు ఒకఅడుగు ముందుకు వేశారని నేను అనుకొంటున్నాను. ఈ స్టేటుమెంటు పత్రికలలో వచ్చింది. పత్రికలలో వచ్చినవన్నీ authoritative గా తీసుకోడానికి వీలులేదుకదా Authoritative గా తీసుకోవచ్చునా? అందువల్ల ఆదనపు శిస్తుకు సంబంధించికూడ ప్రభుత్వానికి కావలసినది 4 లేక 5 కోట్లు, అంతకంటె పెరిగిన భారాన్ని సానుభూతితో ఆలోచించి సాధ్యమైనంతవరకు తొలగించేదానికి పూనుకొంటాము అనే spirit తో ముందుకు రావాలి ఇది prestige question కాదు సత్యాగ్రహము విరమించడము అనే సమస్యకాదు. రైతాంగము ఎంతో అసంతృప్తి చెందివుంది ఈ సత్యాగ్రహాములో అనేకమంది కాంగ్రెసు వాదులు పాల్గొంటున్నారు చుట్టుప్రక్కల ధాట్టీలలో అదనముగా పడిన భారాన్ని తొలగించడానికి పూనుకొన్నపుడు మన ప్రభుత్వము substantial గా తగ్గించేదానికి పూనుకోకపోవడము న్యాయముకాదు. అందుచేత ఆ దృష్టితో చూస్తారని కోరుతూ విరమిస్తున్నాను.

Shri P. Anthony Reddy: (*Anantapur*). Mr. Speaker, Sir, I second the Motion of this particular Demand on General

Administration, Heads of State and so on. We know, Sir, that the Goverment with all good intentions is trying to do what all is possible. Just to counteract rather than improve the administrative efficiency, a few years ago, they appointed the Administrative Reforms Committee to see that administration is run more efficiently and also similarly they tried to even reduce the redtapism and see that things move quicker than before. To eradicate corruption the Government have recently instituted Anti-Corruption Department and also they have strengthened the Tribunal for Disciplinary proceedings I know Sir that the Government is trying to do things in an efficient way, but still we fell sometimes that things are not being done as we would like to have them. I agree with the suggestion of the Leader of the Opposition that the Ministers and the Government should take M L.As. into confidence. In the Assembly we draw attention to the various loopholes or defects in the running of the administration, but very often these things are not attended to. I am not here to blame the Ministers. They are over-burdened; there are any number of files to be looked into, any number of visitors to be interviewed. Under pressure of such heavy work, they are likely to forget many things But the suggestion of Leader of the Opposition that every Ministry should have a sort of Consultative Body composed of Legislators and also a few officers, is given effect to, I am sure that the Consultative Body would be able to enlighten on the defects of the Administration and also they will be in a position to push through the criticisms and rectify the defects and I am confident that the Chief Minister will consider the suggestion offered by the Leader of the Opposition and at least hereafter constitute a Consultative Body of Legislators and a few Officers so that the defects may be found out and remedied and better reforms are put in o effect to make administration more and more efficient.

Secondly, we know, Sir, that the Ministers have been doing very good work. I do not say that the Ministers are

omniscient. They are likely to commit mistakes and added to that we are handicapped by finances. Inspite of this particular impediment, lack of finances, they have been doing good work. Even sometimes I dream that our Finance Minister, now the Chief Minister has the power of golden touch of King Midas greek lore and when Midas daughter became gold with his touch, he had to request the fairy to withdraw it But in the case of our Chief Minister there is no such fear and that is because he has no children.

Next I feel, especially when we go to the Secretariat and meet the officers, that there is something lacking in our officers. Many of the Officers, a good percentage of them are good. I feel that they are the victims of the bureaucratic system in the country. They cannot feel things and that is because of the type of bureaucratic system. We know they do things like a machine. They rarely show sympathy and often they are led by rules and regulations rather than a sense of justice and commonsense. Therefore, I wish that our Officers change their outlook; they should not feel that they are a sort of instrument in this bureaucratic system; they must feel that they are given the position and power in order that they may serve the people better. If the outlook of life is changed, I am sure our officers will be really efficient and things will run much smoother than before. As I just now said, our officers also feel that because of the system of redtapism they are not able to do things even if they like quicker. I give a simple case. A paper was despatched from the office of the Director of Public Instruction on 2-1-1964. The officer had signed it and the paper was to be despatched. But when the paper was received in the Secretariat on 5-3 1964, it took more than three months just for despatch only. What is the reason for this ? Nobody is able to find out the reason That is because we are in the grip of this particular system and nobody is able to find out the loopholes and see that things run properly The paper related to a change in the date of birth in the S.S.L.C register and the

paper was pending with the Department for the last five years. We can understand that if the paper could take just more than two months to travel from the office of the Director of Public Instruction to the Secretariat, how much time it would take to travel from Anantapur, a distance of about 270 miles. I think it will take more than five years. These are things which make one disgusted. Can't we do something about it, completely remove these things from the system of our administration I am happy to know that the Minister is going to appoint a committee of officials and non-officials to see whether we could do someting to reduce this redtapism. Even while answering a question yesterday, the Minister made a statement. Sir, my request to him is that when he appoints the Committee, composed of officials and non-officials, let fifty per cent of the Members be people who know where the fault lies and who can do something about removing this evil and I think some I.C.S. men can be taken on the Committee and they will help in reforming the system. Unless the redtapism is removed, things won't move quicker.

Mr. Speaker: All these things will be solved if Pairavi is regularised. If Pairavi is regularised, all these things will be solved.

Shri Anthony Reddy: I would like to congratulate the Anti-Corruption Department. Only a few cases go upto the Tribunal for Disciplinary Proceedings. Can't we do something about this? The proceedure is clumsy, so delaying that things will never move. For instance, if a responsible person sends a petition, the paper will go back to the corrupt official and what will happen? That man will manipulate and see that the petition is proved false. Such things won't help. Therefore, if responsible persons send petitions against corrupt officials, the Government should act immediately and suspend the person and then proceed. Of course, one may say that these things are illegal. But there are cases wherein

mere suspicion, officials have been suspended. Therefore, we must infuse some sort of fear in the corrupt officials. Otherwise things won't improve. I wish that Heads of Office should not be in office for more than five years in that particular department. During the course of these five years, they develop prejudices, likes and dislikes. Naturally, those officials whom they like, get pulled up and those against whom they have a prejudice, are put down and cause injustice. Therefore, steps must be taken to see that nobody remains for more than five years in a particular department as Head of the Department.

Lastly, I did not like what the Leader of the Opposition mentioned about the Universities. Universities have got their own autonomy and they have their own system of administration. I do not say they are perfect They have their own defects. But the Universities are custodians of certain sacred duties, that is, of Education, of improving our society. If we go on criticising them from our point of view, it may not be quite correct Universities require some autonomy and that autonomy should be respected But if a particular Vice-Chancellor does not behave well, we have got powers to remove him at the end of five years. Therefore, I wish we talk less of Universities, especially criticise them in the Assembly as they are sacred bodies, but we must try to improve them by other methods.

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): అధ్యక్షా! మొట్టమొదటిసత్యాగ్రహాన్ని గురించి ఒకనిమిషం మాట్లాడవలసివుంది. సత్యాగ్రహాన్ని వారి కోర్కె అను ప్రభుత్వం వారు అంగీకరించినా అంగీకరించకపోయినా యావత్తు ప్రజానీకం బలపరచింది. ప్రజలు తమ హర్షామోదాలను వెలిబుచ్చారు. ప్రభుత్వ విధానం మారవలసిన అవసరం గురించి కాంగ్రెసు సభ్యులతోపాటు అందరూ తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ వచ్చారు, అయితే సత్యాగ్రహం జరగటంలేదని, ఎక్కువమంది పాల్గొనటంలేదనే అభిప్రాయం ప్రభుత్వానికి వుంటే వుండవచ్చు. ప్రభుత్వం ఇవన్నీ విన్నా, వినకపోయినా గతంలో జరిగిన సత్యాగ్రహం చరిత్ర పుటలలో పెట్టుకోవలసిన విషయం బోధపడుతుంది ఉద్యమంద్వారా ఆశించిన ఫలితాలు ఒక్క

సారే రాకపోవచ్చు. ఎప్పుడైనా ప్రభుత్వ విధానాన్ని మార్చటం ప్రజల చేతుల్లో వుందనే సత్యాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను న్యాయమైన కోర్కెలను తప్పకుండా మన్నించవలసిన అవసరంవుంది ప్రజలు ఇవాళ కాకపోయినా అవసరమయితే అనేక పోరాటాలు సలిపి అయినాసరే తమ కోర్కెలను నెరవేర్చుకొంటారని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. సత్యాగ్రహ సందర్భంలో అనేకమందిమీద కేసులు పెట్టటం జరిగింది సత్యాగ్రహం చేయటం తప్పు అయితే, అదనపు భూమిపిస్తు చట్టం రద్దుకావాలని కోరటమే తప్పు అయితే దీని క్రింద case పెట్టవచ్చుకాని డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టంక్రింద తప్పుడుకేసు పెట్టాలని పోలీసులకు ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వటం ఆశ్చర్యంగావుంది అఖిలపక్ష కార్యాచరణసమితి కొన్ని నినాదాలను ఇవ్వటం జరిగింది ఆ నినాదాలు— అదనపు శిస్తు చట్టం రద్దుచేయాలి, బంజర్లను పంచాలి అనే నినాదాలను పురస్కరించుకొని వారు సత్యాగ్రహం చేస్తుంటే అది డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్‌క్రింద ఎలా వస్తాయి ? శివ తేదీన జరిపిన సత్యాగ్రహులపై డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్ క్రింద కేసుపెట్టాలని పోలీసులకు ఇన్స్ట్రక్షన్స్ పంపించినట్లు తెలుస్తున్నది. అనాడు బ్రిటిష్‌వారు కాంగ్రెస్‌వారిమీద తప్పుడుకేసులు పెట్టి జైళ్ళలో పెట్టినట్లు ఈనాడు కాంగ్రెస్‌వారు ఈ సత్యాగ్రహులను జైళ్ళలో పెడుతున్నారు. అందులో శాసనసభ్యులున్నారు, పంచాయితి సమితి అధ్యక్షులు, సభ్యులు అంతా వున్నారు. వీరందరినీ సబ్ జైలుకు పంపిస్తున్నారు. వారికి రిమాండు పీరియడ్ ఇంతఅని లేదు మేజిస్ట్రేట్ ఇష్టప్రకారం ఆయన ఎన్నిరోజులనుకొంటే అన్ని రోజులు వుంచవచ్చు.

గౌ. సభ్యులు అని చెప్పగలవాళ్ళు అనేకమంది ఉన్నారు. రిమాండుచేసి సబ్ జైలుకు పంపిస్తున్నారు. దురదృష్టవశాత్తు రిమాండు పీరియడ్ ఇంత అని లేదు 14 రోజులు ఈయొచ్చు, మరో 14 రోజులు ఈయొచ్చు. ఎంతకాలం అయినాసరే. ఆ మేజిస్ట్రేటుగారికి ఓపిక ఉన్నంతవరకు మాకు ఆ పోలీస్ ఎస్కార్ట్ దొరికి తిరిగినంతకాలం కూడ ఈ విధముగా రిమాండ్ పెంచుతూనే ఉండవచ్చు. ఫలానా క్రైమ్‌లో పూర్తిచేయవలసిన అవసరంలేదు. ఏదో ఆయనకు కోర్టు ఏమో జరిగిపోతుంది, దర్జాగా అక్కడ కూర్చొని చెబుతూ ఉంటారు— తిరుగుతూ— మేము ఏమైనా తిరుగుతూ— ఉంటారు. ఆ సబ్ జైలులో అధ్వాన్నమైన పరిస్థితులు అనుభవిస్తూ అక్కడ పడిఉండవలసిన పరిస్థితి కల్పిస్తున్నారు. అయితే సబ్ జైలులో మేము ఏదో స్వర్గం ఉంటుందని అనుకోలేదు. కనీసం జిల్లా మాన్యువల్‌తో ఉన్నటువంటి రూల్స్ అయినాసరే అక్కడ ఉన్నటువంటి అధికారులు అనులు

జరపాలా అక్కరలేదా? అనేక సబ్ జైల్సులో జైల్ మాన్యుయల్ రూల్సు అమలు జరపాలి. Jail authorities కు అవి ఇవ్వాలి. ముఖ్యంగా బెజవాడ జైలు చూచినట్లయితే 2, 3 సంవత్సరాలక్రిందట అది వ్రాశారు, ఇది జైలు అధారిటీస్‌కు దానిలో ఉంచే ఖర్చుకూడ తగ్గుతుందని విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వానికి చెవులుకాని, కళ్ళుకాని ఏవైనా ఉంటేకదా వాటన్నింటినికూడ పాటించి ఏదైనా విచారణచేసి అమలు జరపడానికి. దానికి ఏమిటి పోలీస్ కంట్రోల్ ఉంటుంది అక్కడ జైలరుకు ఏమన్నా పోలీస్ వారి సబార్డినేట్ కాదుఅనుకోండి ఒక కాన్‌స్టేబుల్ దగ్గర నుంచి అక్కడ ఉన్నటువంటి జైలరును దిక్కులేకుండా దబాయిస్తూ ఉంటాడు. జైలు రూల్స్‌ప్రకారం ఏమిటంటే పగలంతా లాకప్ చేయడానికి వీలులేదు. subjailsలో. కాని పోలీస్‌లాకప్ సబ్ జైల్ రూల్సుకు ఆ పోలీసు మామూలు కాన్‌స్టేబుల్‌కు మాత్రమేకాదు, సబ్ ఇన్‌స్పెక్టరుకు మాత్రమేకాదు, A. S. P.లకు కూడ తెలియవు, చదవవలసిన అవసరంలేదు. బూకరింపు, దబాయింపు, నిర్బంధం తప్ప పోలీస్ డిపార్టుమెంటుకు తెలిసినదిలేదు; అధ్వాన్నమైన డిపార్టుమెంటు, కరక్ట్ డిపార్టుమెంటు ఏదైనా ఉన్నదంటే పోలీస్‌తప్ప ఇంకేమీలేదని నేను మీకు తెలియజేస్తున్నాను Jail authorities ఉన్నాయంటే అక్కడ జైలర్ చెబితే Superintendent of the Jail చెప్పినాకూడ ఆ Police Constable చేయడు. నిన్న ఒకవిషయం చెబుతాను అధ్యక్షా, జైల్ వచ్చింది, జైల్ ఏమన్నా తీసుకుపోయి అక్కడ సూపరింటెండెంటు దగ్గర నేను సంతకం పెట్టాలి దానికి ఏమన్నా ఎస్కార్టును పంపించమంటే ఉండు నేను ఇప్పుడు ఎస్కార్టును పంపించనన్నాడు. 12 1/2 1 గంటకు బస్ మీద రావాలి నేను. పంపించడు ఆ సూపరింటెండెంటు చేయగలిగినదిలేదు. ఈ ద్వందపరిపాలన ఎంత అధ్వాన్నముగా ఉన్నదంటే అక్కడ ఏదైనా జరగాలంటే— అనేకం జరుగుతూ ఉంటాయి Non-official గా అన్ని జరుగుతూ ఉంటాయి— official గా జరగవలసినవి మాత్రం జరగవు. Day time lock up చేయడానికి వీలులేదని రూల్ వ్రాసి ఉన్నది. Jail manual లో, అది అమలుజరపరు. రిమాండెడ్ ప్రిజనర్సువాళ్ళయొక్క food తెచ్చుకోవడానికి వీలుఉన్నది అందులో పోలీస్ వాడికి లంచం ఇస్తేనే అది ఏవైనా లోపలికి రావడం బీడీలు, సిగరెట్లు, బొగాకు ఈయొచ్చునని ఉన్నది. దానికికూడ పోలీసువాళ్ళకు లంచాలు ఈయవలసినదే, ఈ రకంగానే అసలు పోనీ 12మంది ఉండవలసినచోట 210 మందిని lock up చేస్తున్నారు. ఎందుకు సీళ్లు ఉండవు భోజనం చేయడానికి ప్లేట్లుకూడా ఇవ్వరు. అక్కడ ఉన్నటువంటి మామూలు ఖైదీలు ఒకళ్లు తిన్నటువంటి ప్లేటులో 5గురు తినడంకూడ జరుగుతున్నది Inhuman పరిస్థితులు Russiaలో కాంసెన్‌ట్రేషన్ క్యాంప్‌లో అధ్వాన్నమైనటువంటి పరిస్థితులు ఎక్కడున్నా

యంలేదు బెజవాడ సబ్ జైలులో నరసింహారావుగారి పరిపాలనక్రింద ఉన్నాయనే టటువంటి విషయాన్ని మాత్రం చెప్పవలసినటువంటి అవసరం ఉన్నది. అందువల్ల చాల నీచమైనటువంటి పద్ధతులుకూడ అక్కడ ఉన్నాయి అక్కడ ఎవరిని అనికూడ లాభంలేదు. అక్కడ ఉండేటటువంటి ద్వంద్వపరిపాలన ఈ పోలీసువాళ్ళకు అసలు ఏమి rules తెలియకుండా బూకరింపు ద్వారా జరుగుతున్నది. అంతేకాదు అధ్యక్షా, పోలీస్ లాకప్‌లోకి తెచ్చినతరువాత కూడ హెడ్ కాన్‌స్టేబుల్ తుపాకీ మడమతో ఒక ఖైదీని కొడతాడు. లోపలికి తెచ్చిన తరువాత హాండ్‌కఫ్స్ వేసిన తరువాత— పరిపాలన ఉన్నదా లేదా. లేకపోతే ఈ బురాక్రటిక్ విధానం ఇంకా ఇలాగే అమలుజరగాలని అనుకుంటున్నారేమో తెలియదు. కాని చాల అధ్వాన్నమైనటువంటి పరిస్థితులు ఉన్నాయని ఒక విషయంలో ఒకమాటలో చెప్పవలసినటువంటి అవసరం ఉన్నది. తెలంగాణాలో హైదరాబాదు జైలు చూచాము. కాని అయితే అది సెంట్రల్ జైల్ మిగతా సబ్ జైల్సు ఎట్లాఉన్నాయో చూడవలసిన భాగ్యం కలుగలేదు. కాని ఆంధ్రజైల్సులో మాత్రం చూసేటట్లయితే మాత్రం ఇంత అధ్వాన్నమైనటువంటి పద్ధతి ఇంక ఎక్కడాకూడ లేదు అనేటటువంటి విషయం చెబుతున్నాను. తరువాత అధ్యక్షా, చాలమంది కరప్షన్ విషయం చెప్పారు. ఆంధ్రోనిరెడ్డిగారు కూడ మాట్లాడారు మనకు mining corporation అని ఉన్నది ఒకటి. ఆ mining corporation మీద Estimate Committee report తయారుచేసినది మన House ముందు పెట్టారో లేదో తెలియదుకాని దానిలో ఉండేటటువంటి కరప్షన్ ఇంత అంత అనికాదు దానిలో ఉండేటటువంటి అసలు మామూలు రూల్సు రెగ్యులేషన్స్ లేకుండా managing డైరెక్టరుగా ఉండే ఆయన I. A. S. అయినప్పటికి ఆ rules అన్నికూడ పాటించకుండా ఈ tenders ఎట్లా open చేయాలి అనేటటువంటి విషయంకూడ తెలియకుండా open చేసి అక్కడ ఉండేటటువంటి కొంతమందికి లాభం కలుగజేశారు అందుకని అది తప్పు అని తెలిసికూడ ఆయనను ఏమిచేశారంటే ఇంకొక పైనాన్సు కార్పొరేషన్‌కు కూడ ఆయనను Managing Director గా వేశారు ఉద్ధరించమని. ఇంతవరకు ఆ డైరెక్టరు ఎట్లాగే ఉన్నాడు— ఎంత ఎక్కువగా గవర్నమెంటుకు లక్షలు నష్టం తీసుకొచ్చినా ఎన్నిలక్షల రూపాయలు ప్రభుత్వానికి నష్టపరిస్తే వారికి ఎంత అయినా ప్రమోషన్సు, ఇంకా ఎక్కువ అధికారాలు కట్టిపెట్టడం జరుగుతుందన్న మాట ఈ mining corporation విషయంలో forest భూములు లీజ్‌కు ఇవ్వటువంటి విషయంలో ఎక్కువమంది partake చేసేటట్లయితే గవర్నమెంటుకు లాభం అయినట్లుగా చెయ్యరు. కొద్దినుండికి ఇచ్చి, ముఖ్యంగా ఏకైక్వన్సులో ఎక్కడో, ఎప్పుడో ఒక కాంట్రాక్టర్ అభ్యర్థికి సహాయం చేశాడనే ఉద్దేశంచేత వారికి

మళ్ళీ ఏవిధముగా లీజ్‌కు ఇవ్వాలనే తాపత్రయం ప్రభుత్వానికి అవుపడుతున్నది అధ్యక్షా, ఇట్లాంటి అన్నీకూడా చేస్తూ ఈ కార్పొరేషన్స్ అన్నీ దేనికిపెట్టారు? ఎవరికో కొద్దిమందికి ఉద్యోగాలు ఇవ్వడానికి మాత్రం పనికివస్తున్నయ్యేమో కాని ఈ corporations వల్ల ప్రయోజనం ఏమీ అవుపడడంలేదు Mining corporation పెట్టారు లీజులు ఇచ్చి, ఇతరులకు కాంట్రాక్టులు ఇచ్చేబదులు వీరు ఎందువల్ల చేయకూడదో తెలియడంలేదు. ఎస్టిమేట్సు కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినది. అవన్నీకూడా Mining corporation చేయలేదు. లేకపోతే ఇట్లాంటి corporations దండుగమారి వాటన్నిటిని రద్దుచేయమని కూడ చెబుతున్నాను. అంతేకాదు, అనేక corporations ఉన్నాయి దీనిక్రింద ఎంతడబ్బు ఖర్చుపెడుతున్నామో ఏమిపని జరుగుతున్నదనేది విచారణ చేసేటటువంటి పరిస్థితిలేదు. కార్పొరేషన్ ఎందుకు ఉన్నదయ్యా అంటే మనశాసనసభకు వాటిని ఆటానమస్ బాడీస్‌గాపెట్టి మన శాసనసభకు వాటిమీద అధికారంలేకుండా చేసే ఉద్దేశంచేత ఈ corporations ఏర్పడినాయికాని లేకపోతే అసలు ఈ కార్పొరేషన్స్ ఇంక ఏమీ ఏవిచేయడంలేదని చెప్పవలసివస్తున్నది. ఎక్కడో ఒకటో అరో చేస్తే చేయవచ్చుగాని ఎక్కువభాగం చూచేటట్లయితే ఈ దురవస్థలో ఉన్నాయి. అందువల్ల కార్పొరేషన్స్ గురించి ఆలోచించవలసిన అవసరంఉన్నది. ముఖ్యంగా mining corporation లో మాత్రం చాల కుంభకోణం జరుగుతున్నది. చాల లంచగొండి విధానం పూర్తిగా అమలుజరుగుతున్నది దానిలో ఉండేటటువంటి ఇవన్నీ కూడాను అసలు ప్రభుత్వానికి నష్టంవచ్చేటటువంటి విధంగా జరుగుతున్న దనేటటువంటి విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆ రిపోర్టుకనుక బయటకు వచ్చేటట్లయితే ఆ కార్పొరేషన్ యొక్క జీవితం ప్రభుకు అంతా కూడ పూర్తిగా బయటపడుతుందని మీకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎప్పుడో తయారుచేసి నేను ఉండగానే, మేము జైలుకు పోకముందుగానే ఇంకొక శాసనసభ ఇంకో 10 రోజులకో, 20 రోజులకో సమావేశం అవుతుందనగానే అంతాకూడ chairman గారు కూడ సంతకంపెట్టి publish చేస్తామన్నారు కాని ఇంతవరకు కూడ House ముందుకురాలేదు. ఎందువల్ల రాలేదో నాకుమాత్రం బోధపడడంలేదు. తరువాత అధ్యక్షా, మరొకవిషయం చెప్పవలసినటువంటి అవసరం ఉన్నది. అధ్యక్షా పంచాయతీ సమితీస్ విధినిగురించి, పంచాయతీ సమితీస్ చిన్నచిన్నవి చేయాలన్నారు. చిన్నవో, పెద్దవో తెలియవుకాని అక్కడ ఉన్నటువంటి ఉద్యోగస్థులు మాతం వివరీతంగా దండుగమారి ఉద్యోగాలనుకూడ ఏర్పాటు చేయడం జరుగుతున్నది. సమితులు విన్నవి చేయడంవల్ల ఖర్చులు ఎక్కువ కావడంలేదు. అనవసరమైనటు వంటి వాళ్ళను ఉద్యోగాలు ఇవరెవరికి, మంత్రులను అశ్రయించి వీళ్ళకో

మంత్రులయొక్క చుట్టాలకో వాళ్ళ చుట్టాలకో పక్కాలకో వాళ్ళకు ఉద్యోగాలు ఇవ్వడానికి ఈ సమితులు ఏర్పడినాయి. కాని ఈనాడు ఉద్యోగాలు create చేస్తున్నారు. అందుకని సమితులు చిన్నవిగా ఉన్నంతమాత్రాన వచ్చేనష్టం ఏమీ ఉండదు. అందులో ముఖ్యంగా సమితులు చిన్నవిగా ఏర్పాటుచేసి మళ్ళీ తిరిగి వీటిని పెద్దవిగా చేయడానికి వాటియొక్క అనేక తగవులు వీటన్నిటికికూడ దారి తీస్తున్నాయి. అసలు ఈ సమితులల్లో ముఖ్యంగా కొంతమంది ఉద్యోగస్తులు ఉన్నారు. ముఖ్యనేకలాంటి వాళ్లు Extension officers for co-operation అనేవిధంగా social education officer ఈ దండుగమారి ఉద్యోగస్తులందరూ కూడ ఉన్నారు. వీళ్ళకు పనిపాటలేదు. వీటన్నిటినికూడ రద్దుచేసేటట్లయితే సమితులను ఇదేరకంగా అట్టేపెట్టినప్పటికైనాసరే దానిని ఇంకా ఎక్కువ efficient గా run చేయడానికికూడ వీలున్నది. అంతేకాకుండాB D.Os.కూడ అనుభవం లేనటువంటివాళ్ళను అనేకమందిని B.D.Os గా వేయడం జరుగుతున్నది అందువలన పరిపాలన కూడ ఏమాత్రం సవ్యంగాలేదని మీదృష్టికి తీసుకొస్తున్నాను. మొత్తంమీద ఈ చెప్పినవన్నీ ఆలోచిస్తారని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కాకాని వెంకటరత్నం (వుయ్యూరు) :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. కాని ఇందులో administration వ్యవహారాలను కనుక చూచివట్లయితే రోజులకొలదీ చెప్పినాకూడ తరగనటువంటి యొక్క లోటుపాట్లు మాత్రం పెచ్చుగా ఉన్నాయంటున్నాను. ఎందుకంటే నిజముగా తీసుకొంటే ఈనాడు ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని, ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలన్నీ ఏవైనా ఒక పిటీషన్ గాని, చిన్నచిన్న విజ్ఞప్తిగాని ఫంపినట్లయితే దానిని విచారించి వెంటనే తిరిగి పంపాలి కాని లేకపోతే 6 మాసాలకుగాని, సంవత్సరానికిగాని బయటకు వచ్చేటటువంటి విధానంమాత్రం కనపడడంలేదు ఇవి ఇదేవిధంగా జరిగినట్లయితే ఇంక administration గురించి ఏమి చెప్పుకోవాలో, ఏమిచెప్పాలో, ఎవరికి చెప్పాలో కూడ తెలియకుండా ఉన్నది. ఆ departmental heads అని చెప్పిఉన్నారు. ఆ డిపార్టుమెంటు హెడ్స్‌క్రింద జరుగుతున్న మొక్క ఈ అలజడిని లేకపోతే ఆ కాదితం దొరకనిమ్ము, దొరకకపోనిమ్ము, అసలు లేకుండాకూడ కొన్నికొన్ని తప్పులు పోయిన పరిస్థితులుకూడ కొన్నిచోట్ల ఉన్నాయి. ఇటువంటి స్థితిలో administrationలో జరిగినట్లయితే దానిని మనం welfare state గా భావించుకొని, అభివృద్ధి చేయాలని చేస్తున్నపనులు అంతాకూడాను, అది అంతాకూడాను

ఆర్థమయ్యేటటువంటి పరిస్థితులు మాత్రం కంటికి కనుపిస్తున్నాయి నిజంగా తీసు ంచే ఇప్పుడు ఏదైనాచేయండి departmental గా ఈ కరప్షన్ గురించి general గా జరుగుతున్నటువంటి పనులను కనుక చూచుకున్నట్లయితే ఇంకా ఏదో ఒక సంవత్సరానికి కొంత ఒక 10 కేసులు, 20 కేసులు పట్టుకున్నామని చెప్పేమాటలు మాత్రం ఏమంత మంచివికావని నేను అంటున్నాను. 1961 వ సంవత్సరంలో అవినీతికని ప్రత్యేకంగా పోలీసుశాఖతో సంబంధం లేనటువంటి ఒక శాఖను వేశారు దానిని అనుసరించుకొని వారు ఏమీకూడ పోలీస్‌కు సంబంధం లేకుండా ఉండాలని చెప్పివేశారు కాని ఏమి జరుగుతున్నదనేటటువంటి విషయం తీసుకుంటే, గ్రామాలలో నిజంగా జిల్లా హెడ్ క్వార్టర్సులో—గ్రామాలలో ఆక్కడ టౌన్సులోకూడ చాలచోట్ల ఆయా శాఖలకు సంబంధించిన అధిపతులందరనుకూడ వేశారు ఏమిటి జరుగుతున్నది. సంవత్సరానికి 186 కేసులు మేము పెట్టినామని చెప్పి 1963వ సంవత్సరంలో ఒక రిపోర్టుమాత్రం ఇక్కడ చూపించారు, 186 కేసులు వచ్చినాయని అందులో 70 కేసులు గెజిటెడ్ ఆఫీసర్సువి ఇన్ని. వీటిలోకూడాను 135 కేసులు మేము పెట్టినామని ఆయా డిపార్టుమెంటులవారు చెబుతూ ఉంటే 42 కేసులు మేము ఇచ్చామనిచెప్పి గవర్నమెంటుకు సంబంధించిన ఉద్యోగస్థులు కొంతమంది ఇస్తే 148 కేసులలో ఈనాడు 86 కేసులు దొరికినాయంటే ఇదేనా అవినీతి ఇదేనా అంటున్నాను ఈ పెట్టినటువంటి కేసులు వందలకొలది హైదరాబాదులో 200 కాదు, 300 కేసులు నేను చూపిస్తాను. అట్లాగే జిల్లాలలోకూడ ఉన్నాయి. అవినీతి జరుగుతున్నది, ఈ అవినీతికి ఎప్పుడో ఒకచోట, ఎక్కడో ఒక చోట out చేయకపోతే ఎప్పుడు మోతుం దొరుకుతుంది అంటున్నాను ఇంకా కూడ అవినీతి, ప్రతిచోటకూడ లంచగొండితనం ఇంకా చెప్పటానికి వీలులేనటు వంటి స్థితిలో ఇది ఉన్నదంటే ఈయొక్క డిపార్టుమెంటు 61 వ సంవత్సరంలో ఏర్పాటు చేసినటువంటియొక్క ఈ అవినీతిశాఖకు ఆయా శాఖాధిపతులుగా ఉన్న టువంటి సెక్రటరీస్‌కు కూడ కొంతమందిని ఒక అవినీతి నిరోధకశాఖ అనిచెప్పి వేరువెట్టేసి ఇంకొకదానిని కూడ వేశారు. వారు వీరు కలిసి ఏమిజరుగుతున్నది, ఎన్ని పట్టుకున్నారు, ఎన్ని కేసుల్లో action తీసుకున్నారు? అన్నీ లెక్క తీసుకుంటే ఈవాళ ఉన్నటువంటి రిపోర్టులు తీసుకుంటే ఏదో కొద్దికొద్దిగా 60 మందినో 70 మందినో పట్టుకున్నట్లుగా మాత్రం కనబడుతున్నదికాని ఆంతమాత్రంతో చాల దని అంటున్నాను.

(*Mr. Deputy Speaker in the Chair*)

దేశంనిండ అవినీతి పెచ్చుపెరిగింది. ఏ డిపార్టుమెంటులోకి వెళ్ళినా అవి నీతి తప్ప ఇంకొకటి లేదంటున్నారు ఆఫీసుల్లోకి పెటిషన్ వెళ్లితే చేయి జారితే

ఏదెవా పడేస్తేగాని కాగితాలు కదలవు మరి ఈ అవినీతి నిరోధక డిపార్టు మెంటు ఏమి చేస్తోంది? I.C.S. Officer అయినా, సామాన్యుడైవా, ఎవరైనా సరే అటువంటివి చేస్తుంటే కేర్ చేయవలసిన అవసరం లేదు. డిపార్టుమెంటల్‌గా, ఎస్టిమేట్సు కమిటీగాని ఎవరైనాగాని, మైనింగ్ కార్పొరేషన్, ఇతర కార్పొరేషన్స్ సంస్థలలో జరిగే అవినీతి కేసులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు వెంటనే చర్య తీసుకోవాలిగాని మీనమేషాలు లెక్క పెట్టకూడదు. లంచగొండితనం పోవాలంటే తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. మొఖవగాటాలకు పోకూడదు. జాప్యం జరగకూడదు. డిపార్టుమెంట్సు అన్నింటిలోను జాప్యం జరుగుతోంది. 20 జిల్లాలలో 186 కేసులు అంటే—ఒక్క హైదరాబాదు సిటీలోనే పెద్ద పెద్ద ఆఫీసులు ఉన్నవి—అన్నీ కలిపి 186 కేసులు పట్టుకున్నామనంటే అవి పెద్ద ఘన కార్యం చేసినట్లుకాదు ఒక్క జిల్లాలోనే 186 కేసులు పట్టించవచ్చు I.A.S. Officers చేస్తున్నవే ఉన్నవి ఎవరు action తీసుకొనేది? ఈ డిపార్టుమెంటు తీసుకొంటుంది అంటే నమ్మకం లేదు దానిపైన ఇంకొక మురాను వేస్తే ఏమి జరుగుతోంది? ఇదే విధంగా జరుగుతోంది? దేశంలో ఎక్కడపడితే అక్కడ లంచం లంచం అనేమాట తప్ప ఇంకొటిలేదు. ప్రజలవద్దకు వెళ్లితే ఈ మాటే చెబుతూ ఉంటారు. తలకాయ వంచుకోవలసిన స్థితి వస్తోంది. డిపార్టుమెంటు సరైన చర్య తీసుకొనుటలేదు. సెంట్రల్ గవర్నమెంటులో హోం మంత్రి నందా గారు చెప్పారు—అన్నిచోట్ల అవినీతి నిరోధక సంఘాలు వేయాలని అందరూ తోడ్పడితేగాని అవినీతిపోదు మాటలు అందరూ చెబుతూంటారు—అవినీతి పోవాలి, అవినీతి పోవాలి అవినీతి పోవాలి, అంటారు మాటలు చెప్పినంత మాత్రాన చాలదు దీనికొరకు గవర్నమెంటు వేసిన ప్రత్యేక శాఖ ఏమీ చాలుట లేదంటున్నారు, మందకొడిగా పోతోంది 30 50 కేసులు తీసుకొంటే ఒక లెక్కా? దేశంలో ఎక్కడికక్కడ పట్టుకొని అనుమానం ఉన్నవారి మీద action తీసుకుంటే ఇటువంటివి ఇకముందు జరగవు. కాని ఆ విధంగా చేయటానికి గవర్నమెంటు ఏమి చేస్తోంది? ఇప్పుడున్న పరిస్థితులలో ఇదే విధంగా నెమ్మదిగా జరిగితే—దేశంలో అవినీతి పోవటమనేది మనం ఎవరమూ చూడము, మన పిల్లలు కూడ చూడరు. ఇట్లాగే ఉంటుంది. కాబట్టి ఈ విషయంలో దేశంలో కల్లోలం పెచ్చుగా ఉన్నది తీవ్రమైన చర్యలు తీసుకోవాలని చెబుతున్నాను. నందాగారు చెప్పే కమిటీలో వాడ మొక్కుమాటం లేకుండా నిజాయితీ గల వారిని వేసి, చురుకుగా వ్యవహరించి అవినీతిని పోగొట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శులు, కలెక్టర్లు, మంత్రులు, ఇతర అధికారులు, వారి

అవినీతి నిరోధాన్ని గురించి ప్రచారం చేయుటకు—"ఆంధ్రప్రదేశ్" అని తెలుగు పత్రిక ఒకటున్నది. దానికి 14 వేల సర్క్యులేషన్ ఉన్నది దానిని చక్కగా ఆ ప్రచారానికి వినియోగించండి. మంత్రులు, ఉద్యోగస్థులు, పెద్దలు, ఇతరులు, అందులో మంచి articles వ్రాయండి. ఇతరులచేత వ్రాయించండి. దానిని అభివృద్ధి చేస్తే బాగుంటుంది ఎక్కువ ప్రచారం ఉంటుంది. గవర్నమెంటుకు మద్దతు ఏర్పడుతుంది. ప్రభుత్వం చేసే పనులు దానిలో స్పష్టంగా కనబడే అవకాశం ఉన్నది. 1963-64లో "గ్రామవాణి" అని పెట్టారు అది అభివృద్ధి చేయండి గ్రామాలలో స్త్రీలకు, పిల్లలకు, పురుషులకు పనికి వచ్చే రేడియో గోష్టులు వాటికి ఆ పేపరులో అవకాశాలున్నాయి. రేడియో స్టేషన్లు ఉన్నాయి 61 నుంచి ఇంతవరకు కమ్యూనిటీ రేడియో సెట్లు 10 వేలు ఉన్నవని లెక్క చెబుతున్నారు 63–64లో 3500 సెట్లు వస్తాయని, 3వ ప్రణాళిక ఆయ్యేటప్పటికి ఇంకొక 8వేల సెట్లు రావచ్చునని అంచనా వేశారు మొత్తం 18450 రేడియో సెట్లు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుతామన్నారు. గ్రామాలలో రేడియోలు లేక వార్తలు వినలివారు అనేక మందికి గ్రామాలలో ఉన్నారు వారందరికీ అవకాశం కలిగించాలి. గ్రామానికి ఒక రేడియో సెట్టు అనే పద్ధతిలో ఏర్పాటు చేయాలి. ఈ రిపోర్టులో చెప్పిన ప్రకారం 63 64లో 3500 సెంట్రల్ గవర్నమెంటు ఇస్తే 3వ ప్రణాళికలో 8 వేలు వస్తే మొత్తం 18450 రేడియో సెట్లు ఉంటే గ్రామానికి ఒకటి కూడ వచ్చేందుకు చాలవు ఇంకా డబ్బు ఖర్చు పెట్టి అయినా సెంట్రల్ గవర్నమెంటును వత్తిడి చేసి అయినా ప్రతి గ్రామానికి ఒక రేడియో సెట్ ఉండేట్లు చేయాలి.

కోఆపరేటివ్ వ్యవహారం ఈ డిమాండులో ఉన్నదో లేదో తెలియదుగావి, అవి అందరికీ తెలిసిందే గనుక ఆమోదిస్తున్నాను. అవినీతిని అరికట్టే చర్యలు ఈ ప్రభుత్వం immediateగా take up చేయకపోతే ఇంకా ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి. భ్రమాద పరిస్థితులు ఏర్పడతాయి ఇది ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకొని శీఘ్రంగా ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి లచ్చన్న:—అధ్యక్షా, గౌ. సభ్యులు ఆంథోని రెడ్డిగారు, కాకాని వెంకట రత్నంగారు—అధికారపక్ష సభ్యులు చెప్పిన విషయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. బురాక్రసీ గురించి, ఏళ్లు గతించిపోతున్నా, దశాబ్దాలు గతించిపోతున్నా అందరూవచ్చి దీనిని చక్కబెట్టుతామని చెప్పటమేగాని, ఈ రెడ్‌టేపిజమ్, బురాక్రసీ, పోవటమనేది గౌ. సభ్యులు వెంకటరత్నంగారు చెప్పినట్లు మన పిల్లలుగావి, మనుమలుగాని చూడబోరు అంటే ఎంత నిరాశ, నిస్పృహా, శోచన

సభ్యులలో ప్రబలుతోందో చెప్పతేను ప్రతి బడ్జెటు సమావేశములో చెప్పుకుంటు వ్నాము. ప్రజలు ఇచ్చిన మహజర్లకు అవుననిగాని, కాదనిగాని— సమాధానం ప్రభుత్వ యంత్రాంగం తెలియజేయవలసిన బాధ్యత ఉన్నదని, తప్పకుండ చేస్తామని, ముఖ్యమంత్రిగా వచ్చిన ప్రతిఒక్కరూ హామీ ఇస్తూ వేఉన్నారు. కాని ఇంతవరకు ఆహామీ ఒక్కటికూడ అనులులోకి రాలేదు. ఇటీవల జాతీయ సత్యాగ్రహ సమితి మార్చి 5వ తేదినుంచి ఉద్యమం ప్రారంభించినతరువాత ఇచ్ఛాపురం సబ్ జైలులో అరాచకం గురించి జైళ్ళమంత్రి, ముఖ్యమంత్రి, హోంమంత్రిగార్లకు నేను టెలి గ్రాముఇచ్చి confirmation letters కూడ వ్రాస్తే ఇంతవరకు acknowledgment కూడలేదు. వాకు జ్ఞాపకం—మార్చి 14, 15వ తేదీలలో వ్రాశాను ఇద్ద రుండవలసిన ఒక మురికి ఇరుకు సెల్‌లో 10మందిని జబర్దస్తీగా 9వ తేదీవ జరిగిన సత్యాగ్రహం అనంతరం తీసుకువెళ్ళి ఆగదిలో నిర్బంధంగానెట్టి తలుపులు బిగించి మరుసటిరోజు 10 గంటలవరకు కాలకృత్యాలకుకూడ బయటకు వెళ్ళనీయకుండా చేసిన అరాచకంగురించి 14వ తేదీన తెలియజేయటం నేను వెంటనే ముఖ్యమంత్రి, జైల్సుశాఖామంత్రి, హోంమంత్రిగార్లకు టెలిగ్రామ్సు ఇచ్చి ఉత్తరాలువ్రాస్తే వాటికి అతీగతీలేదు ఈ సత్యాగ్రహం గురించి ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు మాకు సంబంధించినంతవరకు జాతీయ సత్యాగ్రహసమితి ఇచ్చిన నోటీసు ఫిబ్రవరి 22వ తేదీన ఇవ్వటం జరిగింది. దానిలో—5 సమస్యలు—అదనపు భూమి శిస్తు, బంజరుభూముల సక్రమ్యకాకుండ— ఈనాడు దుర్భరముగా పెరుగుతున్న అధికధరల స్థిరీకరణ, బంగారం కంట్రోలు రద్దుచేయుట, భారత రాజ్యాంగ చట్టం 17వ సవరణబిల్లు ఉపసంహరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి ఆంధ్రప్రజల అభిప్రాయంగా తెలియజేయాలని, గత 5వ తేదీనుంచి సత్యాగ్రహం ప్రారంభిస్తామని ఆ నోటీసులో తెలియజేయడం జరిగింది దానికి సంబంధంలేకుండ ముఖ్యమంత్రిగారు పత్రికావిలేఖరులతో ఈ జాతీయ సత్యాగ్రహసమితి గురించి అఖిలపక్ష నాయకులతో మాట్లాడమని, వారు పిలువలేదని ప్రకటించుకున్నా నుము ఖంగా ఉంటారని ఆశిస్తున్నానని, జాతీయ సత్యాగ్రహసమితి సత్యాగ్రహం విర మించుకుంటుందని ఆశిస్తున్నానని పత్రికాముఖంగా చెప్పుకొనుట ఏమిపథ్యతో ముఖ్యమంత్రిగారికి తెలియాలిగాని, లోకానికి ఎవరికీ తెలియని విషయం. ఈ విష యంలో నేను ఒకటే మనవిచేయదలచుకొన్నాను అసలు రాజీ దేనిమీద అని? దేనినిగురించి రాజీ? 4 కోట్ల 80 లక్షల రు.లకంటె అదనంగా ఒక దమ్మిడీకూడ మాకు అక్కరలేదని, కావాలంటే సాయుగవ ప్రణాళికా కాలంలో లెక్కలు చూపి స్తామని అనటం—ఎంతో తప్పంగం అంటూ ఎంతకూ ఇప్పుడు జరుగుతున్నది అంకెల మీదకాదు శంఘర్షణ. అసలు యీ అదనపు భూమిశిస్తు విధింపు అవ్యాయమైనది.

అదనపు భూమిశిస్తు విధింపు అధర్మమని, అన్యాయమని, అక్రమమని, దానిని రద్దు చేయాలని కోరుతూ యీ అదనపుభూమిశిస్తు చట్టం వేలిడిటీని ఛాలెంజ్ చేస్తూ మూడువేలమంది రైతులు వకాల్తా సంతకాలుపెట్టి కోర్టులో దావాలు దాఖలు చేయటం, కొందరు హైకోర్టులో అదనపు భూమిశిస్తు విధింపు రద్దుచేయించవలసిందిగా రిట్ పిటీషన్స్ దాఖలుచేయటం, అవి హైకోర్టువారు ఎడ్మిట్ చేసి వారివద్ద నుండి అదనపుశిస్తు వసూలుచేయవద్దని స్టేఆర్డర్ ఇవ్వటం జరిగింది ప్రభుత్వం పాస్ చేసిన ఒక చట్టం యొక్క వేలిడేషన్ ఛాలెంజ్ చేస్తూ ఒకమనిషి హైకోర్టులో దావా వేసినపుడు, హైకోర్టు ఆ దావా రిజిష్టర్ చేసి, స్టే ఇచ్చినపుడు, ప్రజాస్వామ్యం మీద, న్యాయస్థానాలమీద గౌరవం, విశ్వాసంఉన్న ప్రభుత్వం వెంటనే ఆ చట్టాన్ని అమలుజరపకుండా ఉండవలెను. ఆవిధంగా అమలుజరపకుండా ఉండవలసిన కనీస బాధ్యత యీ ప్రభుత్వంపైన ఉండగా, కేవలం ఎవరిమీద స్టే వస్తే, వారివద్దనుండే యీ అదనపుశిస్తు వసూలుచేయకుండా వదలిపెట్టింది స్టేవచ్చినవారినుండి వసూలు చేయకండి, ఆ ప్రక్కన ఉన్నవారినుండి వసూలుచేయండి; వారిని పీక్కుతినండి అనే పద్ధతిలో ప్రభుత్వం ఉద్యోగస్థులను ఉసిగొల్పి గ్రామాలలో జప్తులువగైరాలు జరిపిస్తున్నది ఇది ఏ ప్రజాస్వామ్యమో అర్థంకాదు. ఈ అదనపు శిస్తువిషయంలో 4 కోట్ల 80 లక్షలేకాదు, 4 దమ్మిడీలుకూడా— అన్యాయంగా వేసిన అదనపుశిస్తు— వసూలుచేయటానికి వీలులేదు. ప్రభుత్వం అదనపుశిస్తు వసూలు చేయకుండా చేయటానికి, ప్రభుత్వం ఆదనపుశిస్తు వసూలుచేయటమును ప్రతిఘటించటానికి యీ జాతీయ సత్యాగ్రహసమితి ఉద్యమం ప్రారంభించింది అని నేను మనవిచేస్తున్నాను. అందునల్ల దీనిమీద ఎలాంటి రాజీలకు తావులేదని మనవిచేస్తున్నాను. వారు పత్రికాముఖంగా ప్రకటించారుకాబట్టి నేను యీ సభాముఖంగా నా సమాధానం వారికి తెలియజేస్తున్నాను.

అదనపుశిస్తు కానివాళ్ళని ధిక్కరిస్తూ ప్రభుత్వకార్యాలను స్తంభింపజేయటానికి ఫలానా ఫలానా సమస్యలమీద మేము కానుల్లంఘన చేయటానికి వస్తున్నామని సత్యాగ్రహులు నోటీసుఇచ్చి ఒక కార్యాలయానికి వెడుతుంటే అక్కడ పోలీసు బందోబస్తు చేస్తున్నారు సహజమే పోలీసువారు మీరు యీ గేటుదాటి రాకూడదు అని శాసించవచ్చును వానికి ఆ హక్కు ఉన్నది గేటుదాటి వచ్చిన వారు పోలీసు ఆర్డర్‌ను ధిక్కరించారుకాబట్టి, వారిమీద చర్యతీసుకోవటం సహజము కావచ్చును కాని ఇప్పుడు జరుగుతున్న విషయమేమంటే—మీరు రాకూడదు, మేము వదలము అంటున్నారు. అయ్యా—మేము మీ ఆర్డర్‌ను ధిక్కరించి, ఆఫీసు బంధింపజేయటానికి వస్తున్నామని మేము నోటీసు ఇచ్చివచ్చాము; మాకు దారి ఇవ్వండిఅంటే దారి ఇవ్వకుండా పోలీసువారు రౌడీలవలె సత్యాగ్రహులను

నెట్టటం, కర్రలతో వారిని తరమటం—ఈవిధంగా వారిచేత రౌడీఇజమ్ చేయించటమేనా ప్రభుత్వ దృక్పథమని అడుగుతున్నాను శ్రీకాకుళంలో మార్చి 6వ తేదీనాడు నేను దగ్గరఉండి ఆ ఉద్యమంలో పాల్గొన్నాను. ఐదుగురు సత్యాగ్రహులు నోటీసులు ఇచ్చారు. అక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, రిజర్వ్ పోలీసు అంతా గేటుదగ్గర ఉన్నారు. ఈ సత్యాగ్రహులు వెళ్ళి "మీరు అన్యాయంగా మాకు దోవలో అడ్డుకండి; యీ కార్యాలయము బంధింపజేయటానికి కలెక్టర్ గారికి, ఎ.ఎస్.పి గారికి నోటీసు ఇచ్చివచ్చాము. మీరు మమ్మల్ని దాట వద్దని ఆర్డర్ ఇవ్వండి; మేము దాటటానికి సిద్ధంగా ఉన్నాము. మేము దాటితే మీరైన ఏచర్య తీసుకోదలిస్తే ఆ చర్య తీసుకోవచ్చును" అని వారు చెప్పినపుడు. వారు కార్యాలయంలోకి వెటకామంచే వెళ్ళటానికి వీలులేదు అని ఫిజికల్‌గా, పోలీసువారు శరీరబలం ప్రయోగించే విధానం—ఇదే గవర్న్‌మెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ అయితే ఇది చాలా రౌడీఇజమ్ అని చెబుతున్నాను. పోలీసులు, సత్యాగ్రహులు పట్టుకోండి, మేము ఇక్కడ హాయిగా నిర్లక్ష్యంచేస్తూ ఉంటాము అనే సంకల్పం ప్రభుత్వానికి ఉన్నదేమో నాకు అర్థంకాలేదు. చట్టం ధిక్కరించి వస్తామని నోటీసు ఇచ్చి వచ్చినవాడిమీద ప్రభుత్వం కేసులుపెట్టే అవకాశం ఉంటుందేమో నాకు తెలియదు. నేను లాయర్‌నుకాదు. సత్యాగ్రహులు చట్టం ఉల్లంఘించిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చునుగాని, ముందే సత్యాగ్రహులను వెళ్ళనివ్వకుండా పోలీసులు సత్యాగ్రహులు రాపిడులాడి కొట్లాడుకొనే అవకాశం ప్రభుత్వం కావాలని కల్పిస్తున్నదని నేను చెప్పవలసిఉంది. ఇప్పటికి సుమారు ఆంధ్రదేశంలో జాతీయ సత్యాగ్రహసమితి తరపున 200మంది అరెస్ట్ అయినారు శ్రీకాకుళం జిల్లాలో 88గురు అరెస్ట్‌అయితే, ఆరుగురి విషయం మనవిచేస్తున్నాను 12వ తేదీన ఆ ఆరుగురు సత్యాగ్రహులు తహశీల్ ఆఫీసులోకి ప్రవేశించి తహశీల్‌దార్ గారిని ప్రభుత్వ కార్యక్రమం ఆపుచేయమని ఆటంకపరిస్తే, వారిని అరెస్ట్‌చేశామని పోలీసువారు చెప్పటం. వారిని వరండాలో కూర్చోబెట్టటం, ఇదిగో వారెంట్ వ్రాస్తున్నామని కాలహరణంచేసి, మధ్యాహ్నంనుండి రాత్రి 8గంటల వరకు వారికి తిండితిప్పలు పెట్టకుండా చడీచప్పుడు లేకుండా తాళంవేసికొని అరెస్ట్‌లేదు, ఏమీలేదు; వెళ్ళిపోండి అని చెప్పటం, వారు ఆ రాత్రింతా అక్కడే ఉండటం, మరుసటిరోజు యీ విషయం ఎ.ఎస్.పి గారికి చెబితే, వారు మళ్ళీచేస్తే తప్పకుండా మేము అరెస్ట్ చేస్తామని వారు చెప్పటం, మళ్ళీ ఆ సత్యాగ్రహులు శాసనాన్ని ధిక్కరించటం వారిని అరెస్ట్ చేశామనిచెప్పి రాత్రి 8 గంటలవరకు వదలిపెట్టటం— యీవిధంగా జరిగింది. "ఎంతమంది కార్యాలయంలోకి ప్రవేశించినా మాకు తప్పులేదు, మాకు అది

దోషంకాదు, అది చట్టధిక్కారంకాదు ; ప్రజలు స్వేచ్ఛగావచ్చి మా కార్యాలయాల్లో బొరబడవచ్చును, ఏమిచేసినా మిమ్మల్ని ఏమీఅనము, అనే ధృక్పథం ప్రభుత్వానికి ఉన్నదా అని ప్రతిఒక్కరికి అనిపిస్తున్నది. ఆ విధంగా ప్రభుత్వమే కావాలని అరాచకాన్ని తెచ్చిపెట్టినవారు అవుతారని నేను మనవిచేస్తున్నాను. శాసనం ధిక్కరించినమీదట వారిమీద ప్రభుత్వం ఇష్టంవచ్చిన చర్య తీసుకోవచ్చును గాని, అరాచకానికి మాత్రం ప్రోత్సహించవద్దని మరొకసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— అధ్యక్షా, అన్నింటికంటె ముఖ్యమైన సమస్య, ఇతర రాష్ట్రాలకు లేనటువంటి సమస్య మనకు ఒకటి మొన్ననే ఉత్పన్నమయినది. నేను మాట్లాడేది ఒక పార్టీ వ్యవహారమనిమాత్రము తాము అనవద్దు. ఇది పబ్లిక్‌తో సంబంధించిన వ్యవహారము. రూలింగ్ ఆఫ్ ది పార్టీకి లీడర్ వేరుగా ఉన్నారు; చీఫ్‌మినిష్టర్ వేరుగా ఉన్నారు. ఈవిధంగా ఉండటంలో ఇబ్బంది ఎక్కడ వస్తున్నదంటే—సాధారణంగా థియరిటికల్‌గా యీ విషయం మనం ఆలోచించవలసినది కాదు. కాని పత్రికలలో ఒకటి పడింది. లీడర్ ఆఫ్ ది పార్టీ "నేను గవర్నర్‌ను ఇప్పుడు మార్చవద్దు అని ఎడ్వయిజ్ ఇచ్చాను" అని వారు చెప్పినట్లు పడింది. కొత్త గవర్నర్ గారి పేరు చెప్పి ముఖ్యమంత్రిగారిని అడిగినట్లయితే, ముఖ్యమంత్రిగారు ఒప్పుకొన్నట్లును—ఇటువంటివన్ని పడుతున్నవి ఇవి కొంతవరకు పబ్లిక్ మొరేల్‌ను ఎఫెక్ట్ చేస్తాయికాబట్టి యీ విషయం ఏవిధంగా చీఫ్‌మినిష్టర్ గారు పరిష్కారం చేస్తారో చూడవలసి ఉంది. అయితే పబ్లిక్‌కు ఇటువంటి విభేదాలు తెలిసేమోస్తరుగా కార్యాచరణ జరపవద్దని నేను మనవిచేస్తున్నాను. రహస్యంగా చేసుకోమనికాదు ఇటువంటివాటికి అవకాశం ఇచ్చేటటువంటి ఏర్పాట్లు ఇప్పుడు ఉన్నవాటిని ఏదైనా సర్దుబాటు చేసుకొంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. జి ఎ డి లో మొట్టమొదట మా లెజిస్లేచర్‌ను మంత్రులు ఏవిధంగా ట్రీట్ చేస్తున్నారనేది చెప్పవలసిఉంది. లెజిస్లేచర్‌ను చాలా గౌరవంగానే ట్రీట్‌చేస్తున్నామని అంటారు. వారు ఏవిధంగా ట్రీట్‌చేస్తున్నారో క్వశ్చన్‌టైమ్ అన్సర్‌టైమ్‌లో చాలాబాగా తెలుస్తుంది మేము చాలారోజులక్రిందట ఇచ్చిన ప్రశ్నలకుకూడ యీరోజు సమాచారం లేదనే జవాబులు వస్తాయి. ఎన్నిన్ని రకాలుగా జవాబులు వచ్చాయో, కావలిస్తే చదివి కొన్ని ప్రశ్నలకు జవాబులు మీకు వినిపించుదామని అనుకొన్నాను. టైమ్ లేకపోవటంవల్ల మానివేస్తున్నాను. మామూలుగా ఇది అందరికీ అనుభవమే. ఒకప్పుడు స్పీకర్ గారికి విసుగేసి "ఎందుకు, మీరు ఎన్ని అడిగినప్పటికీ ఒకటే జవాబు వస్తుందికదా, ఏమిటీ లాభం"— అని స్పీకరుగారు కూడ అనవలసినటువంటి అగత్యం వచ్చింది.

ఏవైనా ప్రత్యేక సంగతులు వారి దృష్టికి తీసుకువద్దాము అని 7½ నోటీసులు యిస్తాము Notice యిచ్చిన తరువాత ఇక్కడ మేము ఏమి written speech తీసుకురాము తీసుకురాకుండా ఇక్కడ కొన్ని విషయాలు చెపుతాము మేము చెప్పేదానికి మినిస్టర్ గారు చదివే statementకు ఏవిధమైన సంబంధం ఉండదు. వారు ముందుగానే వ్రాసుకువస్తారు. ఇక్కడ మేము చెప్పే విషయాలకు వారు చెప్పేదానిలో జవాబులు సాధారణంగా ఉండడం లేదు. వారికి తోచిన పద్ధతినే చెపుతారు ఫలాన తేదీన యిలాగ జరిగిందని మేము ఏవోకొన్ని facts చెపుతాము. అవిషయాలతో సంబంధం లేనటువంటి స్టేట్‌మెంట్ తాము గాని ఆ statementsను, మెంబర్లుచేసిన speeches చూచినట్లయితే నేనుచెప్పినది సంపూర్ణంగా బుజువు అవుతుంది. మాటవరుసమాత్రం నేను చెపుతాను. రాజగోపాలనాయుడుగారు లేచి యిక్కడ Women satyagrahisను men satyagrahis obstruction మొదలు పెట్టారని చెప్పారు. చెపితే లా (Law) మినిస్టర్ గారు లేచి యిది correct information కాదు అన్నమాట వాడివా కొంచెం మృదువుగా ఉండును. the allegation is baseless అన్నారు. మేము అంత baseless information యివ్వడానికి వస్తామా? ఆడ సత్యాగ్రహీలు వచ్చినమాట వా స్తవం రాజగోపాలనాయుడుగారు వెంటనే ఒక ఫోటోగ్రాఫ్ చూపించారు. ఈ ఫోటోగ్రాఫ్ సంగతి ఏం చెపుతారు అని చెప్పిన తరువాతనైనా సరే నేను statement మార్చుకుంటాను అనేమాట అనలేదు. ఆవేళ ఏమి అన్నారు కాబోలు అయితే it is not so clear అన్నారు. What is not clear? ఎదురుగుండా అవతల ఉన్నవాళ్లు Women satyagrahis obstruct చేస్తున్నటువంటి Police Officer అయిన gentleman ఎదురుగుండా కన్పిస్తూ ఉన్నది. Women Police Officers ఏడుగురు అక్కడ సిద్ధంగాఉండగా మగవాడు ఎందుకు obstruct చేస్తున్నాడు అని ప్రశ్న. Baseless అని జవాబు. ఫోటోగ్రాఫ్ చూపించినప్పటికీ కూడ నేను పొరపాటు చెప్పాను. దీనికి సరిగా action తీసుకుంటామ అనేమాట లేదు. నేను ఎందుకు చెపుతున్నాను అంటే ఆఫీసర్లుకూడ చూస్తూ ఉంటారు. మేము ఎటువంటి ప్రశ్నలు వేస్తాము వాటికి మంత్రులు ఎటువంటి జవాబు చెపుతారు. అందులో పెద్దమంత్రులు ముఖ్యమంత్రిగారు చెప్పే జవాబులు, యిటువంటి ముఖ్యమైన విషయాలపైన వచ్చినజవాబులు law and orderతో dignity of memberతో dignity of the legislatureతో సంబంధించిన వాటిలో మంత్రిగారు ఏమి చెపుతున్నారో ఆఫీసర్లు ఎప్పుడూకూడ చూచుకుంటూ ఉంటారు. వీరి జవాబులోగాని తృణీకారం ఉన్నట్లయితే వారు యింకా తృణీకారంగా behave

చేస్తూ ఉంటారు. అందుచేత ఈ విషయం కొంచెం ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా దృష్టిలోకి తెచ్చుకోవలసిందని నేనుచెపుతున్నాను భోగట్టా లేకపోయినట్లయితే కూడ ఫరవాలేదుగాని జరుగుతున్నటువంటి వ్యవహారాలలో మేము చూసినటువంటివి baseless అని మాత్రం యిక్కడ చెప్పినట్లయితే administrationఅంతా కూడ పాడు అవుతుంది Administration అంతా పాడు అయినట్లయితే పాడు అయ్యేటటువంటివారు opposition వారేకాదు, బాధపడ్డవారే కాదు, దేశం అంతటికి, మన రాష్ట్రం అంతటికి కూడ అప్రతిష్ట వస్తుంది...సిన్నగాక మొన్న యిక్కడ జరిగినటువంటి వ్యవహారం 6, 7 రోజులక్రిందట యిక్కడ జరిగినటువంటిది. Opposition member, తెలియనటువంటి వాడు కాదు. ప్రతివారుకూడ పోల్చుకోవచ్చు, ప్రకృతి స్వరూపం వల్ల ఆయన member అని యిక్కడ ఉన్నటువంటి watchmanకు అందరకు తెలియాలి. ఆయన వస్తుంటే అడిగినాడు. ఎవరునీవు, లోపలకు వెళ్లడానికి వీలులేదని అడిగినాడు మన దఫేదారుకాదు. Uniformలో లేడు మామూలుగా ఉన్నాడు ఎవరయ్యానీవు అని అడ్డితే I am S. B. Police లోపలికి వెళ్ళడానికి నీవు ఎవరు అన్నాడు ఇక్కడ S.B. Policeను తేవలసిన అగత్యం ఏమి ఉన్నది. ఇది మన గౌరవానికి ఎలా ఉంటుంది. ఇటువంటిది జరుగుతున్నట్లయితే పోలీసువారు వచ్చి సత్యాగ్రహులను ill treat చేస్తున్నారు అంటే Subjailsలో వెంకటేశ్వర్లుగారు చెప్పినమోస్తరుగా treat చేస్తున్నారంటే మేజిస్ట్రేటులకు మనమంటే గౌరవంలేదు. ప్రజలుఅంటే గౌరవం లేదు అనేటట్లయితే, కొట్టినప్పటికికూడ ప్రభుత్వం వారు ఏ actionతీసుకోరు అనే ధైర్యం వారి మనస్సులో వచ్చినట్లయితే రాజ్యం ఎలా ఉంటుందో ఆలోచించండి. నాగరికమైన ప్రజారాజ్యం అని మనమంతా చెపుతున్నాము. గాంధి మహాత్ముని దయవల్ల దేశమంతాకూడ సత్యంతోను, అహింసతోను కూడుకున్న రాజ్యం అని, రాజ్య పరిపాలన విధానమని మనమంతా అనుకుంటాము. అందుచేత నేను ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను C.I.D లనే వాళ్లు మన వరండాలోకి మన కాంపౌండులోకి ఎందుకు రావాలో నాకు అర్థం కావడం లేదు. వచ్చినవారు దూరంగా చూసుకోవడం కాకుండా memberఅయిన వారిని obstruction చేయడం యిది ఒక instance మరొక instance రామచంద్రారెడ్డిగారికి కూడ జరిగిందట. ఆ particulars యిప్పుడు వెంటనేనాకుదొరకలేదు. మినిస్టర్ గారు ప్రత్యేకంగా ఆ particular Police Officerను అని లాభం ఏమీ లేదు గవర్నమెంటు యొక్క ఉద్దేశ్యం లేకపోయినా, స్పీకర్ యొక్క permission లేకపోయినప్పటికి వాళ్ళుధైర్యంచేసి ఎందుకు ఈవిధంగా వస్తున్నారో మాము ఆలోచించాలి. ఎందుకు వస్తున్నారు అనేటట్లయితే యిక్కడ మేము అడి

గిన ప్రశ్నలకు మినిస్టర్లు యిచ్చేజవాబుతీరుకూడ ఒక ముఖ్యమైన కారణం ఒక Suq Inspector torture చేశారని Sub-Divisional Majistrate enquiry పైన మేజిస్ట్రేట్ యిలాగ torture చేసినట్లు ఋజువు అయిందని చెప్పినచోట కూడ మేము ఏమీ action తిసుకోనక్కరలేదు ఆలోచిస్తాము. తీసుకుంటాములే అనే టట్లయితె naturalగా పోలీసువారు యిలాగే behaveచేస్తారు. రాజ్యం నడుస్తున్నదో లేదో వారికి అక్కరలేదు. ఇది వారిదే రాజ్యంక్రింద చూస్తున్నారు. ఇప్పుడే ఆంధ్రోనిరెడ్డిగారు చెప్పారు. ఆయన చెప్పినదానిలో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను అనలుబ్యూరోక్రసీయే ఇది run చేస్తున్నది. బురోక్రసీని మించిపోయి నటువంటిది పోలీసురాజ్యం, ఈ మోస్తరుగా రాజ్యం ఉన్నట్లయితె న్యాయంకాదు. మినిస్టర్లకు ఇది తెలియకపోవచ్చు. కొంతమంది పాతవాళ్ళ ముఖం తెలిసినచోట మమ్ములనుకూడ ill treat చేశారని నేను ప్రత్యేకంగా చెప్పనుగాని విధానం ఆవిధంగా ఉన్నది అందుచేత ముఖ్యమంత్రిగారు దీనివిషయమై జాగ్రత్త పెట్టవలసి వున్నది. యిది మనరాష్ట్రంయొక్క గౌరవానికి, మన శాసనసభయొక్క గౌరవానికి పరిపాలనచేసే పార్టీయొక్క గౌరవానికికూడ చాల ముఖ్యమైనది. మంత్రులు tours వచ్చినప్పుడు అనేకచోట్ల meetingsలో ప్రజలు ఏదైనా మమ్ములను అడిగినప్పుడు అయ్యా మంత్రిగారు ఇక్కడికి వచ్చారుగదా మంత్రులనుమీరు మీరు ఎందుకు చెప్పకూడదని అడుగుతాము. అడిగినచోట్లా జవాబు invariableగా ఏమివస్తుంది అంటె మంత్రులదగ్గరకు మేము ఏలాగండి వెళ్ళడం అంటారు. దానికి అనేకమైన ఇబ్బందులు ఉంటాయి మంత్రులుకూడ ఒకపార్టీ machineలో చిక్కుడిపోయినవారు. Party membersను oblige చేయవలసి వస్తున్నది. చుట్టూ officers ఉంటారు మిగిలిన programmesయొక్క pressure కూడ వుంటుంది. తిరుపతి వెంకటేశ్వర్లు మనకు ఇష్టదైవము ఆయన ధర్మదర్శనం యిచ్చిన మోస్తరుగా publicఅందరికికూడ మంత్రులు tourలో వెళ్ళినప్పుడు యింత time ఏర్పాటుచేసి ఆఫీసరుల ప్రమేయం లేకుండా, మెంబర్లయొక్క ప్రమేయం అక్కరలేకుండా ప్రజలువచ్చి పెటిషన్‌లు చెప్పుకొనేవారికి వారు చెప్పదలచుకున్నది చెప్పుకొనేటందుకు అవకాశంయిచ్చి సావధానంగా వినడానికి ధర్మదర్శనం యిప్పించినట్లయితే చాలా బాగా ఉంటుంది, లేకపోయినట్లయితె అక్కడ దొరకలేదుగదాఅని మంత్రులవెంట పడతారు, వెంటపడేసరికి వెంటన్నే పోలీసువాళ్లువచ్చి వాళ్ళను త్రోసివేస్తారు. ఖర్మవశాత్తు వారి చేతులో ఏదైనా part flag వున్నట్లయితెఇదేదో political revolution వచ్చిందని flags లాగుకొని వాళ్ళను క్రిందకు త్రోసిపారేస్తారు. రామచంద్రారెడ్డిగారి tourలో ఆమోస్తరుగా తాకోవడంపోలీసువాళ్లువీళ్ళను దరినిత్రోసివారేయడం మొదలైనవన్నీ జరిగాయి. అందుచేతమంత్రులు ఎక్కడికెళ్ళే

నప్పటికీ ఎన్ని పనులున్నప్పటికీ అన్ని పనులకన్నాకూడ వేరే యితరమైన influence లేనటువంటివారు, తమ కష్టాలు చెప్పుకొనేటందుకు వచ్చేవారికి తప్పకుండా కొంత time allot చేయవలసిందని నేను మనవిచేస్తున్నాను. ప్రభుత్వంవారు పక్షపాతంగా ప్రవర్తిస్తున్నారని మేము అనేక పర్యాయములు చెప్పాము. అలాగని మరిమరి చెప్పినట్లయితే చాలకష్టంగా ఉంటుంది బుద్ధిపూర్వకంగా పక్షపాతం చేసినట్లయితే వారు దిద్దుకొనేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పుడు అలవాటైపోవడంవల్ల బుద్ధిపూర్వకంగా గాక మామూలుగానే స్వాభావికంగానే జరుగుతూ ఉండడంవల్ల వారు జవాబులలో పక్షపాతం ఉందోలేదో గ్రహించే విచక్షణకూడ తప్పిపోయింది అనుకుంటాను Hindustan ship yard లో జరిగిన ఒక పెద్ద strike notice యిచ్చిన ఉదంతం నేను చెప్పాను. మినిష్టర్ గారు చెబుతూ ఏమి అన్నారంటే— విశ్వనాథంగారు ఏదో చెప్పారు అవును, శ్రీరామమూర్తిగారు నాకు చెప్పినవెంటనే నేను ఏదో order pass చేశాను అన్నారు. చూడండి దాని effect ఏవిధంగా వెడుతుందో తప్పు ఏమీలేదు. విజయనగరంలో మునసబుకోర్టు ఎందుకు యిచ్చారు? 6 దావాలు ఉన్నటువంటిదానికి Sub-Court ఎలా పర్మాటు చేశారంటే— memorandum లో ప్రత్యేకంగా యిద్దరు— పార్టీ ఎమ్ ఎల్ ఎ.ల పేర్లువ్రాశారు. కోర్టులతో సంబంధంఉన్న వాళ్ళం మేము. ఏ కోర్టుతో దీనికి సంబంధం ఉన్నదో— అక్కడ ఉన్నటువంటి ఎమ్ ఎల్. ఎ లనుకూడ ఆడిగినారా? మిగిలిన opinions ఎలాగ పోయినప్పటికి ఏమిలేదు. వెంటనే memorandum లో కూడ పేర్లువ్రాశారు యిలాగ వ్రాయడం అనేది పక్షపాతసూచకం అవుతుందనే మాటకూడ యిప్పుడు వారికి తోచడంలేదు, అంతేకాదు, దానికి extension యిచ్చారు. దానికి ఏమి work లేదు work లేకపోయినట్లయితే experiment గదా ఏదోచూస్తాము అని క్రిందటిపర్యాయం మంత్రిగారు అన్నారు మళ్ళీ ఆ పాత ఎమ్ ఎల్ ఎల యిద్దరిపేర్లు అందులో mention చేసి మేము extend చేస్తున్నాము అన్నారు. దీనికి work ఏది? Work లేకపోయినట్లయితే మరొక చోట 20 గ్రామాలు తీసివేసి దీనిలో కలిపి, దీనికి work create చేస్తాము అన్నారు. అంటే— మరో మునిసిఫ్‌కోర్టు జూరిస్ డిక్షన్‌నుంచి కొన్ని గ్రామాలు తప్పించి యిక్కడికి యిస్తాము అన్నారు నేను దాని మెరిట్స్‌గురించి కాదు మాట్లాడడం అందులోకూడా ఆ పార్టీ M. L. A. పేరువ్రాసి వారు చేశారు కాబట్టి మేము చేస్తున్నాం అంటున్నారు. అందుచేత పక్షపాతంగా వున్నదా, లేదా అనికాదు. అదిఒక స్వభావం అయిపోయింది. కొంతవరకు మంత్రిగారు దానిని పర్యవేక్షణ చేసుకోవాలి. మొట్టమొదట ఎట్లావున్నప్పటికీ, ప్రభుత్వం ఏర్పడినది ఏవిధమైన అపాయంలేదు. అందుచేత కొంతవరకు ఆయా విషయాల మెరిట్స్‌పై

ఆలోచిస్తూ, ఎక్కడా అపోహలకు తావులేకుండా చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. అంతేగాక, ఇక్కడ వీరి జవాబులనుబట్టి అక్కడ వారి ప్రవర్తనకూడా వుంటుంది. Informal arrest అనేది పోలీసు మాన్యువల్‌లోనేలేదు; చేస్తే అరెస్టుచెయ్యాలి. లేకపోతేలేదు, సత్యాగ్రహులు వెళ్ళి లాబ్రేక్ చేసినట్లయితే, ముఖ్యమంత్రిగారు చెబుతూ అబ్‌స్టక్షన్ ఫీలయి రిమూవ్‌చేశాము అన్నారు. అబ్‌స్టక్షన్ ఫీలవడం, రిమూవ్ చేయడమేమిటి, లాబ్రేక్ చేస్తే అరెస్టుచేయాలి. అంతేగాక జెంటిల్‌గా రిమూవ్ చేశారు అన్నారు. అక్కడ ఎట్లా రిమూవ్ చేశారో వాకుతెలుసు సెక్రటేరియట్ గేటువద్ద రెండుచేతులూ పట్టుకున్నారు. అమాంతంగా పడేసిలాగారు. కాళ్ళతోలాగారు. భూమిపై ఆయిదారడుగులు లాగారు. లాబ్రేక్ చేశారనుకుంటే అరెస్టుచెయ్యాలి అంతేగాని యిదంతాయేమిటి? బ్రిటిష్ గవర్నమెంటులో ఏర్పాటయిన పోలీసు రెగ్యులేషన్స్ ప్రకారంకూడా లాబ్రేక్ చేస్తే అరెస్టుచెయ్యాలి. సత్యాగ్రహి అన్నవాడు ఏ అరెస్టుకూ రెసిస్ట్‌చెయ్యడు. ఇన్‌ఫార్మల్ అరెస్టు అని, వాడిని బండిలోకి రానివడం, వాన్‌లో తీసికెళ్ళడం, కొంతదూరం వెళ్ళాక తిరిగి పంపించెయ్యడం, ఏమిటీవిధానం? ఇదెప్పుడో బ్రిటిష్ గవర్నమెంటువారు చేశారు స్వాతంత్ర్యానంతరం కూడా ప్రజాపుద్యమానికి యీ విధంగా చేయడం ఏవిధంగా వుంటుంది? వానికి చెప్పాలి. 'అబ్బాయి, అకాలం మారింది, ఈ మోస్తరుగా మీరు చేయకూడదు' అని.

సభ్యులు కరప్షన్‌గూర్చి చెప్పారు. ఉయ్యూరు నియోజకవర్గంనుండి వచ్చిన గౌరవసభ్యులు తమ ఉపన్యాసంలో చివర, ముక్తాయింపుగా "లంచం, లంచం, అంతా లంచం" అన్నారు. మేము యిక్కడచెబితే వీరు ప్రతిపక్షులు, ప్రభుత్వ పక్షులుకారు అని అనుకుంటారు. బుద్ధోక్తిసీ విషయమై అంధోనీరెడ్డిగారు మాట్లాడారు. ఇది చాలా హెచ్చుఅయిపోయింది. నేను మొన్న ప్రశ్నల సందర్భంలో "విజిలెన్స్ కమిషన్ వేశారు దానికి మీరు ఏమైనా ఏర్పాట్లుచేశారా?" అని నేను అడిగితే దానికి ముఖ్యమంత్రిగారు యేమిచెప్పారు? నేను అది quoteచేసి ముదర్భకించడానికిగాదు. వారి ఆన్సర్ యిక్కడ రికార్డులవుతుంది. పదిమంది వింటారు. దానినిబట్టి వారి ప్రవర్తన మారుతూవుంటుంది. వారేమిచెప్పారు—" We are awaiting instructions to Goverument do not propose to move in the matter అన్నారు ఇదేమైనా న్యాయంగావుందా? చూడడానికి యిది చాలా నిర్దుష్టంగా కనబడుతుంది. నంద కమిషన్ అక్కడవేశారు. మీరు ఇక్కడ యేమిచేస్తున్నారు అంటే "Goverument do not move in the matter—We are awaiting instructions అన్నారు. Instructions కి మీరు యేమిన్నివ్వాలారు? అంటే "మేము ఏమీప్రాయక్షేపం" అన్నారు. మీరుచూడకపోతే కరప్షన్ తగ్గించ

డానికి యేవిధంగా విలవుతుంది అని అడుగుతున్నాను. ఈవిధంగా గనుక యిక్కడ మాట్లాడిడే అది మాగ్నా కార్ట్రిందా అయిపోతుంది. అనేక డిపార్టుమెంట్సులో యిదే జరుగుతున్నది. ఇదొక మాగ్నా కార్ట్‌గా వారికి వెళ్ళిపోతుందని మనవి చేస్తున్నాను. కరప్షన్ పోవడానికి top level లో a kind reform రావాలి పొలిటికల్ పాట్రోనేజ్, డిస్క్రిషన్, తగ్గిస్తే కొంతవరకు కరప్షన్ తగ్గుతుందని లేకపోతే ఎన్నడూ తగ్గదని చెబుతున్నాను పైన అది తగ్గకపోయినట్లయితే క్రింది వుద్యోగులలో అది ఘనీభవిస్తున్నది. Money taking and giving కరప్షన్ క్రింద అది మారుతుంది అంతేకాదు, అనుభవంతో యింకొకవిషయం కూడా మేము చెబుతున్నాము. గవర్నమెంటు డిస్క్రిమనరీ పవర్సు ప్రతిచోట తగ్గించుకోవలసిందని ఉంచుకున్నచోట కూడా సివిల్ కోర్టుస్ జూరిస్ డిక్షన్ ఎప్పుడూ తీసివేయకూడదని మేము అనేక పర్యాయములు చెప్పాము సివిల్ కోర్టుస్ అయితే ఆలస్యం అవుతుంది అన్నారు. ఇదిచాలా lame excuse అని చెబుతున్నాను సివిల్ కోర్టులో ఆక్కడ వర్కులేక వారు బాధపడుతున్నారు. ముఖ్యమంత్రిగారుకూడా లాయరు కావడంవల్ల జుడిషియల్ రెవ్యూ యిచ్చారు నేను చెప్పేదేమంటే— నిజంగా కరప్షన్ తగ్గాలంటే, గవర్నమెంటు డిస్క్రిమనరీ పవర్స్ తగ్గించుకోవాలి. సివిల్ కోర్టుకు పీటిని రెవ్యూచేయడానికి మరం పవర్సు యిచ్చినట్లయితే తప్పకుండా కరప్షన్ తగ్గడానికి అవకాశం వున్నదని నేను మనవిజేస్తున్నాను వెంకటరత్నం గారు చెప్పారు. ఇది కష్టమైన పనిగా తయారయింది. చెరువులో నీచు పెరిగిపోయినట్లుగా పెరిగిపోయింది బిందెవేసినా బిందెమునగని మోస్తరుగా నీచు పెరిగపోయింది. ఈ సందర్భంలో నాకొకవిషయం జ్ఞాపకంవస్తున్నది. 1828వ సంవత్సరంలో ఈస్టిండియా కంపెనీవారు అప్పుడున్న ఉద్యోగులు లంచగొండులు అయిపోయారని తెలిసి ఒక Secret Committee ని నియమించారు. ఆ కమిటీకి కొన్ని extraordinary powers యిచ్చారు. అందులో—

The Governor of Madras was the first person to be dismissed on the findings of that secret committee.

ఇది 1828లో జరిగింది ఈ విధమైన drastic steps తీసుకోడానికి సిద్ధపడితే తగ్గుతుంది తప్పలేకపోతే లేదు. Complaint ఉంచడం, ట్రిబ్యునల్‌కు వెళ్ళడం, chance యివ్వడం, తర్వాత మినిష్టర్‌కి వెళ్ళడం ఈలోపల మంచిచెడ్డలు తెలియకుండా అయిపోవడం జరుగుతున్నది. కరప్షన్ విషయంలో ఏ డిపార్టుమెంటును గాని, ఏ ఉద్యోగినిగాని నేను దృష్టిలో వుంచుకుని మాట్లాడడంలేదు. పొలిటికల్ పాట్రోనేజ్ పోయినప్పుడే ప్రయోజనం కలుగుతుంది అందుచేతనే డిస్క్రిషనరీ పవర్, పొలిటికల్ పాట్రోనేజ్ తగ్గాయనుకున్నట్లయితే వారు జాగ్రత్తగా మెలగ

డానికి అవకాశముంటుందని మనవిజేస్తున్నాను. మూడవవిషయం— చెబితే ఒప్పుకోరు. సాట్యుటరీబాడీస్ పంక్షనింగ్ సమ్మె, నమ్మకమూ అథారిటీ యిచ్చినప్పుడు వారు free గా వచ్చేటట్లు చూడాలి. కావాలంటే అపిలేట్ అథారిటీ వుంచుకోవచ్చు. వెంటనే ఒక కాగితం తీసుకునిరావడం, ఆ మనిషి అక్కడనుండి పరుగెత్తుకుని రావడం, యిదంతా పొలిటికల్ కరప్షన్‌కి దారి బయలుదేరుతుంది.

స్పీకర్ గారు 'When pairavi is regularised' అన్నారు. ఆ రకమైన criticism రాకుండా చూసుకునేవిధంగా చేయాలి ఇదేదో నేను ప్రతిపక్షంలో వున్నానుకాబట్టి యీవిధంగా చెబుతున్నానని భావించవద్దు ఎప్పుడైనాసరే ముఖ్యమంత్రిగారికి leisure వున్నప్పుడు నాలుగుపార్టీలతోను కూర్చొని ఏవిధంగా చేస్తే బాగుంటుందో ఆలోచించిచేస్తే మంచిదని నేను మనవిజేస్తున్నాను.

Informa ion Departmeit గూర్చి చెప్పాలి ఈ Department ఏమి చేస్తుంది? అంటే advertisement చేస్తుంది అన్నారు వారి advertisements యేమిటో నేను చూశాను. మేము సత్యాగ్రహం చేస్తుంటే వారు advertise చేశారు. ఆ advertisement రైటు గా చేసినా బాగుండేది. అందులో తప్పుంది. 5 వేలు వచ్చేవారు ఇన్‌కంటాక్సు pay చేస్తున్నారు రైతులు pay చేయరు, మేమింత చేస్తున్నాం. వాడు యివ్వడంలేదు ఆ లిమిట్స్ ప్రెజెన్స్ చేయబడి వాడుయిస్తాడు దురభిప్రాయం కలిగించడానికి తప్ప ఈ advertisement దేనికి వుపయోగపడుతుంది.

5 వేల రూపాల net income వున్నరైతు 10 రూపాలు యిస్తున్నాడు' మేమెంత యిస్తున్నామో అని ఒ పెద్ద అంకెవేశారు 5 వేల రూపాల net income వున్న రైతు 120 రూపాలే pay చేస్తున్నాడని డ్వార్ట యిజ్ మెంటులో వేసిన దానిని యిందులో ఏ యిద్దరైనా ఒకకమిటీగా వేయించి చూడమనండి. అందులో ఎంత నిజమో ఎంత అబద్ధమో తెలుస్తుంది పట్టణవాసులు sales tax pay చేస్తారని distinction తేవడం ఏవిధంగా న్యాయం? Information department వారి అడ్వర్టయిజుమెంటు— అది రెవిన్యూ డిపార్టుమెంటువారు చెప్పారా; లేక Finance department వారు instructions యిచ్చారా? మరి దేనినిబట్టి ఆ advertisement లో ఆ language frame చేశారో అర్థం కావడంలేదు. అయిపోయిందేదో అయిపోయింది. యిటువైన మాత్రం అటువంటివి rever కాకుండా చేయవలసిందని కోరుతున్నాము. Information department అంతబాగా నడుస్తున్నట్లు కనిపించడంలేదు. అసలు 5 వేల రూపాలకు accounts దొరకడంలేదుట. ఫిబ్రవరినెలలో accounts లోపాలు వుండడంవల్ల Director of Trea-

suries కు seal వేశాడనికూడ విన్నాము. ఇది నిజమైతే మన ప్రతిష్టకు భంగం బహుశః యిది నిజం. కారణాలు నేను ఊహించినవి అవునోకాదో కాని అవి మాత్రం fact. ఇది యిట్లా జరగడం మాత్రం కూడ మంచిదికాదు. కొన్ని vacancies వున్నాయట. Officer-in-charge, Information centre విజయవాడ కాళీగా చాలరోజులనుంచి వుందిట. అది fill up కాలేదు. ఉర్దూ ఎడిటర్ పోస్ట్ fill up కాలేదు. Tourism officer post fill up చేయలేదుట. ఈమధ్యలో Deputy Director post కాళీఅయిందిట. ఆ post కు promotion చేస్తారా లేక direct recruitment చేస్తారా? అది నిశ్చయించుకోవాలి. అదీ యిదీ కాకుండా 4-5 మందికి కబురు పంపించి selection చేయడానికి యత్నం చేస్తున్నారట అటువంటి proposal వుంటే విరమించవలసిందని మనవి చేస్తున్నాను. Promotion అయినా చేయాలి, లేకపోతే advertise చేసి result చేయాలి. అదీ యిదీ కాకుండా interview చేసి, result చేస్తామని తోచిన నాలుగుమందికి కబురు పంపించి వారిలో ఒకరినివేయడం మిగిలినవారికి అన్యాయం అవుతుంది openగా advertise చేసినట్లయితే ఉద్యోగస్థులు—యావన్మందీకూడ application పెట్టుకోడానికి వీలవుతుంది. Andhra Pradesh Magazine కూడ చాల improve అయిందని ఇన్‌ఫర్‌మేషన్ మంత్రిగారు చెప్పారు. రెండేళ్ళక్రిందట 6—7 వేల కాపీలు అచ్చుఅయితే యిప్పుడు 14 వేల వరకు అచ్చుఅయిందని చెప్పారు. అంత వరకు సంతోషమే. కాని 14—15 వేలు సరిగా అచ్చుఅవుతున్నాయా లేక కొన్ని మాత్రమే అచ్చయి, యిక్కడ delivery యిచ్చినతరువాత తీసుకువెళ్ళి, వాటినే మరునాడు లెక్కలలో వచ్చేటట్లు చేస్తున్నారా అనేదిఅనుమానంగావుంది 14 వేల కాపీలంటే 2—3 lots లో యివ్వవలసి వుంటుంది. Delivery 6 రోజులనుంచి, 25 రోజులవరకు spread over అవుతోంది అందులోకూడ uniformites లేదు. ఈ packet తీసేటప్పటికి ఎన్ని వేలుంటాయనే లెక్కలేదు. ఇంత period spread over అయ్యేసరికి యిక్కడకు వచ్చినవే యింకొకచోటకు వెడుతున్నాయి. నాకు మున్సిపాలటీల విషయంలో అనుభవంవుంది. ఒకే metal యిక్కడ పోసినదే మరునాడు మరొకచోట లెక్కలలో చూపిస్తూవుంటారు. ఇక్కడకూడ యీ విధంగా జరుగుతోందా? ఒకనెలలో కొన్ని deliveries study చేయించండి ఒకచోట 10 వేలు యిస్తాడు, యింకొకచోట మరో old number 81, మరొకచోట 56. ఈ మాదిరిగా ఎందుకు వస్తున్నది? ప్రెస్సులోంచి రావడంలోనే యిట్లా ఎందుకు వస్తున్నాయి? ఇందులో ఏదోవుంటుంది. తప్పకుండా చూడవలసిందని మనవి చేస్తున్నాను. Printing కు లక్షరూపాయలు అవుతోందిట. లక్షరూపాయలు అవుతున్నప్పుడు Private Printers కు ఎందుకు యివ్వవలసి వచ్చింది? గవర్నమెంటు

ప్రెస్ improve చేసుకోలేమా? ఈమాత్రం Printing గవర్న మెంటు ప్రెస్‌లో చేసుకోలేమా? 65 డిసెంబరు వరకు contract యిచ్చేశారట. ఆ contract complete కాకపోతే పునఃపరిశీలన చేయవలసిందని మనవిచేస్తున్నాను. లక్షరూపాయల కాంట్రాక్టు Private Press కు యివ్వడం న్యాయంకాదు. ప్రభుత్వ ప్రెస్సును improve చేసుకోవలసిందేకాని యీవిధంగా యివ్వకూడదు. Tenders పిలిచారా ఏమాత్రం sizeలో వున్నది highest tender, మధ్యరకంకొండరు ఏదిఅనేది కూడ చూడాలి. ఈ కంట్రాక్టు ఇచ్చుకొన్నవారి కొండరులో చాలహెచ్చుగావున్న ధనికూడ వింటున్నాము. Film కు 20 వేలు యిచ్చారట. ఏడాది అయిపోయింది. ఫిలింకు సంబంధించి ఒక invitation కూడ వచ్చింది. అంతవరకు సంతోషమే. Village voluntary force గురించి—చాల poetic subject. Documentary కి ఎవరు ఎంచారోగాని అది బాగానేవుంది. Accounts విషయం జాగ్రత్తగా చూడవలసి వుంటుంది. Cash balance కు accountsకు సరిపోవడంలేదుట, Director of Treasuries వచ్చి records కు సీలువేయవలసిన అగత్యం నెలాపడిహేనరోజుల క్రిందట వచ్చిందిట. లక్షా 18వేలకు account కనపించలేదుట ఈ subject చాల విస్తృతమైనది ఆంధ్రదేశంలోని పౌరులం మనము. మేము ఏరాష్ట్రానికి వెళ్ళినా ఇదిగో ఆంధ్రరాష్ట్రం, మంచిరాష్ట్రం, మంచిప్రభుత్వం, మంచిప్రజలు, మంచి శాసనసభ అన్న పేరు మనందరికీ ఎచ్చేటట్లుగా ప్రభుత్వం ప్రవర్తించి. ఆ విధంగా మాకు ప్రవర్తించే అవకాశం కలుగజేయవలసిందని నా ప్రార్థన.

శ్రీ వి. సుబ్బయ్య:— అధ్యక్షా ఈ నాడు మన రాష్ట్రంలో—దేశం మొత్తంగా కూడ-ధరలు విపరీతంగా పెరిగి ప్రజానీకం అంతా కూడ ఎలా బ్రతకాలా అనే ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకుంటున్నారు. గత సంవత్సరానికి యీ సంవత్సరానికి ధరలలో నిత్యం 20 రు.లు పవ్వు దినుసులులలో అంతకంటే ఎక్కువగా పెరిగాయి. ఇట్లా ధరలు పెరుగుతుంటే చిన్నచిన్న ఉద్యోగస్తులు జీవితం ఎలా గడవాలి అని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని ప్రశ్నిస్తున్నాను. ధరలు 130 పాయింట్ల వరకూ పెరిగాయి. ఇంకా పెరుగుతున్నాయి. ధరలు పెరుగుతుంటే నిజవేతనాలు తగ్గినట్లేకదా, గ్రామాలలో కూడ ధరలు పెరగడం వల్ల వాటిని అదుపులో పెట్టకపోతే మధ్య తరగతి, క్రింది తరగతి ప్రజల మంచి ఒక ప్రజా వెల్లువ వస్తుందని చెప్పడంలో తప్పులేదు. యిది సత్యం అని చెబుతున్నాను. గ్రామసీమల్లో తిరిగితే ప్రతి యింటి నుంచీ వచ్చే వార్త యిదే. ప్రభుత్వం వీలయినంతవరకు ధరలను అదుపులో పెట్టకపోతే చాల యిబ్బందులు వస్తాయని మనవి చేస్తున్నాను. చిన్నచిన్న ఉద్యోగుల యిళ్ళ గురించి యీ

డిమాండులో యిచ్చారు junior officers 511 మంది waiting list లో వున్నారు. Non-gazetted employees drawing less than 230 per mensem 2,674 మంది list లో వున్నారు Last grade employees 1,358 మంది వున్నారు. తక్కువ జీతాల ఉద్యోగస్థులంతా యిండ్ల వసతి లేక జీతం అద్దెలకు పోస్తుంటే యిక తిండిగింజలు యితర వస్తువులు ఎలా కొనాలో ప్రభుత్వం ఆలోచించాలి. వీలయినన్ని వసతులు N. GOsకు last grade employees కు యిండ్ల విషయంలో కల్పించాలని కోరుతున్నాను ఒక priority list వేర్పాటు చేసింది. ఇంటి కోసం అర్జీ పెట్టుకొని సంవత్సరానికి రెండు సార్లో ఎంతో renew చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఇది సబబుగాలేదు ఇళ్ళు రాని వారికి యిళ్ళు యివ్వడం జరిగిందో లేదో Accommodation Controller కు తెలుస్తుంది యీ ఉద్యోగి పోరపాటున రెన్యూచేసుకోవడం మరచిపోతే యిళ్లురావు. seniority లోలోపయి Junior-most అవుతాడు. కాబట్టి రెన్యువల్ కు అప్లికేషను పెట్టాలనే పద్ధతి తీసేసి ఆ ఆఫీసరే చూచి యిళ్లు యిప్పించేటట్లు చూడాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి పరిపాలనపై అజమాయిషీ లేకుండా ఉన్నది ఇక్కడ జీవోలు పాస్ చేస్తున్నారు అవి క్రింది స్థాయిలో పోయేసరికి అమలుజరగడం లేదు. ఉచాపోరణకు పాస్‌బుక్సు విషయం తీసుకోండి. రైతులకు పాస్‌బుక్సు ఇవ్వాలని ఉన్నప్పటికి ఎక్కడా సక్రమంగా అమలుజరగడం లేదు జీవో ప్రకారం పాస్ బుక్సు ఇచ్చినపుడు పన్ను ఎంత చెల్లిస్తున్నాడో వేసి ఇవ్వాలి. అట్లా ఎక్కడా రైతులకు ఇవ్వడం లేదు. అట్లా ఇవ్వ పోతే పన్ను ఇవ్వకపోయినా పరవాలేదని జీవోలో ఉంది కాని అట్లా అయితే రైతుపడే ఇబ్బందులు మనం చూస్తూనే ఉన్నాము ప్రభుత్వం జీ.వో పాస్ చేసినా వాస్తవంగా రైతుకు అందుబాటులో లేదు రైతునకు సదుపాయం కలగడం లేదు ఇక్కడ పాస్ చేసిన జీవో ప్రజానీకానికి అనువర్తిస్తుందో లేదో అనేది ప్రభుత్వం ఆలోచన చేయాలి అప్పుడే ప్రభుత్వ పరిపాలన సక్రమంగా ఉందని ప్రజలు భావిస్తారు ఇక్కడ ఎన్నో ఉత్తరువులు పాస్ చేస్తాము. ప్రైవేటీలో gang coolies మొదలైన employees వున్నారు. వారికి arrears ఇవ్వాలని ఇక్కడ పాస్ చేసినా అక్కడ arrears ఇవ్వడం లేదు, పాస్ చేసి మీసాలైనది. మాసాలైనా అమలుజరుగక ఎవరికి ఉప యోగం రావలసి ఉన్నదో వారికి రావడం లేదు వీజీవో పాస్ చేసినా సక్రమంగా అమలుజరగడం లేదనేది ప్రభుత్వం గుర్తించి సరిచేయాలని కోరుతున్నాను. రేకే బేబిజరు విషయమై చాలా గ్రంథం ఉంది. కాంపెన్సేషన్ యాక్టు ప్రకారం ఎవరికైతే దెబ్బతగిలితే కాంపెన్సేషన్ యవార్డుప్రకారం 8, 9, 10, సరవన్నారాలైనా కూడా దెబ్బతిన్న victim కు యవార్డు రీత్యా నష్ట పరిహారం

రాక అవస్థపడుతున్నారు. కారణం ఇక్కడ కమిషనర్ అవార్డు పాస్ చేస్తారు; తరువాత రికవరీ సర్టిఫికేటు ఆక్కడ కలెక్టరు ఇవ్వాలి రికవరీ సర్టిఫికేటు యిచ్చే సరికే కొన్ని సంవత్సరాలు పడుతుంది. తరువాత arrears of land revenue మాదిరి వసూలు చేయాలి కాబట్టి executive order డిప్యూటీ కలెక్టరునకో తహసిల్దారునకో పోయేసరికి 8,9 సంవత్సరాలు పడుతుంది. నాకు తెలిసినంత వరకు 8,9 సంవత్సరాలైనా రికవరీ సర్టిఫికేట్లురాక, అవార్డు ప్యాసైనప్పటికి అమలుజరగక నష్టపరిహారం రాక అవస్థపడే వారు చాలా మంది ఉన్నారు. రెడ్ శాపిజంకు ఉదాహరణలు ఎన్నైనా ఉన్నాయి. తెలంగాణాలో ఒక చోట పెద్ద పులి మనుష్యులను తింటూంటే రిపోర్టుపైకి పంపారు. పై ఆఫీసరు అన్ని జిల్లాల ఆఫీసర్లకు పంపారు. అన్ని జిల్లాల ఆఫీసర్ల నుంచి వచ్చేసరికి సంవత్సరం గడచింది. ఈ లోపల ఎంతమంది చచ్చిపోయారో! అలా కాదు ప్రభుత్వ పరిపాలన ఉండ వలసింది. పెద్దపులి మనుష్యులను కరుస్తూంటే వెంటనే వేటగాణ్ణి పిలిపించి కాల్చేటట్లు ఉండాలి అంతేకాని correspondence తో కాలం ఖర్చుచేసి ఏ సంవత్సరానికో పెద్దపులివి కాల్చే ఉత్తర్వులు ఇవ్వడం రెడ్ శాపిజం లక్షణం. ఇటువంటివి చాలా వున్నాయి. కరప్షన్ విషయం తీసుకుంటే రోజురోజూ పెరిగి పోతోంది ఏకాగితం కదలాలన్నా డబ్బు ఇచ్చుకుంటే తప్ప కదలదు, ఈ విషయం సర్వేసర్వత్రా తెలిసిన సత్యం. దానిని ప్రభుత్వం పరిష్కరించకపోతే ప్రభుత్వం ప్రజలను పరిశీలిస్తోందనే విశ్వాసం కోల్పోతారు. దానిని తప్పని సరిగా గుర్తించా లని కోరుతున్నాను పోలీసులు విషయం—ఇద్దరు కొట్లాడుకుని దెబ్బలు తిన్న వాడు పిటిషన్ ఇస్తేవారు డబ్బు ఇస్తేతప్ప కొట్టినవాణ్ణి తీసుకురారు. ఇది రోజూ జరిగేదే. వకీలును కాబట్టి నాకు బాగా తెలుసు. ప్రొహిబిషన్ విషయం అందరికీ తెలిసినదే. రివెన్యూ డిపార్టుమెంటు విషయం—ఒక కాగితం మరొక చోటికి పోవాలంటే ఎంత చేయాలో అందరికి తెలుసు వాటన్నింటిని సర్దుబాటు చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవి చేస్తున్నాను. అఫీషియల్ కరప్షనే కాకుండా నాన్ అఫీషియల్ కరప్షన్ కూడా పెద్ద ఎత్తున సాగుతుంది. నాన్ అఫీషియల్ కరప్షన్‌ను ఏక్కడికక్కడ check up చేయటం పోతే ఏమీ ప్రయోజనం లేదు. పంచాయతీరాజ్‌లోను ఇతరత్రా ప్రజలకు నాన్ అఫీషియల్స్ అంటే విశ్వాసం లేకుండా పోతోంది మనం ఏమి చేయదలచుకున్నా నమ్మరు. సమితు లలో జరిగే కంట్రాక్టులలో అందరూ పంచుకునే విధానం ప్రజలు చూస్తూంటే మనంకట్టేశిస్తులు ఈ విధంగా దుర్వినియోగం అవుతున్నాయి. ఎవరికో ఎల్లయ్య, పుల్లయ్య, మల్లయ్యలకు అన్నింటిలోను భాగాలు, పర్సంటేజీలు, ఈ విధంగా జరుగుతూంటే ప్రజాస్వామ్యంలో ప్రజలకు విశ్వాసం ఎట్లా, రామరాజ్యమా

శ్రేయోరాజ్యమా, ఏ రాజ్యమనే ప్రశ్న ప్రజలు వేసుకోకతప్పదు. దీనికి పరిష్కారం తప్పకుండా మనం కనిపెట్టకపోతే ప్రజలు పరిపాలనా విధానానికే ఎదురుతిరుగుతారనేది గమనించి సర్దుబాటు చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఏమైనా ప్రాలు మాలివుంటే ఆసుపత్రికిపోతే మందు ఇస్తారా అంటే అక్కడి ఇబ్బందులు అంత, ఇంతకాదు, ఆసుపత్రులలో ఈ రోజు అన్నింటికంటె ఎక్కువగా లంచగొండి తనం జరుగుతోంది అని చెప్పాలి నేను కళ్ళారా చూచాను. ఒక స్త్రీ ప్రసవించలేక ఆసుపత్రికిపోతే ఎంత ఇస్తావు అంటాడే కాని మొదట సక్రమంగా చూచి ఆమెవేదన తగ్గించిన తరువాత ఎదో విధంగా అనుకున్నా అర్థం ఉంది. కాని డబ్బు ఇస్తేనే ఆమెను treat చేస్తామనే ఘటనలున్నాయి చాలా హృదయ విదారకమైన విషయం. క్రొత్తగా చెప్పే విషయాలు కావు, అందరికి తెలిసినవే, తెలిసిన విషయాలైనా చెప్పక తప్పదు. ప్రభుత్వ విధానం అట్లా ఉంది. దానిని సక్రమంగా సర్దుబాటుచేసుకోవాలి. మంత్రులు నియోజక వర్గాలకువస్తే ప్రతిపక్ష సభ్యులైనా అక్కడ శాసనసభ్యులు కలుసుకొని మెమోలుఇస్తే తీసుకుని సక్రమమైన సమాధానం చెప్పకుండా ప్రక్కకు పెట్టి ఇతరులతో మాట్లాడితే ప్రజలకు ఎట్లా ఉంటుందో చూడాలి, ఇది కాంగ్రెసు ప్రభుత్వమే, కాదనడంలేదు. కాంగ్రెసు ప్రభుత్వమైనా ప్రజలకే కదా. ప్రజలు ఈ విషయంలో చాలా అసంతృప్తిపడతారని మనవిచేస్తున్నాను. మంత్రులు ఈ విషయాలపై శ్రద్ధతీసుకుని ప్రజలలో ఇది రామరాజ్యం, శ్రేయోరాజ్యం అనే నమ్మకం ఉండేట్లా సర్దుబాట్లు చేయాలని చెబుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. అధ్యక్షా, Heads of State డిమాండుపై వ్యవధి తక్కువ కావడంవల్ల సంఖ్యకు తక్కువ మంది సభ్యులే పాల్గొన్నప్పటికి leaders of parties, ఇతరులు పాల్గొనడం, అనేక విషయాలు చెప్పడం తటస్థించింది. కొన్ని విషయాలు ఇదివరకు చర్చలలోనే individual demands consider చేసినప్పుడు రావడం, వాటికి తగురీతిగా నా సహాయకులు సమాధానం చెప్పడం జరిగింది.

అన్ని మెట్టమొదటిలో ప్రశ్నలు క్రైములో రావడంలేదని సుందరయ్యగారు చెప్పారు. విశ్వనాథంగారు full information రావడంలేదని చెప్పారు. ప్రశ్నలకు సమాధానం మేం సాధ్యమైనంతవరకు ఎంత త్వరితంగా తెప్పించాలని ప్రయత్నం చేస్తున్నామో నేను వేరే చెప్పవలసిన అవసరంలేదు. ఒక్కొక్కసారి ప్రశ్నలకు వచ్చేటటువంటి information ప్రశ్నపైన ఆధారపడి ఉంటుంది. Details, cover చేయవలసివచ్చినప్పుడు ఆలస్యం జరగవచ్చు. కాని ఒక మాట

మట్టుకుగట్టిగా మనవిచేయగలను. ఏదోలే చేద్దాం అన్నో evade చేద్దాం అన్నో లే పోతే అధికారులు ఆలస్యంచేస్తుంటే చర్యతీసుకోకుండా ఉంటున్నామనుకుంటే పొరపాటవుతుందని మనవి చేస్తున్నాను. అందులో కూడా ప్రశ్నలకు Information యిచ్చేటప్పుడు ఆ ప్రశ్నకు ఇచ్చే Information తోపాటు ఏదైతే సప్లిమెంటరీస్ రావడానికి అవకాశం ఉందో anticipate చేసి information యివ్వమని కోరడం ఆ మాదిరిగా సప్లిమెంటరీస్‌కి అవకాశం ఉండేటట్లు దానిలో information elicit చేయడానికి అవకాశం ఉండేటట్లుకూడా చేయడం తటస్థిస్తూనే ఉంది ఒక్కొక్కప్పుడు కొన్ని సమయాలలో ఎక్కడయినా ఒక ప్రశ్నకు information లే పోవడం కూడా ఉండవచ్చు. అంత మాత్రంచేత ప్రతి ప్రశ్నకు గాని అన్ని ప్రశ్నలకుగాని సరియైన information లేదని అనుకోవడం పొరపాటు అవుతుంది. Call attention motion గురించి సుందరయ్యగారు చెప్పారు. విశ్వనాధంగారు చెప్పారు. ఏదో మేము చెప్పేది ఒకటి call attention motion మీద మేము అప్పుడప్పుడు extemporeగా మాట్లాడుతాం. మంత్రిగారు సమాధానం చెప్పేది ఇంకోటిగా ఉంటుంది అనడం కూడా వాస్తవికంగా చూసినప్పుడు అట్లా ఉండదని నేను అనుకుంటున్నాను ఎందుకంటే call attention motion యిచ్చినప్పుడు ఒక్కొక్కపారి bareగా ఏదో ఇస్తున్నారు. ఇచ్చినప్పుడు ఎక్కువ వ్యవధి యివ్వకుండా సమాధానం చెప్పమంటారు. రెండు రోజులైనా ఆలస్యం కాకుండా సమాధానం తెప్పించడం ఉంటుంది. అందుచేత notice యిచ్చినప్పుడే vagueగా చెప్పకుండా వారు చెప్పదలచుకున్న ఉపన్యాసంలోని పాయింట్లు ఒకటి, రెండు, మూడు అనే మాటగావస్తే ఒక రోజు వ్యవధి యిస్తే తెప్పించడానికి అవకాశం ఉంటుందని నేను మనవి చేస్తున్నాను Information యివ్వకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో జరగడంలేదు. ఏదో information అడిగినారనుకోండి. వెంటనే శ్రీకలెక్టరీ, హెడ్ ఆఫ్ డిపార్టుమెంటునుండి టెలిగ్రాము ద్వారా టెలిఫోను ద్వారా మెసేజెస్ యిచ్చి తెప్పించుకోవడం జరుగుతోంది. మా దగ్గర ఎంతవరకు information ఉంటే ఆ రోజు వ్యక్తిగతంగా సాధ్యమైనంతవరకు సంపాదించుకొనడానికి వీలుండే అప్పుడు అది చూచిచేస్తున్నామని మనవి చేస్తున్నాను. లేడీ సత్యాగ్రహి విషయం విశ్వనాధంగారు చెప్పారు. Baselessఅని మంత్రిగారు చెప్పారు. ఆ word చాలా strong అని చేప్పారు. తరువాత కమ్యూనల్ కూడా జరిగింది. లేడీ సత్యాగ్రహి ఉన్నప్పుడు women police మాత్రమే వారితో deal చేస్తారు. కాని women police active గా deal చేసినప్పుడు వారి rear guardగా men police ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. అంత మాత్రంచేత men police స్త్రీలను వారిని ఏదో manhandle చేస్తారని గాని ఏదో

obstruct చేస్తారని కాని ఉద్దేశ్యంకాదు. Women police ఉంటారు. ఉన్నప్పటికీ కూడా వెనకగా కొంత మంది men police ఉంటారు. ఏవయినా పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆరు ఏడు మంది women police ఉండి deal చేయలేని situation వచ్చినప్పుడు వారు watch చేస్తూ జోక్యం కలిగించుకోవలసిన అగత్యం ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— ఈ సందర్భంలో రాజగోపాలనాయుడుగారు యిచ్చిన ఫోటోగ్రాపు ముఖ్యమంత్రిగారు చూచారా? అక్కడ ఏమి యిబ్బంది వచ్చింది? అడవారు manage చేయలేకపోతే మగవారు సహాయం చేయడానికి వచ్చినట్టుందా? లేకపోతే ఆడ సత్యాగ్రహికి మగ ఆఫీసరుకి మధ్య ఏదయినా obstruction ఉందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: నేను ఫోటోగ్రాఫ్ చూడలేదనుకోండి. చూసినటువంటి నరసింహారావుగారు తరువాత చెబితే I. G P.ని పిలిపించి కనుక్కోవడం జరిగింది. నేను ఎందుకు మనవి చేస్తున్నానంటే ఎప్పుడైతే తృప్తికరంగా ఉండదో లేకపోతే ఎప్పుడైతే information కావాలని అనుకుంటామో మేము చదివి కూర్చోవడంలేదు. పైనకూడా information సేకరించడానికి తృప్తిగా జరిగిందో లేదో కనుక్కోడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పడానికి మాత్రమే మనవి చేశాను తరువాత సుందరయ్యగారు అసెంబ్లీ సెక్రటేరియటు గురించి చెప్పారు ఈ మధ్య ప్రశ్నోత్తరాల సైములో రెండు మూడు మాసాల క్రిందటే వచ్చింది Article 187 of the Constitution క్రింద యిదివరకు కొంత కార్యక్రమం చేయబడినది ఇదివరకు స్పీకరుగారి సైములో కమిటీగా ఏర్పడి చర్చించి కొంత కార్యక్రమం చేయడం జరిగింది దాని తరువాత స్పీకరుగారు ఇక్కడ చెప్పినారు. ఏదయినా విచారణచేసి అవసరంవస్తే నేను షల్లా సూచనలు చేస్తాను అన్నట్లుగా అసెంబ్లీలోనే చెప్పడం జరిగింది వారు ఏదయినా సూచనలు యిస్తే దానిని చేయడానికి నిరాక్షేపణ. కాని జరుగుతున్న పరిస్థితులు సక్రమంగా జరుగుతున్నాయి. లెజిస్లేచరు సెక్రటేరియటుకిగాని జి. ఓ. డి కిగాని ఘర్షణలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: వారి attempt విఫలమైనదని చెప్పారు. గవర్నమెంటు వినడంలేదు, విఫలమైనదని చెప్పారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: మమ్ములను ఎప్పుడూ ఆపివేయట్లులేదు వారికి ఎక్కడ చెప్పారో నాకు తెలియదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— House లో చెప్పారు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:— సరే. కొంచెం obstruct చేయకుండా ఉంటే సాఫీగా చెబుతాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మీరు yield అయినారు కనుక అడుగుతున్నారు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:— నేను yield కాలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— తెన్నేటి విశ్వనాధంగారు అడిగినప్పుడు yield అయినారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— yield అయినప్పుడు సరే. తరువాత అధ్యక్షా, N.G.Os. యొక్క pay scales గురించి సుందరయ్యగారు చెప్పారు. ప్రత్యేకంగా సమాధానం చెప్పనవసిన అవసరం లేదనుకుంటాను. ఇదివరకు వారు చెప్పినట్లు మొట్ట మొదటి పే కమిటీకో వారున్నారు. సాధ్యమైనంతవరకు ప్రయత్నం చేసినాము 1961లో merge చేసినాము. Two man committee వేసిన ము. Dearness Allowance increase చేసినాము ఇవన్నీ కలిసి మన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 11 1/2 కోట్ల రూపాయలు పెంచినాము, అని మొట్ట మొదటే సమాధానం చెప్పినారు కాని ఇది ఎప్పటికప్పుడు వచ్చేటటువంటి సమస్య అనుకోండి. దీనికి ప్రత్యేకంగా ప్రభుత్వం సిన్నగాకి మొన్న రెండుకోట్ల పదునెనిమిది లక్షలవరకు శాంక్షను చేయడం జరిగింది. ఇంకా వేరే అవకాశం చేయడానికి వీలులేదని చెప్పాను. దీనికి సెంట్రలు గవర్నమెంటుకి మనం చెబుతూనే వచ్చాం. Service గురించి మనరాష్ట్రానికి సంబంధించినంతవరకు సంతోషమయిన విషయం ఏమంటే మనకు ప్రభుత్వానికి డబ్బు ఎక్కువ ఉందని మన ప్రభుత్వోద్యోగులకు ఒకరకంగా యివ్వడం లోకల్ బాడీస్‌కి ఒకరులు తక్కువగా ఉన్నాయని వారికి తక్కువ రేట్లు యివ్వడం అనేది మనరాష్ట్రంలో పెట్టుకోలేదు. ఉద్యోగం లోకల్ బాడీస్‌లో చేసినాసరే గవర్నమెంటులో చేసినాగాని ఒకటే పద్ధతిలో జరగాలని వారికి ఆ స్కేల్సు యివ్వాలని ఏ benefits వారికి confer చేస్తున్నదో వాటినే లోకల్ బాడీస్ employees కి యివ్వాలని నిర్ణయం చేసుకుని సకమమైన పద్ధతిని చేస్తూనేఉన్నాం. అదే కేంద్రప్రభుత్వానికి కూడా చెప్పడం జరిగింది.

(Mr. Speaker in the Chair)

వారు వే కమీషనుని ఏర్పాటు చేసినప్పుడు నేను "ఉద్యోగుల జీతాలు గవర్నమెంటు ఆర్థికపరిస్థితులపైన కేవలం ఆధారపడి ఉండడానికి వీలులేదు. మీరు

కావాలంటే places మదరాసులో ఉంటే, బొంబాయిలో ఉంటే కలకత్తాలో ఉంటే ఎక్కువ ఖరీదైన ప్రాంతంలో ఉండేవారికి ప్రత్యేకముగా సౌకర్యం చేయండి కాని మొత్తంస్కేల్సు ఒకటేమాదిరిగా ఉండాలి" అని చెప్పడం జరిగింది. వారికి ఏదో ఎక్కువ వనరులు ఉన్నాయి, ఎక్కువడబ్బు ఉంది, ఎప్పటికప్పుడు dearness allowance ను increase చేస్తున్నాం. మనకంటె ఎక్కువ increase చేస్తున్నాం అని వారు increase చేసి మనలను ఇరుకు పరిస్థితులలో పెట్టడం న్యాయం కాదనికూడా చెప్పాము అందులో నేను పదేపదే అసోసియేషన్సులో చెప్పినా ఇక్కడ చెప్పినా ఒకటేమాట. ఏదో పదిరూపాయలు అయిదురూపాయలు ఎంతయినా కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వంగాని పెంచుచేసినంతమాత్రాన యీ సమస్య పరిష్కారం కాదనికూడా చెప్పడం జరిగింది ఇది ఒక vicious circle లోకి పోతుంది. వారు ఒక పదిరూపాయలు పెంచుచేయగానే సాయంత్రానికి మా రెంట్లురేటు high గా పెరిగిపోతుంది Real benefit employer కి దొరకడంలేదు. ఇదివరకు ఎంత ఎక్కువ మనం వారికి యిస్తూవచ్చామో ఆ benefit employer కి దొరకడంలేదు. దానికి వేరేమార్గాలు అన్వేషించాలి. లేపోతే vicious circle అవుతుంది. ఇవ్వాళ 10 రూపాయలు increase చేస్తే benefit లేదు. పదిరూపాయలుయిస్తే కోట్లకొలదిరూపాయలు ఇంకొక సెక్షనులోకిపోవడం real benefit ఎవరికి intend చేస్తున్నామో వారికి రావడంలేదు. వేరే పద్ధతులు అన్వేషించవలసిన అవసరముంది Prices control గాని దీనిలో తీసుకోవలసిన చర్యలలోగాని శాశ్వతమైన నివారణ ఉంటేతప్ప vicious circle లోకి పోతే ఏమీ ప్రయోజనంలేదని వారికికూడా చెప్పడం జరిగింది. వారికి ఇంకొకమాట ఖచ్చితంగా చెప్పడం జరిగింది.

కేంద్రానికి ఆదాయము ఎక్కువ వస్తున్నదని మాటిమాటికి పెంచుకొంటూ రాష్ట్రప్రభుత్వాలను ఇరుకపరచడము గుంచిదికాదు కేంద్రము పదయినా చేయదలచుకొన్నపుడు రాష్ట్రప్రభుత్వాలకుకూడ ఆర్థికముగా సహాయపడవలసిన అవసరము వుంది అని కేంద్రప్రభుత్వానికి చెప్పడము జరిగింది అనేమాట ఖచ్చితముగా మననిచేస్తున్నాను. చిన్నవిషయాలు చెప్పారనుకోండి. బూబిల్‌హిల్స్ విషయము, పశ్చేవిషయము రెవెన్యూ మినిష్టరుగారు ఇదివరకే సమాధానము చెప్పారు. తెలుగును అధికారభాష చేయడానికి ఎంతకాలము పడుతుందని సుందరయ్యగారు చెప్పారు మొన్ననే సమాధానము చెప్పాను తెలుగు టైపురైటరు కీబోర్డును 2, 3 మాసాలలో settle చేసుకోగలమని అనుకొంటున్నాను, సౌకర్యాలు పక్రమముగా ఏర్పాటు చేసుకొనవచ్చు. ఇదివరకు వున్న ఆఫీసరు కొన్ని సిఫార్సులు

చేసివున్నారు వాటికి అనుగుణముగా మాట్లాడుకోడానికి అవకాశము వుంది: అభివృద్ధి పరచాలనే ప్రభుత్వ ఉద్దేశ్యము ఈ శాసనసభలో చాలసార్లు చెప్పబడింది. కొంతవరకు మందకొడిగా వున్నమాట నిజమే. చురుకుపరచడానికి మనము ప్రయత్నము చేయాలని మనవిచేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంటు encroachment ఎక్కువ అవుతోందని చెప్పారు. ఆ అభిప్రాయాన్ని ఇక్కడ అనేకసార్లు చర్చ చేశాము. Decentralisation కావాలని స్టేటుగవర్నమెంటు ప్రయత్నము చేస్తూంటే, చట్టాలుచేస్తూ కార్యక్రమాలను అమలుపరుస్తూ వుంటే సెంట్రలైజ్ చేయాలని స్టేటుసబ్జెక్టును concurrent subjects గాని తీసుకొనిరావడానికి కేంద్రము ప్రయత్నము చేయడము బాగాలేదని, రాష్ట్రప్రభుత్వము తరపున నిరోధించగలమని మనవిచేస్తున్నాను. Sales tax విషయములో ఇప్పటికి 8, 4 సార్లు కమిటీలు వెట్టడము జరిగింది ఏమైనాసరే ఒప్పుకోడానికి వీలులేదని చెప్పాము. Income Tax collections కంటె sales tax collections ఎక్కువ. Sales tax collections 85%, 90% వుంది అని ఖచ్చితముగా చెప్పడము జరిగినది. Education subject ని concurrent subject చేస్తామని అంటే దానిని కూడ ప్రతిఘటించాలని అనుకొంటున్నాము. అసలు provincial autonomy వున్నదా లేదా? ఇది federal structure లేక unitary structure అనే అనుమానము కలుగుతూనేవుంది. ఇది కేంద్రము ఆలోచించవలసిన విషయము ఇటువంటి encroachment అనవసరము. దీర్ఘదృష్ట్యా చూసినప్పటికి ఇది అనవసరమని మనవి చేస్తున్నాను సెంట్రల్ ప్లానింగ్ వుంది. మనము ప్లానింగులో వున్నాము. అందరము బద్ధులమే. Coordination కోసము మనము ఒక సంస్థను ఏర్పాటు చేసుకోవచ్చు. ఉన్న లోపాలను సరిదిద్దుకోవచ్చు. ఎదయినా ఒక uniform pattern ని తీసుకొని రావడానికి ప్రయత్నము చేయవచ్చును తప్ప కేవలము అధికారమంతా హస్తగతము చేసుకొనడముద్వారానే కార్యక్రమము నిర్వహించబడుతుంది. అని అనుకొంటే చాల పొరపాటు అది enroachment అవుతుంది. Centralisation అవుతుంది unitary structure అని తేలుతుంది. ఇది గవర్నమెంటు ఒప్పుకొనే విషయము కాదని మనవిచేస్తున్నాను. యూనివర్శిటీ అమెండింగ్ బిల్లుగురించి చెప్పారు Education demand సందర్భములో వచ్చినపుడు దీని విషయములో ఒక కమిటీ వేయాలని – interference అవడానికి వీలులేదు అనుకోండి peoples, representations యొక్క voice కొంతవరకు వుండేట్లుగా చూడవలసిన అవసరము వుంటుందేమో అనే ఖాపరము మనకువుంది అని విద్యాశాఖా మంత్రిగారు దాని సందర్భములో చెప్పుతారని మనవిచేస్తున్నాను.

మంత్రులు ధర్మదర్శనము ఇవ్వాలని విశ్వనాథంగారన్నారు మంత్రులు పర్యటనకు పోయినపుడు బ్లిక్ మీటింగ్సులో వుంటేతప్ప, లేనికాలములో రాత్రి 11, 12 గంటలవరకు ధర్మదర్శనము తప్ప ఇంకేమీలేదని మనవిచేస్తున్నాను. కాంగ్రెసు సభ్యులే రావాలనిలేదు. శాసనసభ్యులే రావాలనిలేదు. ప్రజలు ఎవరు వచ్చినా ఏ పార్టీతరపున వచ్చినా, వ్యక్తులుగా వచ్చినా, ఏ representation చేసినా, మాకువున్న వ్యవహారాలతో వింటున్నాము అనేకమంది కమ్యూనిస్టు సభ్యులు కలుసుకొని represent చేశారు. గ్రామాలకు పోయినపుడు దారిపొడుగునా నిలబడి car ని ఆపి, representations ఇవ్వడము, వాటిని మంత్రులు తీసుకొనడము, వారుచెప్పే మాటలు వినడము, ఏ కార్యక్రమము చేయవలసి వుంటుందో దానిని చేయడము జరుగుతోంది ప్రత్యేకముగా మంత్రులు ఎవరికో interviews ఇస్తారు ఇంకొకరికి ఇవ్వడములేదనే మాటలేదు. హైదరాబాదులో మంత్రులు 15, 16 గంటలు పనిచేస్తూంటే 10 గంటలకాలము interviews లే సరిపోతుంది. దానికి హద్దుఅనేది ఏమీలేదు. ధర్మదర్శనము అనేదానికి ఏదయినా అర్థమువుంటే అది మంత్రులదగ్గరే వుందని ఖచ్చితముగా మనవిచేస్తున్నాను.

విజయనగరం సబ్ కోర్టుసంగతి చెప్పారు. ఏదయినా సమాధానము చెప్పినపుడు మంత్రులు సాధారణముగా కాంగ్రెసు సభ్యులయొక్క పేర్లు జతచేర్చి సమాధానము చెబుతున్నారు అని విశ్వనాథముగారు చెప్పారు. ఇప్పుడు విజయనగరం సబ్ కోర్టు వుంది అనుకోండి, ఇంకొక కార్యక్రమము వుంది అనుకోండి. ఇక్కడ విజయనగరంనుంచి వచ్చిన శాసనసభ్యులు వున్నారు. వారు కాంగ్రెసు సభ్యులు కావచ్చు. అప్పొజిషన్ సభ్యులు చేసినంత ఉపన్యాసము చేయడానికి వారికి అవకాశములేదు. అందువల్ల వారు written representation చేయవలసి వుటుంది. అక్కడ వకీళ్ళు ఇచ్చినదో, పామాన్యప్రజలు ఇచ్చినదో, లేక వారి ఆముఖతముగా వచ్చినవో representation ఇవ్వవలసి వుంటుంది అలా ఇచ్చిన కాగితాలు ఆ concerned file లో వుంటాయి. ఒక question ని సుందరయ్యగారు raise చేశారనుకోండి, విశ్వనాథంగారు raise చేశారనుకోండి. కాంగ్రెసు సభ్యులు raise చేశారనుకోండి. ఇవన్నీ ఒక file లో వుంటాయి. సుందరయ్యగారు raise చేశారు. కాంగ్రెసు సభ్యులు raise చేశారు అని చెప్పడములో పొరపాటులేదు. ఏమయినప్పటికి ఈ వమస్యను తగిష్కరించవలసిన అవసరము వుంది. కాంగ్రెసు సభ్యునికి ప్రత్యేకమైన ఆధిపత్యము, గౌరవము ఇస్తూన్నామే అనేభావముకూడా వుండవలసిన అవసరములేదని మనవిచేస్తున్నాను.

ఇక corruption గురించి ఎన్నిసార్లు ఇక్కడ చర్చలు జరిగినవో, ఎన్ని సార్లు సమాధానాలు చెప్పబడినవో లెక్కలేదు అయినప్పటికి ఒకమాట మనవి చేస్తాను. Corruption కొంతవుంది ఒప్పుకోవలసినదే ఎవ్వరూ కాదనడము లేదు. వారు చెప్పినట్లు మొదట 2, 3 అంశాలు consider చేయాలి ఒక వ్యక్తి చేతుల్లోవున్న అధికారము patronage గా వున్నదో దానిని సాధ్యమైనంతవరకు institution గా మారిస్తే కొంతవరకు patronage తగ్గుతుంది Corruption కు అవకాశాలు తగ్గుతాయి. తహశీల్దారు చేతుల్లోనో, B.D.O చేతుల్లోనో అధికారాన్ని కేంద్రీకృతముచేసి patronage కి అవకాశము ఇచ్చాము అనుకోండి. పరిపాలనలో ఒక అధికారికిగాని, మంత్రివర్గానికిగాని ఒక లెవెల్‌లో discretion ఇవ్వవలసిన అవసరముంది ఒకవ్యక్తి నిరంకుశముగా తన యిష్టమువచ్చినట్లు ప్రవర్తించకుండా 4, 5 మంది సభ్యులచేతుల్లో, ఒక సబ్‌కమిటీ అనండి, జనరల్ కమిటీ అనండి— పెట్టినపుడు కొంతవరకు patronage తగ్గి, తద్వారా corruption తగ్గడానికి అవకాశము కలుగుతుంది అనే ఒకభావమువుంది. దానితో కొన్ని కార్యక్రమాలు చేసుకొన్నాము. Decentralisation of administration లోనే committee administration అని పెట్టుకొన్నాము. గ్రామాలలో ఎరువులు పంచినా, అప్పులు ఇచ్చినా, బావులు sanction చేసినా, రోడ్లువేసినా ఏ కార్యక్రమము చేసినా అది పంచాయతీ సమితి అనండి. జిల్లాపరిషత్తు అనండి— ఒక instruction చేస్తున్నది తప్ప కేవలము ఒక అధికారి చేతుల్లో కేంద్రీకృతముచేసి చూడమని చెప్పేపద్ధతి క్రమేపీ తగ్గించుకొంటూ వస్తున్నాము. అది ఒక పద్ధతి.

అది కొంత వరకు దానికి సమాధానం అడ్మినిస్ట్రేటివ్ డిలేస్ గురించి జవహర్‌లాల్ నెహ్రూ అనేకసార్లు చెప్పారు, డిలేవల్ల కొంతవరకు కరప్షన్‌కు అవకాశం వుంది అది తగ్గించటానికి ప్రయత్నం చేస్తున్నాము ఇదివరకు అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటి వేశాము. కొంతవరకు సర్దుబాటు చేశాము. సెక్రటేరియట్‌లో ఆర్గనైజేషన్ మెథడ్స్ డివిజన్‌ను పెట్టుకొని ఫైల్స్‌డిలె కాకుండా శీఘ్రంగా నిర్ణయాలు చేయటానికి ప్రయత్నం చేశాము. అంతసంతృప్తి కల్గటం లేదు. కాబట్టి ఒక ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటి అఫీషయల్, నాన్ అఫీషియల్‌తో వేసుకొన్నాము. కార్యక్రమాలకు భంగంరాకుండా తొందరపాటులో ఒక సమస్యను న్యాయంగా ఆలోచించి విచారణ చేయకుండా వుండే పద్ధతిలో కాకుండా అనవసరమైన డిలెకాకుండా చేసే పద్ధతిలో మనం అమలు పరచుకొన్నాము. కాని ఒక్క రోజుల్లో డబ్బుతో సంబంధించిన సమస్యలు కాని, ఇతర సమస్యలు కాని ఏ విచారణలేకుండా సమగ్రమైన కన్సిడరేషన్ లేకుండా చేస్తే

ప్రమాద పరిస్థితులకు దారితీస్తాయి తొందరగా చేయటానికి మార్గాలను జిల్లా లెవెల్‌లో హెడ్ ఆఫీసెస్ లెవెల్‌లో సెక్రటేరియట్ లెవెలో మాకు సూచించండి మేము ఒప్పుకోటానికి సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను. యాంటి కరప్షన్ డిపార్టుమెంటు వుంది., అది మన రాష్ట్రంలో రెండు సంవత్సరాలకు ముందు నుండి పని చేస్తున్నది. అనుకొన్నంతగా వారు యాక్షన్ తిసికొన్నారా లేదా అన్న విషయం అట్లా వుంచండి అనేక కేసులలో ట్రాప్స్ వేయటం సక్రమంగా కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని నేను ఖచ్చితంగా చెప్పగలను వారు సిఫార్సు చేసిన ఏ ఒక్క కేసులో కూడా ప్రభుత్వం ఒక ఆఫీసరును మనస్సులో పెట్టుకొని కాని అభిమానించి కాని ఇంటర్ ఫియర్ అయి మీసిఫార్సు న్యాయమైనది కాదని అడ్డుతగల లేదని మనవి చేస్తున్నాను యింకా వారు చేసిన సిఫార్సు మందగొడిగా, లేక ఇన్వెస్టిగేషన్‌కు తగురీతిగా లేకపోతే కఠినమైన చర్య ఎందుకు తీసికోలేదని రిమార్క్స్ చేశాము. కాని ప్రభుత్వం జోక్యం కలుగజేసుకొని డిలెచేయలేదని మనవి చేస్తున్నాను. విజిలెన్స్ కమీషన్ గురించి విశ్వనాధం గారు చెప్పిన దానికి నేను మనవి చేస్తాను. We don't want to move in the matter అంటే నేను కారణం మనవి చేశాను. యాంటి కరప్షన్ డిపార్టుమెంటు కొంత మంది ఆఫీసర్స్‌తో న్యాయస్థులు, రికార్డు జాగావున్న ఆఫీసర్స్‌తో డ్రాఫ్ట్ చేశాము. దానిలో ఒకరిద్దరు చెడ్డవారున్నారేమో నేను చెప్పలేను కాని స్పెషల్‌గా ఏరుకొని వేసినవారే వున్నారు. విజిలెన్స్ కమీషన్ గురించి నందా గారు చెప్పినప్పుడు we don't want to move in the matter అన్నానంటే ఒక్క single man తో వేసే కమిటితో మన ఆర్గనైజేషన్ ఎట్లా improve అవుతుందని ఒక రిటైర్డ్ హైకోర్టు జడ్జినో ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరునో లేక యింకొకరినో one man తో విజిలెన్స్ కమీషన్‌ను వేసినంత మాత్రాన జరిగేది ఏమిటి? ఆయనతో వున్న కార్యక్రమాన్ని చురుకుగా జరపటానికి అవకాశం వున్నదా? అందుకే మనం ఊరికే బాడీస్‌ను క్రియేట్ చేసుకొంటూపోతే లాభం ఏమిటి?— మనకు యాంటికరప్షన్ డిపార్టుమెంటు వుంది. ముఖ్యంగా మన కార్యక్రమం చురుగ్గా ఎట్లా సాగుతుందని ఆలోచించాలి. అంతమాత్రాన మేము నిర్లక్ష్యం చేస్తున్నామని కాదు. అన్నిటికంటే ముఖ్యమైంది. కాన్‌స్టిట్యూషన్‌లో లీగల్‌గా వున్న సేఫ్‌గార్డ్స్ in favour of employee వున్నందువల్ల కొన్ని కార్యక్రమాలు అసాధ్యం అవుతున్నాయి చాలా ఆలస్యం అవుతున్నది నేను ఇదివరలో హోమ్‌మినిష్టరుగా వున్నప్పుడు లాల్ బహదుర్ శాస్త్రి గారికి చెప్పాను. నిందితుడు ఎవరు కాని ఉద్యోగస్థుడు కాని ప్రైవేటు వ్యక్తికాని తప్పకుండా అతనికి సమాధానం చెప్పుకోటానికి అవకాశం వుండాలి సమాధానం చెప్పుకోకుండా అతన్ని

punish చేసే కార్యక్రమం డెమోక్రసిలో లేదు. సమాధానం చెప్పుకోటానికి అవకాశం ఇవ్వాలి. కాని అకుగడుగునా మనల్ని ఇబ్బంది పెట్టటానికి ప్రయత్నం చేయటానికి కాన్‌స్టిట్యూషన్‌లో అతనికి safe guards వున్నాయి. వాటిలో కొంచెం సడలించండి వేల కొలది కేసులు పెట్టాలంటే సాధ్యం కావటం లేదు. రిట్స్ వేసి, స్టేలు తెచ్చుకొని డిస్‌మిస్ అయినవారు అనేకమంది 2 సంవత్సరములు తరువాత వారికి అల్లుళ్ళమాదిరి తిండిపెట్టి అంతకాలం జీతం ఇచ్చిన సంఘటనలు నాకు తెలుసును

మేము నిస్సహాయులం దీని గురించి కేంద్రప్రభుత్వం ఆలోచించవలసివుంది. కేవలం ఒక హైకోర్టు లేక ఒక సుప్రీంకోర్టు జడ్జినో, తీసుకువచ్చి వేసినంత మాత్రాన రెండు సంవత్సరాలలో ఎరాడికేషన్ అవుతుందంటే నాకు నమ్మకం లేదు. ఏ విధంగా డిలేస్ తగ్గించాలని ఆలోచించాలి. ప్రజలు కోర్కెలు శీఘ్రంగా తీర్చాలను కొంటున్నాము దానికనుగుణంగా మన చట్టాల్లోని rules మార్చుకోవాలి కాన్‌స్టిట్యూషనల్‌గా లీగల్‌గావున్న అనేకమైన అబ్‌స్ట్రక్షన్స్‌ను సడలిస్తే కాని, అంతసులభంగా జరగదని మనవి చేస్తున్నాను. ఈ మధ్య నేను ఒక కేసు చూశాను, మేము సస్పెండ్ చేశాము. ట్రిబ్యునల్ డిసిప్లైనరి ప్రొసీడింగ్స్‌కు పోయింది అనరబుల్ ఈక్విటల్ అన్నారు. మేము ఏమి చేయాలి? చూనిని ధిక్కరిస్తే కోర్టుధిక్కారము. ఉద్యోగి మీద యింకో చర్య తీసుకొంటే ఏదో చేశారనే అపాదన అందువల్ల కొన్ని లిమిటేషన్స్‌వర్క్ చేయవలసివస్తున్నది. అరదుకు తప న్యాసాలు చెబితే ప్రయోజనం లేదు. అందుకు in State sector తీసుకోవలసిన చర్యలు మనం తీసుకోవాలి. అందుకు ప్రయత్నిస్తున్నాము. ఇన్‌స్టిట్యూషనల్ ఛేంజెస్ చేస్తున్నాము. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌ను చురుకుగా కొనసాగటానికి ప్రయత్నిస్తున్నాము. డిపార్టుమెంటును స్ట్రెంథెన్ చేయటానికి ప్రయత్నిస్తున్నాము. మంచి వారిని వేయటానికి ప్రయత్నిస్తున్నాము. చట్టానికి కాన్‌స్టిట్యూషన్‌కు లోబడి ఎంతవరకు వీలుందో అంతవరకు చర్యతీసికొంటామని మనవి చేస్తున్నాను.

అలాగే అధ్యక్షా ఇంకో ముఖ్యమైనటువంటి విషయం భూమిశిస్తును గురించి నేను మనవి చేస్తాను. ఇప్పుడు ఆది పేదో సుందరయ్యగారు డెక్కన్ క్రానికల్‌లో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి వచ్చినటువంటి రిపోర్టును వారు చదివి ఆరంభించి నిజమేనా కాదా అన్నారు. అదికొంచెం loose గా ఉన్నదన్ని చెప్పవలె. తమరు దురుద్దేశంతో వారు ఏమోచేశారనికాదు, లేకపోతే ఏదో ముఖాముఖి మాట్లాడుకునేటప్పుడు ఏమైనా పొరపాటులు క్షీస్తే వస్తుండవచ్చు.

గాని నేను ఇప్పుడు ఖచ్చితంగా మనవి చేసేది ఏమిటంటే–బంజరులాండ్స్ గురించి చెప్పి నాను ఇదివరకే నేను మళ్ళీ clear గా చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. బంజరులాండ్సులో గైరాన్ విషయం తమకు మనవి చేస్తున్నాను. ఇక్కడ రీజినల్ కమిటీ 5% కు reduce చేయవలసినదని unanimous గా తీర్మానం చేసినది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది దానిని సడలించడానికి ఏమైనా అనుకూలత ఉన్నదా లేదా అనేటటువంటిది ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను ఇప్పుడు శివాయి జమీదార్సు ఎవరైతే ఉన్నారో objectionable land ఉన్నప్పటికి కొన్ని సంవత్సరాల నుంచి వాళ్ళ అనుభవంలో ఉన్నప్పుడు అందులో ఇది వరకేదో మళ్ళీ మనకు ఒక రూల్ ఉన్నది. 2 1/2 acres wet 5 acres dry లోపు ఉన్నవాళ్ళకే ఇవ్వాలి అంతకుపైన ఆస్తిపండి అక్రమిస్తే ఆటువంటి వాళ్ళకు ఇవ్వకుండా consider చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. అందులో ఆ సందర్భంలో నేను చెప్పినది ఏమిటంటే ముఖ్యంగా ఈ revenue ఈ ఖాండ్ విషయంలో మనం ఏదో లెక్కల్లో ఎట్లా ఉన్నదో ఏమో కాని అంతసులభంగా ఏదో ఈమాత్ order వేస్తే లేపు ప్రొద్దున అమలుకు వచ్చిన దని అనుకోవడం కూడా చాల పొరపాటు అని నేను మనవి చేస్తున్నాను ఇప్పుడు అధ్యక్షా, ఈ భూమి ఇదివరకు వారు చెప్పినారు ఇన్ని లక్షల ఎకరాలు అన్ని లక్షల ఎకరాలు అని నేను దానికి సంబంధించి చెప్పినాను కొన్ని లక్షల ఎకరాలు ఉన్నమాట నిజమే కాని ఇది ఏదో unoccupiedగా ఉన్నది. ఏదో ఎవరూ దీనిని occupy చేయలేదు అనుకోవడం పొరపాటు అది authorised occupation అనండి unauthorised occupation అనండి కుంటపోరంబోకులు దున్నడం అనుకోండి, గైరాములు దున్నడం అనుకోండి unauthorised గా illegalగా occupation లో ఉన్నదని నేను మనవిచేస్తున్నాను, అందుకని నేను ఇప్పుడు చెప్పేది ఏదైతే unobjectionable గా ఉన్నదో కొన్ని సంవత్సరాల నుంచి ఎవరైతే చేసుకుంటున్నాడో దానిని మనం ఆలోచించి unobjectionable గా ఉన్నచోట ఎందుకు పట్టా ఇవ్వకూడదు అనేటటువంటిది ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేను మనవి చేస్తున్నాను. దీనిలో ఈ సందర్భంలో నేను ఇంకో మాట కూడ చెప్పాను, ఇప్పుడు శివాయిజమీదారు న్యాయంగా చేసుకుంటున్నవాడు ఒకడు అడంగల్ చూస్తే ఇంకొకడి పేరు. ఇవేళ దీనికి కోర్టుకు పెడితే ఆ అడంగల్ మనిషి గెలుస్తాడు తప్ప న్యాయంగా చేసుకుంటున్న వాడు గెలవడం అసాధ్యం అందుకని అటువంటి cases కూడాను మనం విచారించవలసి ఉన్నది. అందుకని నేను land distribution banjar land distribution లో అది మనవి చేశాను. ఇప్పుడు additional ఇస్తు

విషయంలో లచ్చన్నగారు పెద్ద ఉపన్యాసం చెప్పారు. Additional land revenue 4 పైసలు కూడ లేకుండా చేస్తేనేతప్ప మా ఓదో సత్యాగ్రహం, nationalist party ఏదో party అన్నారు. Nationalist సత్యాగ్రహం ఊరుకోదు అన్నారు. ఏమి చేయను వారిభావం అట్లాఉంటే. మరి నేను విచారించవలసినదితప్ప నేను అంతకంటే చేయగలిగినది ఏమిలేదు. అది అసలు ఆ national సత్యాగ్రహసమితి అదేదో సమితి, మరిఅది స్వతంత్రపార్టీ తరపున చేయబడుతున్నది ఇది కాకుండా లచ్చన్నగారి–వ్యక్తిగతంగా వారి ఆధ్వర్యాన జరుగుతున్నదో దానిలో అనుమానాలు ఉండబోలేదు. అనుకోండి–అది అట్లా ఉంచండి నాకు ఆ సమస్యలతో సంబంధంలేదు. ఏమైనప్పటికిని నేను ముఖ్యంగా మనవిచేసేది లచ్చన్నగారు చెప్పినట్లుగా (Interruption) Iam not yielding, Sir. లచ్చన్నగారు చెప్పినట్లుగా అసలు additional assessment 4దమ్మిడీలు కూడా లేకుండా తీసేస్తేతప్ప మేము మానుకోము అన్నారు. వారిదయ వారు ఏమైనా చేసుకోనివ్వండి, కాని ప్రభుత్వానికి ఉన్నటువంటి ఖచ్చితంఅయినటువంటి అభిప్రాయాన్ని నేను మనవి చేస్తున్నాను నేను చేసినటువంటి ఉపన్యాసమును నేను మళ్ళీ తిరిగి చెప్పనవసరం లేదు అన్ని విషయాలు సమగ్రంగా ఆలోచించుకొని చర్చలై చర్చ సెలెక్టు కమిటీ, మళ్ళీ కమిటీ ఇవన్నీ విచారణ చేసిన తర వాతనే వేసుకున్నాము.

సాధారణంగా కొంతమంది సభ్యులుకూడ అడుగుతున్నారు, ఏమిటి ఈ 480 crores పైన ఎందుకు పెట్టుకున్నారు దానికి sanctity ఏమిటని. నేను ఏ సందర్భంలో చెప్పానంటే ఉపన్యాసాలు, లేకపోతే రిపోర్టు చూచుకొని లేకపోతే స్నేహితులద్వారా విన్నా ఇదిగో దీనివల్ల 8 కోట్లు వస్తుంది 10 కోట్లు వస్తుంది, 12 కోట్లు వస్తుంది అని చెప్పినప్పుడు దానిని ఖండించడానికి నేను చెప్పినటువంటి వాదం అధ్యక్షా. ఇది 8 కోట్లుకాదు 10 కోట్లుకాదు, 12 కాదు. పెన్సులు మినహాయించి, ఇరిగేషన్ సెస్ మినహాయించి ప్రభుత్వానికి మరి ఈ సర్‌చార్జి కమిర్షియల్ క్రాప్స్ క్రింద పోయేదిపోను మిగతా వచ్చేది–48 crores దానికి మించదని నేను ఆ సందర్భంలో చెప్పాను ఇప్పుడు అధ్యక్షా, ఇదివరకు 3 మాసాలు, 4 మాసాలుకొరకే ఒక కమిటీని appoint చేశారు. Anantharaman and chief Engineer, Irrigation appoint చేశాము. మనకు ఏలేరుకెనాల్ సిస్టమ్ క్రింద ఒక అనుమానం వచ్చింది. ఒక representation వచ్చింది. ఇది ఫలానా తరంలోకి చేరుతుందా లేదా, ఫలానాకేటగిరీక్రిందకు చేరుతుందా లేదా అనేటటువంటిది వచ్చినప్పుడు పెద్ద river system; లేకపోతే అట్లాగే నారాయణపురం, శ్రీకాకుళం జిల్లాలో అట్లావచ్చినది అనుకోండి వచ్చినప్పుడు మేము వారినివెళ్ళి చూచి, తనిఖీచేసి, పరిస్థితులన్నీచూచి ప్రభుత్వానికి

సిఫార్సు చేయమన్నాము. అది జరుగుతూనేఉన్నది అది ఆ కార్యక్రమం ఈవాళది కాదు అధ్యక్షా. శి మాసాలక్రితం చేసినటువంటిది. ఇప్పుడు అసలు మనకుచట్టంలో కూడ చూచినప్పటికిని అసలు మనం చేసుకున్నటువంటి చట్టంలోనే—

The District Collector shall from time to time by notification publish in the gazette various classified sources of irrigation. Any person aggrieved by such notification can within 40 days appeal to the Board of Revenue whose decision shall be final.

Interpretation of the Act లో ఏదైనా తప్పువస్తే కలెక్టరుకు చెప్పుకోవలసినటువంటి అవకాశం మన చట్టంలోనే పెట్టుకున్నాము. దానిపైన appeal కూడాను Board of Revenue కు పెట్టుకున్నాము. కాబట్టి ఈ అనంత రామన్ కమిటీ లేఁపోతే Chief Engineer ను వేసినటువంటి పెద్ద system, ఇప్పుడు ఏలేరు system అనుకోండి నారాయణపురం అనుకోండి, అటువంటిది ఏదైనాసరే మాప్రభుత్వదృష్టికి వచ్చినప్పుడు వారినివెళ్ళి న్యాయంగా అక్కడ చూడండి. విచారణ చేయించి, విచారణచేసి, ఒకదానిలోకి రావలసినది ఇంకొక రేటుదానిలో పడితే ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మనవిచేస్తున్నాను. దానికి కట్టుబడి వున్నాము. అంచే ఈనాడు 48 crores ఉన్నదనుకోండి. లేపు ప్రొద్దున్న Chief Engineer గారు లేకపోతే First Member, Board of Revenue, నారాయణపురం వెళ్లినారు, ఏలేరు వెళ్లినారు లేకపోతే ఇంకొక ప్రాంతానికి వెళ్ళినారు. వెళ్లి ఇది దీనిలోకి రావలసినది దీనిలోకి వచ్చినది, ఇది పొరబాటు అన్నారు అనుకోండి. 20 లక్షలు కానివ్వండి, 10 లక్షలు కానివ్వండి, 80 లక్షలు కానివ్వండి. అవన్నీ కూడ ఈ 4.8 crores లోకి తగ్గిపోయేదేతప్ప అని అదనంగా ఉండేవికావు. అందుకని నేను మనవిచేసేది land revenue additional assessment కు సంబంధించినంతవరకు నేను ఆ figure 4.8 చెప్పినాము, మీరు చెప్పినటువంటి ఎగ్జాజిరేటెడ్ ఫిగర్సు, ఈ మన స్వప్నలో, నాకు అధికారులు ఇచ్చినటువంటి లెక్క అనుకోండి. నా బడ్జెటు స్టేట్‌మెంటు ను బట్టి నాకు ఉన్నటువంటి మాచారాన్నిబట్టి 4.8 crores కంటె ఇది అదనంగా లేదు. మీరు 9, 10, 12 అని చెబుతున్నారు, ఇది ఎగ్జాజిరేషన్ మీరు ఎగ్జాజిరేషన్ కాదు అంటారా ; All right, నేను చెప్పినటువంటిదానికి మీరు కట్టుబడి ఉండండి. 4.8 crores కు పైన ఎక్కువవస్తే మేను consider చేస్తానని నేను మనవిచేశాను, ఆ 4.8 crores లో కూడాను ఎప్పుడైతే ఈ కమిటీని వేశామో, లేకపోతే ఈ కలెక్టర్లకు ఏదైతే అధికారం మనం చట్టంలో ఇచ్చామో— ఇప్పుడు మొన్న మా

చర్చలలో ఒకవిషయంవచ్చింది. ఎక్కడో పట్టెకాలవలకు ఇంకోవిధంగా చేర్చివేయడం అనివచ్చింది. తప్పకుండాతగ్గిస్తారు. పట్టెకాల్వలకు ఒకవిధం అనిమనం చట్టంలో అనుకున్నాము. ఇంకోజెలస్ ఆఫీసర్ కానివ్వండి లేకపోతే Interpretation of the Act లో పొరబాటు కానివ్వండి. ఏ కారణం అయినాసరే ఇంకో classification లోకి పోతే తప్పకుండా అది సరిదిద్దడానికి సిద్ధంగా ఉన్నాను. ఎందుకంటే మనం చట్టం చేసినప్పుడు అటువంటివాళ్ళకు ఈ పద్ధతిని వేయాలని అనుకోలేదుకాబట్టి. అందుకని నేను ముఖ్యంగా మనవిచేసేది ఈ land revenue విషయంలో నేను మనవిచేశాను. ఈ బంజరులాండ్సు విషయంలోకూడ మనవిచేశాను. నేను పదేపదే చెప్పనవసరంలేదు, మేము prestige అనుకోనవసరంలేదు. మీకు ఏదైనా ఈ సత్యాగ్రహ ఉద్యమాన్ని withdraw చేయడానికి prestige feel కాకుండా మీకు అవకాశం కలుగజేయాలని ప్రభుత్వ ఉద్దేశమని మనవిచేశాను. ఏదో pretige పైననిలబడితే లేక అధికారాలపైన నిలబడో లేకపోతే ఏదోచర్య తీసుకోగలం అనేటటువంటిధైర్యం ఉండినదనేటటువంటిదృష్టికాకుండా మొట్టమొదటినుంచి కూడాను మీరు పొరపాటునో, గ్రహాపాటునో ఎదో మొదలుపెట్టారు, దీనికి prestige అడ్డం రాకూడదు. Prestige మీరు feel కాకూడదు. దానికి మీకు సదవకాశం ఇవ్వాలి అనేటటువంటిది ఈ ప్రభుత్వం consider చేసి మేము ఇంత దూరం కూడావస్తే మరి లచ్చన్నగారు 4 పైసలన్నాకూడ లేకుండా చేస్తేనేతప్ప అంటే అది వేరే అనుకోండి, అది వేరే ఉద్యమం. మరి ఈ All party action కమిటీవారు ఇదిబాగా consider చేసి withdraw చేసి మరి రాష్ట్రంలో మంచి పరిస్థితులు— సావకాశంగా కూర్చొని మాట్లాడుకొని ఏవైనా సమస్యలు పరిష్కారం అయేటటువంటి వాతావరణాన్ని సృష్టించవలసినదని నేను ప్రార్థిస్తూ ఉన్నాను, దీనివల్ల ఎంతవరకు జరిగినదీ, ఎంతవరకు జరగలేదు అనేటటువంటి విషయాన్ని అట్లాపెట్టి మేము సాధ్యమైనంతవరకు ప్రభుత్వం ఎంతవరకు meet కావడానికి అవకాశం ఉన్నదో అంతవరకుకూడాను ప్రయత్నంచేసి సానుభూతితోనే ఈ సమస్యను ఆలోచించి, ఈ అవకాశము ఉంటుందన్నాముతప్ప ఇంకొకవిధంగా లేదనికూడా నేను మనవిచేస్తూ తప్పకుండా అది ఆలోచించి withdraw చేయగలరు, చేయవలసినదని కూడాను నేను ప్రత్యేకంగా విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— ముఖ్యమంత్రిగారు చెప్పినదానినిబట్టి substantial గా ఈ శిస్తు reduce చేయటానికి, Act modify చేయటానికి ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— నేను చెప్పానుకదా, ఇదివరకు చెప్పిందే మళ్ళీ చెప్పాలి. Act amending, substantial reduction లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన (సోంపేట) — జాతీయ సత్యాగ్రహసమితి అనేది గొతు లచ్చన్నది అని సందేహంగా ఉన్నట్లున్నది. ఆ సందేహం వారికిఉంటే ఉండవచ్చును కాని నేను చెప్పినదానిలో అదనపుశిస్తు— సవ్యమైనదా, అపసవ్యమైనదా, అనేది హైకోర్టులో challenge చేయబడింది, అది పరిష్కారం అయ్యేవరకు ఇది అమలు జరుపుట ఆపుతారా ?

శ్రీ జె. ఎల్. ఎన్. చౌదరి (చీరాల):— ఆదాయమును క్రమగతంగా పన్నులు వేయుటకు గతంలో అనేకసార్లు తీర్మానాలు జరిగాయి. దీనివిషయం ఆలోచించి అవిధంగా పన్నువిధించుటకు సీరియస్‌గా ఉన్న, ఆభ్యంతరాలు ఏమిటో మనవిచేస్తారా ?

శ్రీ కె. రాఘవులు (జనగాన్):-అధ్యక్షా, ఇప్పుడు బంజరులేండ్ను actual గా దున్నుకునేవారిపేర్లు కాకుండ వేరేవారిపేర్లు రికార్డు చేయబడుతున్నవని ముఖ్య మంత్రిగారు చెప్పారు.అలా ఇతరుల పేర్లు వ్రాయకుండ పటేలు పట్వారీలకు ఆజ్ఞలు జారీచేస్తారా ?

శ్రీ కె. గోపిందరావు:— మేము పంపిన ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరలో సమాధానాలు ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 1962 మార్చి, ఏప్రిల్‌లో పంపిన ప్రశ్నలు కొన్నిముఖ్యంగా officials కు సంబంధించినవి—అవి ఇంతవరకు ఉన్నవో పోయినవో తెలియుటలేదు. దర్యాప్తుచేయిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. అటువంటి ప్రశ్నలుఉంటే concerned Ministerకు గాని, నా నోటీసుకుగాని తెస్తే తప్పకుండ సమాధానం తెప్పించే ఏర్పాటుచేస్తాను. రాఘవులుగారు ఉత్తర్వులు జారీచేయాలని చెప్పారు. అది ఉత్తర్వులు పంపితే అయ్యేమాటకాదు. Actual గా ఎవరు cultivate చేస్తున్నారో చూడాలి. అంత త్వరలో అయ్యేవిషయంకాదు. లచ్చన్నగారు హైకోర్టులో ఉన్న కేసువిషయం చెప్పారు. హైకోర్టువారు దయార్ద్ర హృదయంతో individual cases లో స్టే ఇస్తే అటు ఎ జరుపుతూనే ఉన్నాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— N. G. Os. జీతాలగురించి ఇదివరకు కమిటీస్ వేశారు. వారికి సంతృప్తి కనుపించదు. ఇప్పుడు వారి pay structure కు

rationalised system evolve చేయడానికి fullfledged Pay Commission వేయుటకు అంగీకరిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —నేను ఇదివరకే మనవిచేశాను ఇప్పుడు అవసరం లేదు.

శ్రీ ని శేషావతారం (నర్సాపురం):— Additional land assessment విషయంలో 4 కోట్ల 80 లక్షలువరకు అదనపుశిస్తు విధించవచ్చునని, ముఖ్యమంత్రిగారి ఉపన్యాసంద్వారా ప్రతిపక్షాలవారి అభిప్రాయమైనట్లు అర్థం చేసుకొంటున్నాను, నిజమా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — 4 80 కోట్లు additional assessment వల్ల వచ్చేనికరం—అంటే పద్దె తే Commercial Crops Assessment and Surcharge Act తీసివేశామో దానిక్రింద పోయిన ఇరిగేషన్ సెస్, లేండ్ సెస్ పోను 4 80 కోట్లు అని మనవిచేశాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— 4 కోట్ల 80 లక్షలు అని అఖిలపక్ష కార్యాచరణ సంఘంవారు ఉపన్యాసం ఇవ్వటానికి కారణం ఏమంటే ప్రభుత్వంవారి ప్రచురణలో 4 కోట్ల 80 లక్షలు వస్తుందని చెప్పారు. అది correct కాదు అని చెప్పాము. ఆ అమౌంట్ పూర్తిగా వప్పుకుంటామని గాని, వప్పుకోము అనిగాని చెప్పలేదు. అదనపుశిస్తు తగ్గించవలెవని ఆందోళన జరుగుతోంది. జరుగుతుంది.

Mr. Speaker:— The question is :

To reduce the allotment of Rs. 31,53,200 for State Legislature, by Rs. 100/-

స్టేట్ లెజిస్లేచర్ డిపార్టుమెంటును ప్రత్యేకంగాను, స్వతంత్రంగానూ, నిర్మించనందుకు—

To reduce the allotment of Rs. 31,53,200 for State Legislature by Rs. 100/-

To Urge the Government to make the Legislature Secretariat independent and responsible to the Speaker.

To reduce the allotment of Rs. 31,53,200 for State Legislature, by Rs. 100/-

Legislature Secretariat ను separate చేయనందుకు.

To reduce the allotment of Rs. 31,53,200 for State Legislature, by Rs. 100/-

Discussing about the travelling facilities to the members.

The cut motions were negatived

Mr. Speaker :— The question is:

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Head quarters Staff by Rs. 100/-

To discuss about the selection of judges in the State by a written test similar to the I. A. S. tests.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters Staff by Rs. 100/-

Discussing about the Policy of Government in releasing the well behaved prisoners in their long terms of jail period.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs. 100/-

Discussing about the abnormal delays in the offices of the District headquarters.

To discuss about the policy of the Government in respect of controlled commodities at district level.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs. 100/-

To discuss about the policy of Government in the matter of unemployment among the weaker classes.

To discuss about the unwieldy staff at Head quarters even after decentralisation.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters Staff by Rs. 100/-

For the failure of the Government to recruit the scheduled castes candidates in all cadres in which there is no proper representation.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs. 100/-

For the failure of the Government to appoint a Harijan member to the P. S. C., as it is vacant for a long long.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs. 100/-

For the failure of the Government to cut down top heavy expenditure in the state.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs. 100/-

To Express dissatisfaction for the abnormal delays and malpractice at the top level administration.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs. 100/-

To express dissatisfaction for the recommendation of the Two man committee and orders passed thereon, as it does not satisfy the service conditions of the N. G. Os in the State.

To reduce the allotment of Rs. 2,77,11.000 for Heads of State; Ministers and Headquarters staff by Rs. 100/-

For the failure of the Government to control the prices of Food grains and of the essential commodities to be within the reach of the common man.

The cut motions were negatived.

Mr. Speaker :– The question is:

To reduce the allotment of Rs. 2.77,11,000 for Heads of state; Ministers and Head quarters staff by Rs. 100/-

To Urge the Ministers to avoid unnecessary tours for opening ceremonies, inauguration functions and receiving civic address.

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters Staff by Rs 100/-

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచురుకుగా జరుగుటకు, పొదుపు ఉద్యమ దృష్ట్యానూ, మంత్రులు రాష్ట్ర, జిల్లాస్థాయిలలో జరుగు కాన్ఫరెన్సుల ప్రారంభోత్సవ వగైరా కార్యక్రమాలకు మాత్రమే హాజరు కావలసిన అవసరాన్ని పరిలతుల అంచనాపై గల ప్రాజెక్టులకు మాత్రమే పునాదిరాళ్ళు, మూలరాళ్ళు వేయాల్సిన అవసరాన్ని గురించి చర్చించుటకుగాను—

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs 100/-

ప్రభుత్వోద్యోగులను వెన్నుంటుతూనేవున్న కాన్ఫిడెన్షియల్ ఫైళ్ళ పద్ధతిని రద్దుచేయనందుకూ, అగ్ని, వరద, వగైరా బాధితులకు సహాయం నిమిత్తం పొందు పరచిన ఇజ్జాకుల నాటి రూల్సును మార్చనందుకూ, ప్రాంతీయ భాషను అన్ని స్థాయిలలోనూ ప్రవేశపెట్టనందుకూ, పదిపైసల ఖర్చుతో బుక్ పోస్ట్‌లో పంపదగిన టూర్ ప్రోగ్రాంలను అధికారులు అనవసరంగా, దుబారాగా, ఎక్కువ ఖర్చుతో, అదనపు పోస్టేజితో, ఎన్వలెప్సులో పంపుతూవున్ననూ ఆ చర్యను ప్రభుత్వం అరికట్ట వందున—

To reduce the allotment of Rs 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs. 100/-

ప్రజాహిత కార్యక్రమమైన సత్యాగ్రహ ఉద్యమాన్ని, సత్యాగ్రహులను గురించి ప్రభుత్వాధినేతలు చులకనగా మాట్లాడుతూ వున్నందుకుగాను—

To reduce the allotment of Rs 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs. 100/-

ప్రభుత్వ నిర్వహణ పాఫీగా, సున్నితంగా, మృదువుగా జరుగుటకుగాను మంత్రిమండలిలో కనీసం సగం సంఖ్యలోనైనా ఆడమంత్రులు వుండాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించనందున—

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs 100/-

ప్రజల సంరక్షణ కార్యక్రమాలు ఎక్కువగానూ మంత్రుల సంచార కార్యక్రమాలు ఎక్కువగానూ వున్నందున—

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of State; Ministers and Headquarters staff by Rs. 100/-

పరిణామిక, పెట్టుబడులు లేకుండానే పరిపాలనలో పెరుగుతూవున్న అవినీతి, బంధుప్రీతి, కులతత్వాలను అరి ట్టుటలో ప్రభుత్వం విఫలత చెందుతూవున్నందుకు—

The cut motions were negatived.

Mr. Speaker:- The question is:

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state, Ministers and Headquarters staff by Rs. 100/-

1. ప్రభుత్వ నిర్వహణంలో ఆనాటికానాడు పెరిగిపోతున్న జాగును అరికట్టుటకు చర్యలు తీసుకోకపోవుటను గురించి

2 మీటింగులలో కాలహరణమంతా గావించుతూ, పని నిర్వహణలో ఆలస్యాన్ని పెంపొందించుటను గురించి

To reduce the allotment of Rs. 2,77,11,000 for Heads of state, Ministers and Headquarters staff by Rs. 100/-

నెల్లూరు జిల్లాలో బస్సు జాతీయకరణ చేయాలనే నిర్ణయంను అమలు పర్చుటలో జరుగు జాప్యంను గురించి—

To reduce the allotment of Rs. 2 77,11,000 for Heads of state, Ministers and Headquarters staff by Rs. 100/-

1. బై ఎలెక్షనులలో మంత్రులు ప్రభుత్వ వాహనాలపై తిరుగుతూ ఎన్నికల ప్రచారం గావించుటను గురించి

2. మంత్రులు ఎన్నికల ప్రచారంచేస్తూ ప్రభుత్వ ధనంనుండి టి.ఎ. మరియు డి ఎ డ్రా చేయుటను గురించి —

To reduce the allotment of Rs. 2,77 11,000 for Heads of state, Ministers and Headquarters staff by Rs. 100/—

మినిమమ్ వేజ్కు రూ. 100ను అన్ని ప్రభుత్వ డిపార్టుమెంటులకు అన్వయించకపోవుటను గురించి—

పెరుగుతున్న ధరల సూచిక నమోదించి జీతభత్యములను పెంచుటకు అవసర చర్యలు తీసుకోనందులకు—

The cut motions were negatived.

Mr Speaker:—The question is.

"That the Government be granted a sum not exceeding Rs. 31,53,200 under Demand No. VIII- State Legislature."

and

"That the Government be granted a sum not exceeding Rs. 2,77,11,000 under Demand No. IX - Heads of State, Ministers and Headquarters Staff."

The motions were adopted and the Grants made.

Mr. Speaker: I shall now put the remaining Demands to vote. The question is:

"That the Government be granted respective sums not exceeding the amounts shown in the third column of the Notice of Demands dated 19th February, 1964, in respect of the following heads of Demands, entered in the first column thereof:

Demand No.		*Amount Rs.*
ii.	Excise Department.	1,09,30,000
iii.	Taxes on Vehicles	12,82,000
iv.	Sales Tax Administration.	53,30,000
v.	Other Taxes and Duties Administration	4,61,000
vi	Stamps Administration	14,24,000
vii.	Registration Department.	27,78,300
xi.	Administration of Justice	1,20,26,000
xii.	Jails.	61,74,000
xiv.	Central Stores Purchase Department, Weights and Measures etc	47,58,900
xv.	Miscellaneous Departments	70,82,000

xvi	Mines and Archaeology.	14,44,000
xxiii	Cooperation.	2,00,47,200
xxxiii.	Famine Relief.	1,00,51,000
xxxiv.	Pensions.	2,64,00,000
xxxv.	Territorial and Political Pensions.	11,30,000
xxxvi	Privy Purses and Allowances of Indian Rulers.	31,300
xxxvii.	Stationery and Printing	1,33,57,000
xxxix.	Miscellaneous.	5.06,21,600
xL.	Municipal Administration.	57,52,200
xLi.	Other Miscellaneous contributions and Assignments	2,10,85,000
xLii	Expenditure connected with the National Emergency, 1962.	1,25,000
xLvi.	Capital Outlay on Consumer Co-operatives	100
Lii.	Other works	4,00,100
Liv.	Commuted Value of Pensions.	25,02,000
Lv.	Capital Outlay on Schemes of Government Trading	20,59,69,900
Lvi.	Loans and Advances by the State Government	41,87,14,000

The motion was adopted and the remaining Grants made

1-30 P.M. The House then adjourned till Half past Eight of th Clock on Friday, the 27th March, 1964.

——*.*——

Issued on 12-11-54

Volume VI

No. 3

PARLIAMENT OF INDIA

DEBATES

(OFFICIAL REPORT)

COUNCIL OF STATES